# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం, 14 అక్టోబర్ 2024 | సంపుటి: 17 | సంచిక: 157 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , ఆశ్వయుజ మాసము , దక్షణాయణము , శరద్ రుతువు , సూర్యోదయం : 06:08 AM , సూర్యాస్తమయం : 06:03 PM. దిన ఆనందాది యోగము : రాక్షస యోగము, ఫలితము: కార్య నాశనం మిత్ర కలహం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## సచివాలయంలో నేడు స్పెషల్ జాబ్ పోర్టల్ ఆవిష్కరణ

రాష్ట్ర సచివాలయంలో సోమవారం ఉదయం పదిన్నర గంటలకు వికలాంగుల ప్రత్యేక జాబ్ పోర్టల్‌ను పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క ఆవిష్కరించనున్నారు. ఈ మేరకు దివ్యాంగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను మెరుగుపర్చేందుకు ఆన్లైన్ జాబ్ పోర్టల్‌ను ప్రభుత్వం అందుబాటులోకి తెస్తోంది. ఈ క్రమంలోనే పోర్టల్‌లో నిరుద్యోగ వికలాంగులు నమోదు

## ప్రజల్లోకి కేసీఆర్..

డిసెంబర్ నుంచి యాత్ర

కేడర్‌ని సిద్ధం చేయాలని సంకేతాలు

కారు పార్టీ బాస్ కేసీఆర్ యాక్టివ్ అవుతున్నారా? రేవంత్ సర్కార్ ఏర్పడి ఏడాది సందర్భంగా కొత్త స్కెచ్ వేస్తున్నారా? ఆ పార్టీ నేతల నుంచి ఒత్తిడి పెరుగుతోందా? అందుకోసమే డిసెంబర్‌ను ఎంచుకున్నారా? నేతల ద్వారా కేడర్ ఏమని సంకేతాలు ఇచ్చారు? ఇవే



# సంక్షేమం అభివృద్ధిపైనే దృష్టి సారిస్తాం

ముఖ్యమంత్రి హెూదాలో గ్రామంలో పర్యటన

18కోట్ల వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి భూమి పూజ

ప్రతి ఇంటిపై సోలార్ ప్యానల్ అమర్చనున్న అధికారులు

సొంత ఊరిలో పర్యటించిన సీఎం

సీఎంను బతుకమ్మలతో స్వాగతం పలికిన మహిళలు

కొండారెడ్డి పల్లి గ్రామంలో ఘనంగా దసరా పండుగ వేడుకలు

నాగర్ కర్నూల్ అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి ప్రతినిధి) తెలంగాణ రాష్ట్రంలో సబ్బండ ప్రజల సంక్షేమం కొరకు ఈ ప్రాంత అభివృద్ధి కొరకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం నాగర్ కర్నూల్ జిల్లా వంగూరు మండలంలోని సీఎం సొంత గ్రామమైన కొండారెడ్డి పల్లి గ్రామంలో ముఖ్యమంత్రి హెూదాలో మొదటిసారి తమ సొంత గ్రామం కొండారెడ్డిపల్లి పర్యటనలో భాగంగా మధ్యాహ్నం చాపర్ లో గ్రామానికి ముఖ్యమంత్రి చేరుకోగా ఎంపీ మల్లురవి ఎమ్మెల్యే వంశీకృష్ణ, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, కలెక్టర్ బాధావత్ సంతోష్ ఎస్ పి గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ చాపర్ వద్ద బొకేలు అందజేసి ముఖ్యమంత్రికి ఘనంగా స్వాగతం పలికారు. కొండారెడ్డిపల్లి స్థానిక మహిళలు ముఖ్యమంత్రి మొదటిసారి గ్రామానికి సీఎం హెూదాలో

మిగతా 12లో..

## రాజ్యాంగం ప్రకారమే నియామకాలు

- ప్రతీ విషయాన్ని రాజకీయం చేయడం తగదు
- బీఆర్ఎస్ హయాంలో కాంగ్రెస్ నేతల్ని ఎందుకు చేర్చుకున్నారు?
- వ్యవస్థల్ని రాజకీయాల్లోకి లాగడం మంచిది కాదు
- మంత్రి శ్రీధర్ బాబు విమర్శలు

మండలిలో ప్రతిపక్ష నేతగా ఎంపికైన మధుసూదనాచారిని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్, మంత్రి శ్రీధర్ బాబు కలిశారు. పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించారు. అనంతరం మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు మంత్రి. ఈ సందర్భంగా హరీష్ రావు వ్యాఖ్యలపై స్పందించారు. ప్రతిదాన్ని రాజకీయం చేయటం హరీష్ రావుకు అలవాటుగా మారిందన్నారు. ఆయన వ్యవస్థలను కూడా రాజకీయాల్లోకి లాగుతున్నారని ఫైరయ్యారు. రాజ్యాంగానికి లోబడే పట్నం మహేందర్ రెడ్డిని మండలి చీఫ్ విప్‌గా నియమించినట్టు స్పష్టం చేశారు.

మిగతా 2లో..

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో బిట్ కాయిన్ వ్యాపారం పెద్ద దుమారాన్ని రేపుతోంది. బిట్ కాయిన్ వ్యాపారం పై ఈడి ప్రత్యేక దృష్టి సారించింది. నిర్మల్ జిల్లా పోలీసులు లకు ఇటీవలే ఈడి లేక సైతం రాసిం ది. ఇందులో అధికారులు, ఉ పాధ్యాయులు ఉండడం వల్ల వారి గుండెల్లో రైళ్లు పరిగెడు తున్నాయి. ఇందులో సూత్రధా రులుగా వ్యవహరిస్తున్న కొం దరు రిటైర్డ్ ఉపాధ్యాయులు, ఉద్యోగులు అజ్ఞాతంగా వెళ్లి పోయారు. కొందరు బాధితుల్లో పాత్రికేయులు, చిరు వ్యాపారా లు చేసేవారు కూడా ఇరుక్కున్న ట్లు తెలుస్తోంది. గత రెండు సంవత్సరాల క్రితమే ప్రారంభం అయి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో గత రెండు నెలలుగా చర్చనీ యాంశంగా మారిన ఈ యూ బిట్ క యిన్, క్రిప్టో కరెన్సీ చైన్ దందా పై నిగ్గు తేల్చేందుకు ఎన్ పోర్స్ మెంట్ డైరెక్టర్ (ఈ డి) రంగం లోకి దిగింది. జిల్లా లో జరుగుతున్న ఈ బిట్ కా యిన్ దందా పై ఈడి కి ఫిర్యా దులు అందాయి. దీంతో స్పం దించిన ఈ డి అదికారులు పూ ర్తి వివరాలు పంపాలంటూ నిర్మ ల్ ఎస్పీ జానకి షర్మిలకు ఇటీ వలే ఓ లేఖ రాశారు.



# లక్షల్లో బిట్ కాయిన్ దందా

## ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో సంచలనం రేపుతున్న బిట్ కాయిన్ వ్యాపారం

- బిట్ కాయిన్ వ్యాపారంపై ఈడి నజర్
- నిర్మల్ జిల్లా పోలీసులకు ఈడి లేక
- అధికారులు, ఉ పాధ్యాయులు లో పరుగెడుతున్న రైళ్లు
- అజ్ఞాతంలోకి కొందరు రిటైర్డ్ ఉ పాధ్యాయులు
- బాధితులలో కొందరు పాత్రికే యులు, చిరు ఉద్యోగులు
- మంచిర్యాలలో ప్రారంభమై ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పాకిన దందా

ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 13, (ప్రజా జ్యోతి) నిర్మల్ జిల్లా కేంద్రంగా మొదలై న ఈ బిట్ కాయిన్ చైన్ సిస్టం దందా ఉమ్మడి అదిలాబాద్ జిల్లా తోపాటు నిజామాబాద్, జగిత్యాల, కామారెడ్డి, తదితర జిల్లాలో కూడా విస్తరించింది. మొదట ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని మంచిర్యాల కేంద్రం గా ఈ బిట్ కాయిన్ వ్యాపారం ప్రారంభమైనట్లు తెలుస్తోంది. ఇది ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా విస్తరించినట్లు సమాచారం. ఇందులో ప్రభుత్వ ఉద్యోగులు, టీచర్లు, పోలీస్ కానిస్టేబుళ్లు, రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగులు, ఎక్సైజ్ ఉ ద్యోగులు, కొందరు పాత్రికే యులు కూడా ఈ దందాలో స్టార్ మాస్టర్ లు గా వ్యవ హ రించారు. ఆయా జిల్లాల పరిధి లో అనేక మంది ఈ దందాలో కోట్లాది రూపాయలు పెట్టుబడి గా పెట్టారు. ఈ దందా విషయం తెలిసి ఫోకస్ చేసిన నిర్మల్ఎస్పీ జానకి షర్మిల సూత్రధారు లుగా వ్యవహరిస్తున్న దాదాపు 10 మందిని గతంలోనే అరెస్టు చేశారు. వీరంతా ఇప్పుడు బెయిల్ పై

మిగతా 12లో..

# తెలంగాణ ఉద్యమానికి అలయ్ బలయ్ స్ఫూర్తి




- అలయ్ బలయ్ అంటే దత్తాత్రేయ గుర్తొస్తారు
- ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిన కార్యక్రమం ఇది
- పొలిటికల్ జేఏసీ ఆవిర్భావానికి మూలమైంది
- జెండాలను పక్కనపెట్టి అందర్నీ ఏకం చేసింది
- తెలంగాణ సంప్రదాయాలను కాపాడుకుందాం
- రాష్ట్ర నేతలు, ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి పిలుపు
- తెలుగు రాష్ట్రాలు అభివృద్ధి పథాన నడవాలి
- హర్యానా గవర్నర్ దత్తాత్రేయ

దసరా వచ్చిందంటే చాలు గవర్నర్ దత్తాత్రేయ నిర్వహించే అలయ్ బలయ్ గుర్తొస్తుంది. నిత్యం ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకునే నాయకులు ఒకే వేదికపైకి చేరి నవ్వులు పూయిస్తుంటారు. 19 ఏళ్లుగా నిర్విరామంగా ఈ కార్యక్రమం జరుగుతోంది. ఈ ఏడాది అలయ్ బలయ్ కార్యక్రమాన్ని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో అట్టహాసంగా నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఉత్తరాఖండ్ గవర్నర్ గుర్మీత్ సింగ్, మేఘాలయ గవర్నర్ విజయ్ శంకర్, రాజస్థాన్ గవర్నర్ హరిభౌ కిసన్ రావ్ బాగ్డే, ఇంకా ఇతర నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా

మిగతా 2లో..

## మాజీ ప్రొఫెసర్ సాయిబాబా కన్నుమూత

దిల్లీ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ జీఎన్ సాయిబాబా హైదరాబాద్ లోని కిమ్స్ ఆస్పత్రిలో కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన చికిత్స పొందుతూ శనివారం రాత్రి ప్రాణం విడిచారు. మావోయిస్టులతో సంబంధాలు ఉన్నాయన్న ఆరోపణలతో సాయిబాబాను 2014లో పోలీసులు అరెస్టు చేశారు. దీంతో గడ్చిరోలి సెషన్స్ కోర్టు 2017లో జీవితఖైదు విధించింది. సుమారు 9 సంవత్సరాలు ఆయన

మిగతా 2లో..

## ఎన్‌సీపీ నేత బాబా సిద్ధిక్ దారుణ హత్య

మహారాష్ట్రలో దారుణ చోటు చేసుకుంది. శనివారం రాత్రి ఎన్సీపీ నేత, మాజీ మంత్రి బాబా సిద్ధిక్ దారుణ హత్యకు గురయ్యారు. అతి సమీపంలో సిద్ధిక్‌పై గుర్తు తెలియని వ్యక్తులు కాల్పులు జరిపారు. వెంటనే ఆయన్ని సమీపంలోని లీలావతి ఆసుపత్రికి తరలించారు. ట్రీట్‌మెంట్ తీసుకుంటూ మృతి చెందినట్లు ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి. అసలేం జరిగింది? దసరా సందర్భంగా ముంబైలో శనివారం రాత్రి పార్టీ ఆఫీసు దగ్గర బాణా సంచా పేలుస్తున్నారు మాజీ మంత్రి, 66 ఏళ్ల బాబా సిద్ధిక్. ఆ సమయంలో ఓ వాహనంలో వచ్చిన

మిగతా 2లో..

# బీఆర్ఎస్ ఎమ్మెల్సీకి చీఫ్ విప్ ఎలా ఇస్తారు?

అనర్హత వేటు వేయకుండా పదవులా?

రేవంత్ హయాంలో రాజ్యాంగం ఖూనీ

పీఏసీ చైర్మన్ విషయంలోనూ ఇదే తంతు

మాజీ మంత్రి హరీష్ రావు కీలక వ్యాఖ్యలు

మండలిలో ప్రతిపక్షనేతగా మధుసూదనాచారి

శుభాకాంక్షలు తెలిపిన కేటీఆర్, హరీశ్ రావు

తెలంగాణ శాసనమండలిలో ప్రతిపక్ష నేతగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ మధుసూదనాచారి బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఆపార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర నేతలు హాజరయ్యారు. మధుసూదనాచారికి కేటీఆర్ పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. తనకు అప్పగించిన బాధ్యతను అంకితభావంతో నిర్వహిస్తానని చెప్పారు మధుసూదనాచారి. మరోవైపు, చీఫ్ విప్‌గా బీఆర్ఎస్ ఎమ్మెల్సీని నియమించడం కరెక్ట్ కాదంటూ మాజీ మంత్రి హరీష్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగ విరుద్ధంగా పట్నం మహేందర్ రెడ్డికి పదవి కట్టబెట్టారని మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికైన పట్నం మహేందర్ రెడ్డికి చీఫ్ విప్ పదవి ఎలా ఇస్తారని ప్రశ్నించారు. అనర్హత వేటు వేయాల్సిన కౌన్సిల్ ఛైర్మన్ స్వయంగా, ఆయన్ను చీఫ్ విప్‌గా ఎంపికైనట్లు బులెటిన్ ఇవ్వటం రాజ్యాంగ విరుద్ధమని

మిగతా 2లో..



# సంపాదకీయం

## రతన్ టాటా కృషి ఎనలేనిది

రతన్ టాటా 1937 డిసెంబరు 28వ తేదీన నావల్ టాటా, సోనూలకు రతన్ టాటా ముంబైలో జన్మించారు. 8వ తరగతి వరకు ఆయన ముంబయిలోని కాంపియన్ పాఠశాలలో చదివారు. ఆ తరువాత కేథడ్రల్ అండ్ జాన్ కానన్ పాఠశాలలో చదువు కొనసాగించారు. శిమ్లాలోని బిషప్ కాటన్ పాఠశాలలోనూ చదివారు. 1955లో న్యూయార్క్‌లోని రివర్‌డేల్ కంట్రీ స్కూల్‌లో డిగ్రీ పూర్తి చేశారు. ఆ తరువాత కార్నెల్ విశ్వవిద్యాలయం నుంచి ఆర్కిటెక్చర్ అండ్ స్ట్రక్చరల్ ఇంజినీరింగ్‌లో పట్టా అందుకున్నారు. అనంతరం హార్వర్డ్ బిజినెస్ స్కూల్‌లో చేరి అడ్వాన్స్‌డ్ మేనేజ్‌మెంట్ కోర్సు పూర్తి చేశారు. 1948లో ఆయన తల్లిదండ్రులు విడిపోయిన తర్వాత అమ్మమ్మ నవాజ్‌బాయి టాటా వద్ద పెరిగారు. రతన్ టాటా ఇప్పటికీ అవివాహితుడు. నాలుగుసార్లు పెళ్లి దాకా వచ్చారు కానీ మూడు ముళ్ల బంధంతో ఒక్కటి కాలేదు. లాస్ ఏంజెల్స్‌లో ఉన్నప్పుడు ఒకమ్మాయితో ప్రేమలో పడ్డాను అని టాటా చెప్పారు. 1962 ఇండో-చైనా యుద్ధం కారణంగా ఆమె తల్లిదండ్రులు ఇండియాకు పంపించేందుకు అంగీకరించ లేదు. అలా లవ్ మ్యారేజ్‌కు బ్రేక్ పడిందని తెలిపారు. టాటా గ్రూప్ వ్యవస్థాపకుడు జంషెట్జీ టాటాకు ముని మనవడైన రతన్ టాటా ముంబైలో జన్మించారు. తల్లిదండ్రులు సూని టాటా, నావల్ టాటా.. ఆయన పుట్టిన పదేళ్లకు విడిపోయారు. ఇది కూడా టాటా జీవితంలో ఓ విషాదకరంగా మిగిలిపోయింది. ముంబై, సిమ్లాల్లో కొంతకాలం చదివిన అనంతరం.. ఉన్నత విద్యాభ్యాసం నిమిత్తం అమెరికాకు వెళ్లారు. అమెరికాలోని రివర్‌డేల్ కంట్రీ హైస్కూల్‌లో పట్టా పుచ్చుకున్న అనంతరం కార్నెల్ యూనివర్సిటీలో ఆర్కిటెక్చర్ అండ్ స్ట్రక్చరల్ ఇంజనీరింగ్ విద్యను అభ్యసించారు. 1959లో డిగ్రీ పట్టా పుచ్చుకున్న రతన్ టాటా.. 2008లో అదే కార్నెల్ యూనివర్సిటీకి 50 మిలియన్ డాలర్ల విరాళం ఇచ్చారు. ఆ విశ్వవిద్యాలయ చరిత్రలోనే అతిపెద్ద అంతర్జాతీయ దాతగా నిలిచారు. అమెరికాలో పట్టభద్రుడైన అనంతరం.. 1961లో ఆయన టాటా గ్రూపులో చేరారు. తొలుత టాటా స్టీల్‌లో చిరుద్యోగిగా చేరిన ఆయన గ్రూపులోని వివిధ కంపెనీల్లో విభిన్న హోదాల్లో పనిచేశారు. 1971లో నేషనల్ రేడియో అండ్ ఎలక్ట్రానిక్స్ కంపెనీ డైరెక్టర్ ఇన్‌చార్జిగా.. 1981లో టాటా ఇండస్ట్రీస్ చైర్మన్‌గా.. ఇలా పలు బాధ్యతలు నిర్వర్తించారు. రెండేండ్లు తిరిగే సరికి 1983లో సాల్ట్ ఇండస్ట్రీలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారు. తొలిసారిగా అయోడైజ్డ్ ఉప్పును ప్రవేశపెట్టారు. టాటా నామక్ దేశ్ కా నామక్ ప్రచారంతో వినియోగదారులను విశేషంగా ఆకట్టుకున్నారు. 1991లో జేఆర్‌డీ టాటా నుంచి టాటా సన్స్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టారు. 1990 నుంచి 2012 వరకు టాటా గ్రూప్‌నకు చైర్మన్‌గా ఉన్నారు. మళ్లీ అక్టోబర్ 2016 నుంచి ఫిబ్రవరి 2017 వరకు తాత్కాలిక చైర్మన్‌గా వ్యవహరించారు. 1962లో టాటా స్టీల్‌లో చేరడం ద్వారా తన వృత్తి జీవితాన్ని రతన్ టాటా ప్రారంభించారు. 1991లో టాటా సన్స్ చైర్మన్‌గా జేఆర్‌డీ టాటా వైదొలగారు. రతన్ టాటాను వారసుడిగా ప్రకటించారు. టాటా సన్స్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన రతన్ టాటా.. సంస్థను భారీగా విస్తరించారు. పేదవాడి కారైన టాటా నానోతోపాటు టాటా ఇండికా కార్లను మార్కెట్‌కు పరిచయం చేశారు. 2012 డిసెంబరు 28న తన 75వ పుట్టిన రోజునాడు టాటా సన్స్ చైర్మన్ పదవి నుంచి రతన్ టాటా వైదొలగారు. సైరస్ మిస్త్రీని చైర్మన్ చేశారు. టాటా గ్రూప్ చైర్మన్‌గా21 ఏళ్లపాటు రతన్ టాటా పని చేశారు. గ్రూప్‌ను భారీగా విస్తరించడంలో ఆయన కీలక పాత్ర పోషించాడు. ఆయన హయాంలో గ్రూప్ ఆదాయం 40 రెట్లు, లాభాలు 50 రెట్లు పెరిగాయి. 2016 అక్టోబరు 24వ తేదీన మిస్త్రీని తొలగించి మళ్లీ రతన్ టాటా, టాటా గ్రూప్‌నకు తాత్కాలిక చైర్మన్ అయ్యారు. 2017 జనవరి 12వ తేదీన నటరాజన్ చంద్రశేఖరన్‌ను గ్రూప్ ప్రధాన సంస్థ టాటా సన్స్ చైర్మన్‌గా నియమించారు. అప్పటి నుంచి రతన్ టాటా గ్రూప్ గౌరవ ఛైర్మన్‌గా కొనసాగుతున్నారు. పదవీ విరమణ తర్వాతా రతన్ టాటా వ్యాపారంలో క్రియాశీలకంగా వ్యవహరించారు. ఆయన వ్యక్తిగత హోదాలో 30 అంకుర సంస్థల్లో పెట్టుబడులు పెట్టారు. అందులో ఓలా ఎలక్ట్రిక్, పేటీఎం, స్నాప్‌డీల్, లెన్స్‌కార్ట్, జివామే వంటివి ఉన్నాయి. దేశంలో ఆర్థిక సంస్కరణల సమయంలో టాటా గ్రూపును రతన్ టాటా పునర్వ్యవస్థీకరించారు. అదే సమయంలో స్థానికంగా రూపొందించిన టాటా నానో, ఇండికా కార్లను విడుదల చేసి, సంచలనం సృష్టించారు. 2004లో టీసీఎస్ పబ్లిక్ ఇష్యూ తీసుకొచ్చారు. అంతర్జాతీయంగానూ టాటా గ్రూపును విస్తరించడంలో రతన్ టాటా కృషి ఎనలేనిది. ఆంగ్లో-డచ్ స్టీల్ కంపెనీ కోరస్‌ను టేకోవర్ చేశారు. బ్రిటిష్ వాహన దిగ్గజం జాగ్వార్ ల్యాండ్ రోవర్‌ను కొనుగోలు చేశారు. బ్రిటిష్ టీ కంపెనీ టెట్లీని కొన్నారు. 991లో 5.7 బిలియన్ డాలర్లుగా ఉన్న టాటా గ్రూపు సంపదను 2016 నాటికి 103 బిలియన్ డాలర్లకు చేర్చడంలో రతన్ టాటా కృషి ఎనలేనిది. తన 25 లిస్టెడ్ కంపెనీల ద్వారా టాటా గ్రూప్ 2024లో రూ.85,510 కోట్ల లాభాలను ఆర్జించింది.

## ఎన్‌సీపీ నేత బాబా సిద్ధిక్ దారుణ హత్య

మొదటిపేజీ తరువాయి..

ముగ్గురు వ్యక్తులు ముఖానికి రుమాలు కట్టుకుని బయటకు వచ్చారు. వెంటనే తమతో తెచ్చుకున్న పిస్టల్‌తో సిద్ధిక్‌పై కాల్పులు జరిపారు. మూడు రౌండ్లపాలు కాల్పులు జరిపారు. ఒకటి ఛాతీలో మరొకటి కడుపులోకి దూసుకెళ్లింది. వెంటనే ఆయన అక్కడికక్కడే కుప్పకూలారు. వెంటనే సిద్ధిక్‌ను సమీపంలోని లీలావతి ఆసుపత్రికి తరలించారు. ట్రీట్‌మెంట్ తీసుకుంటూ రాత్రి పదకొండున్నర గంటల సమయంలో మృతి చెందారు. 66 ఏళ్ల బాబా సిద్ధిక్ అజిత్ పవార్ వర్గానికి చెందిన సీనియర్ నేత. ఈ ఘటనకు సంబంధించి ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఒకరు కర్నైల్ సింగ్, మరొకరు ధరమ్‌రాజ్‌గా తెలుస్తోంది. కాల్పుల్లో బాబా సిద్ధిక్ కారు డ్యామేజ్ అయ్యింది. ఘటనా స్థలంలో లభించిన బుల్లెట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సిద్ధిక్ హత్య విషయం తెలియగానే డిప్యూటీ సీఎం అజిత్ పవార్ ఆదివారం తన కార్యక్రమాలను రద్దు చేసుకున్నారు. ఆయన మృతి సంతాపం తెలిపారు. మంచి స్నేహితుడ్ని కోల్పోయానని చెప్పారు. మరోవైపు ఎన్సీపీ నేతపై దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండ్ స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఈ ఘటనకు సంబంధించి ఇద్దర్నీ అదుపులోకి తీసుకున్నారని, మరొకరు పరారీలో ఉన్నట్లు చెప్పుకొచ్చారు. శాంతి భద్రతలను ఎవరూ తమ చేతుల్లోకి తీసుకోలేరని వెల్లడించారు. ఇదిలావుండగా బాబా సిద్ధిక్ హత్య విషయం తెలియగానే బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్.. బిగ్ బాస్ షూటింగ్ ను క్యాన్సిల్ చేసినట్టు వార్తలు వస్తున్నాయి. ఘటన విషయం తెలియగానే సెట్స్ నుంచి లీలావతి ఆసుపత్రికి వెళ్లినట్టు సమాచారం. బాబా సిద్ధిక్ ముంబైలో బాంద్రా నియోజకవర్గంలో మూడు సార్లు కాంగ్రెస్ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2004-2008 కాంగ్రెస్-ఎన్‌సీపీ ప్రభుత్వంలో మంత్రిగా పని చేశారు కూడా. మహారాష్ట్రలో మారిన రాజకీయ నేపథ్యంలో ఆయన అజిత్ పవార్ వర్గం వైపు వెళ్లారు. సిద్ధిక్‌కు బాలీవుడ్‌తో మంచి సంబంధాలున్నాయి.




# తెలంగాణ ఉద్యమానికి అలయ్ బలయ్ స్ఫూర్తి

మొదటిపేజీ తరువాయి..

రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, గత 19 ఏళ్ల నుంచి దసరా సందర్భంగా రాజకీయాలకు అతీతంగా దత్తాత్రేయ ఈ అలయ్ బలయ్‌ను నిర్వహిస్తున్నారని చెప్పారు. అంతరించిపోతున్న సంస్కృతి సంప్రదాయాలను అలయ్ బలయ్ ద్వారా పునరుద్ధరించడానికి ఆయన ప్రయత్నిస్తున్నట్టు చెప్పారు. తెలంగాణ సంస్కృతిని నలు దిశలా వ్యాపించడానికి, ఉద్యమంలో రాష్ట్ర సాధన ఆలస్యం అయినప్పుడు



పొలిటికల్ జేఏసీ ఏర్పాటుకు ఈ అలయ్ బలయ్ స్ఫూర్తిగా ఉపయోగపడిందని గుర్తు చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో రాజకీయ పార్టీల వారీగా కార్యక్రమాలు జరిగేవన్న సీఎం, తెలంగాణ ఉద్యమ సాధనలో అన్ని వర్గాలను కార్యోన్ముఖులై అడుగు ముందుకు వేయడానికి అలయ్ బలయ్ కూడా ఓ కారణమని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలకు అతి పెద్ద పండుగ దసరా అని, దసరా అంటే పాలపిట్ట, జమ్మి చెట్టు గుర్తుకు వస్తాయన్నారు. అలాగే, అలయ్ బలయ్ అంటే గుర్తుకు వచ్చేది బండారు దత్తాత్రేయ అని చెప్పారు. ఆయన వారసురాలిగా అలయ్ బలయ్ నిర్వహిస్తున్న బండారు విజయలక్ష్మికి అభినందనలు తెలియజేశారు. ఆమె దిగ్విజయంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారన్న విశ్వాసం తనకు ఉందని చెప్పారు.

తెలంగాణ సంప్రదాయాలు కాపాడుకోవడం మన బాధ్యత అని చెప్పేందుకు తమ ప్రభుత్వం, పార్టీ పెద్దలంతా అలయ్ బలయ్ కార్యక్రమంలో పాల్గొన్నామన్నారు. తామంతా ఒక్కటే అన్న సందేశాన్ని అలయ్ బలయ్ ద్వారా నాయకులు ఇచ్చారని పేర్కొన్నారు సీఎం రేవంత్ రెడ్డి. లంగాణ, ఏపీ రాష్ట్రాల ముఖ్య మంత్రులు కలసి మెలసి అభివృద్ధి కోసం పరస్పరం పని చేయాలని హర్యానా గవర్నర్ దత్తాత్రేయ ఆకాంక్షించారు. రాజకీయాలకు అతీతంగా పరస్పరం సహకరించుకోవాలన్నారు. ఐకమత్యంతో ముందుకెళ్లాలని, దేశంలోనే తెలుగు రాష్ట్రాలను అగ్రభాగాన నిలపాలని కోరారు. 2005లో రాజకీయాలకు సంబంధం లేకుండా, ప్రేమ, ఆప్యాయత, అనురాగాల కోసం అలయ్ బలయ్‌ను ప్రారంభించామన్నారు. ప్రేమ, ఆత్మీయత, ఐక్యతను చాటుకోవాలన్నదే అలయ్ బలయ్ లక్ష్యమని పేర్కొన్నారు. పలువురు గవర్నర్లు రావడంతో దేశమంతా నగరానికి వచ్చినట్టుగా అనిపించిందని చెప్పారు. ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత %-% తోటివారి ఆలోచనలను, భావాలను గౌరవించటం కూడా ఐక్యత కిందకే వస్తుందని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య అన్నారు. అందరినీ ఒకే వేదిక మీద చూడటం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. రాజకీయ విభేదాలకు లిమిట్ ఉంటుందని, అది కేవలం సిద్ధాంతాల వరకే పరిమితమవ్వాలన్నారు. నేతలు వ్యక్తిగత దూషణలు చేస్తే కార్యకర్తలు కూడా అలాగే ప్రవర్తిస్తారని పేర్కొన్నారు. దీంతో సమాజానికి చెడు జరుగుతుందని, ఐక్యత, సమష్టి కోసం ప్రజాప్రతినిధులు కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు. సమైక్యత వారధుల నిర్మాణం ప్రతిఒక్కరి సామాజిక బాధ్యతగా పేర్కొన్నారు వెంకయ్య నాయుడు. పండుగలకు ఆధ్యాత్మిక ప్రాధాన్యతతో పాటు సామాజిక ప్రాధాన్యత కూడా ఉందని పేర్కొన్నారు. సమైక్యత అంటే అందరూ ఒకేమాట మీద నిలబడటమే కాదు, ఇతరుల ఇష్టాలను గౌరవించటం కూడా అని తెలిపారు. సమాజంలో ఐక్యతా స్ఫూర్తిని పెంపొందించేందుకు ప్రజాప్రతినిధులు కృషి చేయాలని సూచించారు.

## రాజ్యాంగం ప్రకారమే నియామకాలు

మొదటిపేజీ తరువాయి..

హరీష్ రావు శాసనసభ వ్యవహారాల మంత్రిగా ఉన్నప్పుడు కాంగ్రెస్ ఎమ్మెల్యేలను బీఆర్ఎస్‌లో ఎలా చేర్చుకున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ హయాంలో హరీష్ రావుకు రాజ్యాంగం గుర్తుకు రాలేదా అని నిలదీశారు. పీఏసీ ఛైర్మన్ పదవిని సంప్రదాయం ప్రకారం ప్రతిపక్షానికే ఇచ్చామని, ఎమ్మెల్యేల అనర్హత వేటు అంశం కోర్టు పరిధిలో ఉందని గుర్తు చేశారు శ్రీధర్ బాబు. ఏ నియామకం జరిగినా రాజ్యాంగ బద్ధంగానే ఉ ంటుందన్నారు. రాజకీయంగా ఏదైనా బురదజల్లే కార్యక్రమం చేయాలంటే వ్యవస్థలను ఉపయోగించడం కరెక్ట్ కాదని మండిపడ్డారు. తమ ప్రభుత్వంలో ఎక్కడా రాజ్యాంగ ఉల్లంఘన జరగడం లేదని స్పష్టం చేశారు. పీఏసీ ఛైర్మన్, చీఫ్ విప్ నియామకాలు రాజ్యాంగం ప్రకారమే జరిగాయని చెప్పారు మంత్రి.



# బీఆర్ఎస్ ఎమ్మెల్సీకి చీఫ్ విప్ ఎలా ఇస్తారు?

మొదటిపేజీ తరువాయి..

స్పష్టం చేశారు. పట్నం అనర్హత పిటిషన్ కౌన్సిల్ ఛైర్మన్ దగ్గర పెండింగ్‌లో ఉ ందన్న హరీష్ రావు, రేవంత్ హయాంలో రాజ్యాంగం ఎలా ఖూనీ జరుగుతుందనే దానికి ఇదొక ఉదాహరణగా పేర్కొన్నారు. పీఏసీ ఛైర్మన్ పదవి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాగే వ్యవహరించిందని, అరికెపూడి గాంధీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అని స్వయంగా సీఎం, మంత్రులు చెప్పారని గుర్తు చేశారు. పట్నం మహేందర్ రెడ్డి ఏ పార్టీకి చెందిన వ్యక్తో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు.



తెలంగాణ ఉద్యమ సమయం నాటి నుంచి నేటి వరకు మధుసూదనా చారి కేసీఆర్ వెన్నంటే నడిచారు.గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఆ పార్టీ అగ్రనేతలతో కలిసి పనిచేశారు. నమ్మకంగా పనిచేస్తూ పార్టీకి విధేయుడిగా ఉన్న క్రమంలో ఆయనకు ప్రతిపక్ష నేతగా అవకాశం లభించింది.మధుసూధనాచారి మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం అధినేత ఎన్టీఆర్ పిలుపుతో 1982లో రాజకీయాల్లోకి వచ్చారు. అనంతరం టీడీపీలో చేరి 1994-99 మధ్య కాలంలో తొలిసారిగా ఎమ్మెల్యేగా చట్టసభల్లోకి ప్రవేశించారు. ఇక తెలంగాణ ఉద్యమం మొదలైన సమయంలో 2001లో కేసీఆర్‌కు అత్యంత దగ్గరయ్యారు. టీఆర్ఎస్ పార్టీ స్థాపనకు 8 నెలల ముందే తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో చురుగ్గా పనిచేశారు. సంస్థాగతంగా ఆ పార్టీని బలోపేతం చేయడంలోనూ చారి కీలక పాత్ర పోషించారు. అనంతరం ఆయన కష్టాన్ని గుర్తించిన అప్పటి టీఆర్ఎస్, పొలిట్‌బ్యూరో సభ్యుడిగా అవకాశం కల్పించింది. 1994లో తొలిసారిగా గెలిచిన చారి, అప్పటి టీడీపీ సర్కారు హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా పత్తి రైతుల బలవన్మరణాలు పెరిగిపోయాయి. చలించిపోయిన మధుసూధనాచారి పత్తి రైతుల ఆత్మహత్యలను ప్రభుత్వం దృష్టికి తెచ్చేందుకు పురుగుల మందును సభలోకి తీసుకురావడం గమనార్హం. రెండోసారి 1999 ఎన్నికల్లో పోటీ చేసిన చారి, ఓటమిపాలయ్యారు.2014 అసెంబ్లీ ఎన్నికల్లో భూపాలపల్లి ఎమ్మెల్యేగా గెలిచారు. దీంతో 2014 నుంచి 2018 వరకు తెలంగాణ శాసనసభ తొలి స్పీకర్‌గా పనిచేశారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన చారి మరోసారి ఓటమి బాట పట్టారు. దీంతో అప్పటి సీఎం కేసీఆర్, ఆయన్ను 2021 నవంబరు 19న గవర్నర్ కోటా ఎమ్మెల్సీగా ఎంపిక చేశారు. ఈ మేరకు గవర్నరుకు ప్రభుత్వం ప్రతిపాదనలు పంపించడంతో ఆయన నియామకానికి రాజ్ భవన్ కార్యాలయం గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసింది. 2021 డిసెంబరు 14న గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా తెలంగాణ ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఇప్పుడు తాజాగా బీఆర్ఎస్ పక్షాన ఆయన ప్రతిపక్ష నాయకుడి పాత్ర పోషించనున్నారు.

# పండక్కి పదవులు లేనట్లేనా..?

### కీలకంగా మారిన పదవుల పందేరం
### టీపీసీసీ కమిటీల ఏర్పాటు ఇప్పట్లో లేనట్లే
### కమిటీల ఏర్పాటుకు సమయం పట్టొచ్చన్న సంకేతం

పదేళ్ల తర్వాత తెలంగాణలో అధికారం దక్కించుకున్న కాంగ్రెస్ పార్టీలో.. ఇప్పుడు పదవుల పందేరం కీలకంగా మారింది. ఇప్పటికే కొన్ని భర్తీకాగా, మిగిలిన నామినేటెడ్ పోస్టుల కోసం.. ఇటు కొత్త పీసీసీ కార్యవర్గంలో చోటుకోసం.. నేతలు ఆశగా ఎదురుచూస్తున్నారు. అయితే ఈ విషయంలో తాజాగా, ఫుల్ క్లారిటీ ఇచ్చేశారు పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్.. టీపీసీసీ కమిటీల ఏర్పాటు ఇప్పట్లో లేనట్లేనన్న క్లారిటీని%ా% మహేష్‌కుమార్ గౌడ్ ఒక హింట్ రూపంలో ఇచ్చారు. కమిటీల ఏర్పాటుకు సమయం పట్టొచ్చన్న సంకేతం ఇచ్చారు. పండగ తర్వాతే జిల్లాల పర్యటన.. ఆ తర్వాతే నియామకాలు ఉంటాయని స్పష్టం చేశారు. ఈనెల 15, 16 తేదీల్లో రెండు జిల్లాల చొప్పున పర్యటించనున్నట్టు తెలిపారు పీసీసీ చీఫ్. మిగతా అన్ని జిల్లాల్లోనూ పర్యటించిన తర్వాతే పార్టీ పదవుల నియామకాలు పూర్తిచేస్తామని తెలిపారు. కార్పోరేషన్ పదవుల విషయంలో మాత్రం.. పెద్దగా ఆలస్యం కాకపోవచ్చని చెప్పారు పీసీసీ అధ్యక్షుడు. మిగిలిపోయిన నామినేటెడ్ పోస్టులను.. త్వరలోనే భర్తీ చేస్తామని చెప్పారు. కార్పోరేషన్ పోస్టుల భర్తీ ఎన్నికల కారణంగా వాయిదా పడిందన్న మహేష్‌కుమార్ గౌడ్.. వీలైనంత త్వరగా నామినేటెడ్ పోస్టుల భర్తీపై క్లారిటీ వస్తుందన్నారు. పార్టీలోకి మరికొన్ని చేరికలు కూడా ఉంటాయన్న పీసీసీ చీఫ్%ా % ఆ తర్వాతే లెక్కలేసుకుని పదవుల పంపకం ఉంటుందనే విషయం చెప్పకనే చెప్పారన్నమాట.అయితే, ఇప్పటికే పదవులపై గంపెడాశలు పెట్టుకున్న కాంగ్రెస్ నాయకులు.. మహేష్‌కుమార్ గౌడ్ కామెంట్స్‌తో నీరసపడిపోయారు. పండగపూట పదవులు తీసుకుని.. దావత్ చేసుకుందామనుకున్న నేతలు.. మరికొన్ని రోజులు వెయిటింగ్ తప్పదన్న సమాచారంతో నిరాశలో కూరుకుపోయారు. అప్పటికి అదృష్టం వరించేదెవరినో.. దురదృష్టం వెంటాడేదెవరినో చూడాలి.



## ప్రజల్లోకి కేసీఆర్..

మొదటిపేజీ తరువాయి..

ప్రశ్నలు చాలామందిని వెంటాడుతున్నాయి. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కొత్త ప్లాన్ చేస్తున్నారు. తెలంగాణలో రేవంత్ సర్కార్ ఏర్పడి డిసెంబర్ నాటికి ఏడాది కావస్తోంది. ఈ క్రమంలో ప్రజల్లోకి వెళ్లాలని ఆలోచన చేస్తున్నారు కేసీఆర్. తనను కలిసిన నేతలకు ఈ విషయం చెప్పినట్టు తెలుస్తోంది. డిసెంబర్ నాటికి కేడర్‌ని సిద్ధం చేయాలని సంకేతాలు ఇచ్చారట పెద్దాయన. ఉన్నట్లుండి కారు బాస్ సంకేతాల వెనుక




అసలేం జరుగుతోంది. అసెంబ్లీ ఎన్నికల తర్వాత కారు పార్టీ నేతలు, కేడర్ డీలా పడి పోయారు. ప్రజల్లోకి వెళ్లలేని పరిస్థితి నెలకొంది. నేతలున్నా కేవలం టీవీకి మాత్రమే పరిమితం అయ్యారన్న వాదన బలంగా ఆ పార్టీ కేడర్‌లో ఉంది. దీన్ని పసి గట్టారు గులాబీ బాస్. దీనికితోడు ముఖ్యనేతలు.. కేసీఆర్‌పై ఒత్తిడి చేస్తున్నారట. ఇప్పుడున్న పరిస్థితుల్లో ప్రజల్లోకి వెళ్లకుంటే పార్టీ ఆదరణ పోతోందని అంటున్నారట. పట్టు తప్పే పరిస్థితి పొంచి వుందని చెప్పినట్టు ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఓ వైపు నేతల ఒత్తిడితో డిసెంబర్ నుంచి ప్రజల వద్దకు వెళ్లాలని ఆలోచన చేస్తున్నారు. మునుపటి మాదిరిగా కేసీఆర్ వాయిస్ లేదు. ఎన్నికల సభ ఎన్నికల ప్రచారంలో కేసీఆర్ వాయిస్‌లో వేడి మందగించింది. ఆ తరహా స్పీచ్ లేకుంటే కష్టమని అంటున్నారు. కేసీఆర్ బస్సు టూర్‌కు దూరంగా ఉండాలన్నది కొందరి మాజీల ఆలోచన. ఇప్పుటి నుంచే చేయడం కరెక్ట్ కాదని, ఎన్నికలు ఏడాది ఉందనగా ప్రజల్లోకి వెళ్తే బాగుంటుందనే చర్చ మరోవైపు వినిపిస్తోంది. ప్రజలను కలిసి కేసీఆర్ వస్తారా? త్వరలో జరగనున్న లోకల్ బాడీ ఎన్నికలకు సమయాత్తం చేయనున్నారా? అనే దానిపై ఆ పార్టీలో అంతర్గత చర్చ జరుగుతోంది. మొత్తానికి దీనికి సంబంధించి ఇంకెన్ని వార్తలు వస్తాయో చూడాలి.

## సచివాలయంలో నేడు స్పెషల్ జాబ్ పోర్టల్ ఆవిష్కరణ

మొదటిపేజీ తరువాయి..

చేసుకోవాలని ప్రభుత్వం సూచించింది. మరోవైపు ప్రైవేట్ కంపెనీల్లో చదువుకు తగిన కొలువులు సాధించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసినట్లు తెలుస్తోంది. స్వచ్ఛంద సంస్థతో కలిసి ఈ ఆన్లైన్ పోర్టల్ ను సర్కారు రూపొందించింది.



## మాజీ ప్రొఫెసర్ సాయిబాబా కన్నుమూత

మొదటిపేజీ తరువాయి..

జైలులోనే మగ్గిపోయారు. ఈ కారణంగా ఆయన యూనివర్సిటీ నుంచి సైతం సస్పెండ్ అయ్యారు.మహారాష్ట్ర సెషన్స్ కోర్టు సాయిబాబాకు మరో ఐదుగురు మావోయిస్టులు మహేష్ తిర్కీ, పాండు నరోటే, హేమ్ మిశ్రా, ప్రశాంత్ రాహి, విజయ్ టిర్కీతో సంబంధాలు ఉన్నాయని మార్చి 2017లో తేల్చింది. దేశానికి వ్యతిరేకంగా యుద్ధం చేసే కార్యకలాపాలలో పాల్గొన్నారన్న అభియోగాలతో దోషులుగా కోర్టు నిర్ధారించింది. ఈ క్రమంలోనే జైలు శిక్ష అనుభవిస్తున్న సాయిబాబాకు ఈ ఏడాది మార్చి 5న బాంబే హైకోర్టు నిర్దోషిగా ప్రకటించింది. దీంతో ఆయన జైలు నుంచి విడుదలయ్యారు. తాజాగా కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు.మరోవైపు ప్రొఫెసర్ సాయిబాబా మరణం పట్ల సీపీఐ జాతీయ నేత డా.కె. నారాయణ ప్రగాఢ సంతాపం తెలియజేశారు. నిజ జీవితంలో శారీరక వైకల్యం ఉన్నా, ప్రభుత్వ నిర్బంధాన్ని సైతం ఎదిరించిన ధీరుడని కీర్తించారు. ఆయన జీవితాంతం చేసిన రాజీలేని పోరాటంలో విజయం సాధించారన్నారు. పోరాటయోధులు సాయిబాబా భౌతికంగా మన మధ్య లేకపోయినా పోరాట రీత్యా మనతోనే ఉన్నారన్నారు. వారి మరణం పట్ల వారి కుటుంబసభ్యులకు మరోసారి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్టు చెప్పారు.



# ఘనంగా దుర్గామాత నిమజ్జనం

## డీజే ఎలక్ట్రానిక్ సిస్టం సౌండ్ తో నృత్యాలు చేస్తూ ఊరేగింపు కోలాటం ఆడుతున్న మహిళలు చిన్నారులు

బజార్హత్నూర్ ప్రజా జ్యోతి అక్టోబర్ 12 ,
శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బజార్హత్నూర్ మండల కేంద్రంలోని గత పదిరోజులుగా జరుగుతున్న నవరాత్రి ఉత్సవాలు దసర పండుగతో ముగిసినవి ఈ



సందర్భంగా మండల కేంద్రంలోని భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి విచ్చేసి అమ్మవారికి పూజలు చేశారు.
ఇట్టి పూజలు స్థానిక పండితులు ప్రవీణ్ మహారాజ్ నిర్వహణలో సాగాయి. విజయదశమి సందర్భంగా అమ్మవారు శ్రీ రాజరాజేశ్వరి అలంకరణలో అమ్మవారికి భక్తులు వైభవంగా సామూహిక మంగళహారతులు సమర్పించారు. భక్తిశ్రద్ధలతో దుర్గా ఉత్సవాలు నిర్వహిసస్తున్నామనీ దీనికి గ్రామ పెద్దలు,మహిళల సహాయసహకారాలు ఎంతగానో తోడ్పడ్డాయని అందరికీ ధన్యవాదాలు తెలియచేశారు. ఈకార్యక్రమంలో మహిళలు సామూహికంగా మంగళహారతులతో అమ్మవారికి మొక్కలు సమర్పించుకున్నారు. అనంతరం అమ్మవారి దీక్షా స్వీకరించినవారు దీక్షావిరమణ చేశారు. అలాగే కళశ ఉ ద్వాసన చేసి దుర్గా దేవి విగ్రహాన్ని భాజాభజంత్రీలతో మహిళలు చిన్నారులుకోలాటాలు వేస్తూ అంగరంగవైభవంగా ఊరేగింపుగా వెళ్ళి నిమర్జనం చేసి నవరాత్రులకు వీడ్కోలు పలికారు. ఈ ఊరేగింపులో గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఒకరికొకరు విజయదశమి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# ఆదిలాబాద్ జిల్లా టీజీస్ ఆర్టీసీ డిపోలో అంబరన్ని అంటిన విజయదశమి సంబరాలు

మావల అక్టోబర్ 12(ప్రజ్యాజ్యోతి )
ఆదిలాబాద్ జిల్లా టీజీస్ ఆర్టీసీ డిపోలో విజయదశమి సంబరాలను డిపో మేనేజర్ కల్పన భక్తి శ్రద్దలతో దుర్గమాతా అమ్మవారి చిత్రపటానికి పూజచేసి ప్రారంభించారు వాహనాలకు మూలధారమైనటు వంటి డిజిల్ బంకుకి పూజ చేసి పూలమాను సమర్పించారు





అనంతరం ఆర్టీసీ సిబ్బందికి మరియు ఆర్టీసీ కార్మికులకు తమ కుటుంబ సభ్యులకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు ఆర్టీసీ అభివృద్ధికి అందరూ తమవంతు సహాయసహకరాలు అందించాలని ఆర్టీసీ డిపో మేనేజర్ కల్పన యాజమాన్యనికి పలు సూచనలు చేసారు ఈ కార్యక్రమంలో ఎమ్ ఎఫ్ శ్రీకర్ సేఫ్టీ వార్డెన్ విష్ణు శ్రీరామ్ తన్వీర్ వందన మరియు ఆర్టీసీ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# విజయదశమి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

నిర్మల్ జిల్లా ,అక్టోబర్ 13 , ( ప్రజాజ్యోతి )
నిర్మల్ జిల్లా కేంద్రంలోని బంగల్ పేట్ మహాలక్ష్మి ఆలయం వద్ద విశ్వహిందూ పరిషత్





(%ఎన్వూ%) ఆధ్వర్యంలో నిర్వహించిన విజయదశమి ఉత్సవ వేడుకలకు నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయదశమి ప్రజలందరి జీవితాల్లో సుఖ సంతోషాలు నింపాలని, ఆకాంక్షించారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటు చేసిన రావణాసుర బొమ్మను దహనం చేశారు. సనాతన ధర్మానికి హిందూ ధర్మ రక్షణకు సైనికుడిలా పనిచేస్తానని ,, హిందువులందరికి అండగా ఉంటానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, విశ్వహిందూ పరిషత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# దుర్గమ్మ సల్లంగా సూడమ్మ...నవరాత్రులకు వీడ్కోలు

నిర్మల్ జిల్లా అక్టోబర్ 12 , ( ప్రజాజ్యోతి ).
శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నిర్మల్ జిల్లా కేంద్రంలోని బగులవాడ కాలనీలో గత పదిరోజులుగా



జరుగుతున్న నవరాత్రి ఉత్సవాలు దసర పండుగతో ముగిసినవి ఈ సందర్భంగా కాలనీలోని భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి విచ్చేసి అమ్మవారికి పూజలు చేశారు. ఇట్టి పూజలు స్థానిక పండితులు ఇందూర్తి ఆచార్య కళ్యాణ్ వైదిక నిర్వహణలో సాగాయి. విజయదశమి సందర్భంగా అమ్మవారు శ్రీ రాజరాజేశ్వరి అలంకరణలో అమ్మవారికి భక్తులు వైభవంగా సామూహిక మంగళహారతులు సమర్పించారు. దీనిలో ఆలయ నిర్వాహకులు సముందర్ పెల్లి లుకేష్. చిట్యాల వంశికృష్ణ ,దర్మాజి గారి అఖిల్ ,ముదం సందీప్ లు చక్కటి ఏర్పాట్లు చేశారు.
ఈ సందర్భంగా ఉత్సవ నిర్వాహకుడు మాట్లాడుతూ బాగులవాడ కాలనీలో గత 43సంవత్సరాలు భక్తిశ్రద్ధలతో దుర్గా ఉత్సవాలు నిర్వహిసస్తున్నామనీ దీనికి కాలనీ పెద్దలు ,మహిళల సహాయసహకారాలు ఎంతగానో తోడ్పడ్డాయని అందరికీ ధన్యవాదాలు తెలియచేశారు. ఈకార్యక్రమంలో వందలాది మంది మహిళలు సామూహికంగా మంగళహారతులతో అమ్మవారికి మొక్కలు సమర్పించుకున్నారు. అనంతరం అమ్మవారి దీక్షా స్వీకరించినవారు దీక్షావిరమణ చేశారు.

అలాగే కళశ ఉద్వాసన చేసి దుర్గా దేవి విగ్రహాన్ని భాజాభజంత్రీలతో అంగరంగవైభవంగా ఊరేగింపుగా వెళ్ళి నిమర్జనం చేసి నవరాత్రులకు వీడ్కోలు



పలికారు. ఈ ఊరేగింపులో బగులవాడ కాలనీ వాసులు నిర్మల్ పట్టణ వాసులు పెద్ద ఎత్తున పాల్గొని ఒకరికొకరు విజయదశమి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# విజయదశమి పురస్కరించుకొని తాండూర్ పోలీస్ స్టేషన్లో ఆయుధపూజ, వాహన పూజ కార్యక్రమం

## ప్రశాంతమైన , శాంతియుత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి

## తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్

బెల్లంపల్లి, అక్టోబర్ 12(ప్రజా జ్యోతి)
మండల ప్రజలు శాంతియుత వాతావరణం లో పండుగలు జరుపుకోవాలని , మతసామరస్యానికి ప్రతీకగా నిలవాలని, కుటుంబ సభ్యులతో అందరూ కలిసిమెలిసి సంతోషంగా విజయ దశమి పండుగ జరుపుకోవాలని ఎస్సై కిరణ్ కుమార్ అన్నారు. దసరా పండగ సందర్బంగా . శనివారం ఆయుధపూజ, వాహనాల పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ చెడు పై మంచి సాధించిన విజయానికి గుర్తుగా దసరా పండుగ నిర్వహించుకుంటామని, ఎప్పటికైనా మంచి మార్గమే విజయానికి సోపానం అవుతుందని అన్నారు. అదేవిధంగా దసరా పండుగ సందర్భంగా సాయంత్రం నిర్వహించే జంబి, రావణ దహన కార్యక్రమం లో అందరు సహకరించాలని, ఎటువంటి అవాంచనీయ ఘటనలు భద్రత చర్యలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా మండల



ప్రజలకు, అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, పత్రికా మిత్రులకు, పోలీస్ సిబ్బందికి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు.

# దసరా సందర్భంగా సాయి భోజన్

## బాయిజమ్మసాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహణ

బెల్లంపల్లి, అక్టోబర్ 12(ప్రజా జ్యోతి)
బాయిజమ్మసాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో విజయదశమి



సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకుల సహకారంతో శనివారం మధ్యాహ్నం సాయి భోజన్ అన్నదానం పంచినట్లు సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్-రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు చోట్ల యాచకులకు,మానసిక వికలాంగులకు, వృద్ధులకు, అనాథలకు,రోగులకు, పేదవారికి, అన్నార్తులకు అన్నదానం పంచినట్లు పేర్కొంటూ బాయిజమ్మసాయి సేవా ట్రస్ట్ ద్వారా ఆకలితో ఉన్నవారిని అతిథి

సత్కారంతో ఆదరిద్దాం-అన్నదానంతో తృప్తి పరుద్దాం సేవే లక్ష్యం సేవే మార్గంగా ట్రస్ట్ కొనసాగుతుందని



మానవసేవే మాధవసేవ అని త్రవిద్య, స్రవిద్య, త్రయాక్షర్, గార్లు సేవా ట్రస్ట్ ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సేవా ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్ ట్రస్ట్ సభ్యులు, సేవకులు సయ్యద్ షహీన్ పాల్గొన్నారు. అన్నార్తులకు అన్నదానం చేయదలుచుకున్నవారు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ట్రస్ట్ ఫౌండర్స్ 9959269975, 9949041595 ఈ నెంబర్లను సంప్రదించగలరని తెలిపారు.

# విజయదశమి అందరికి విజయాలు చేకూర్చాలి : సీపీ రామగుండం

## కమీషనరేట్ లో ఆయుధ, వాహన పూజలు

మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 12(ప్రజా జ్యోతి)
విజయదశమి పండుగ రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిది పెద్దపల్లి మంచిర్యాల్ జోన్ ల ప్రజలకు, అధికారులకు, సిబ్బందికి అన్ని రంగాలలో విజయం చేకూర్చాలని, రామగుండం పోలీస్ కమిషనరేట్ అన్ని రంగాలలో అగ్రభాగంలో ఉండాలని కోరుతూ రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపీఎస్., (ఐజి) ఆకాంక్షించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయం లో పోలీస్ కమీషనర్ ఆయుధ పూజ, వాహన పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గా దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శక్తికి ప్రతీకగా నిలిచే దుర్గామాత సమక్షంలో ప్రతి ఆయుధానికి ఎంతో శక్తి కలిగి ఉంటుందని అలాంటి విజయాలను చేకూర్చే విజయదశమి పర్వదినోత్సవం అందరికి సుఖ సంతోషాలు కలిగించాలని ఆకాంక్షించారు. పోలీస్ శాఖలో ప్రతి స్థాయిలోని అధికారి ప్రజా రక్షణలో ముందుంటూ మన్ననలు అందుకుంటూ పోలీస్ శాఖ గౌరవం మరింత పెరిగేలా పని చేయాలన్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమి పండుగను జరుపుకుంటారని అన్నారు. సమాజంలో చెడును పారద్రోలేందుకు పోలీసు విభాగం కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం వాహనాల పూజ నిర్వహించి అందరికి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ పూజా కార్యక్రమాలలో మంచిర్యాల డీసీపీ ఎ. భాస్కర్



ఐపిఎస్., అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు, గోదావరిఖని ఏసిపి ఎం. రమేష్, టాస్క్ ఫోర్స్ ఏసీపీ మల్లారెడ్డి, ట్రాఫిక్ ఏసీపీ నర్సింహులు, ఏ ఆర్ ఏ సి పి ప్రతాప్, సుందర్ రావు, ఆర్ ఐ లు దామోదర్, మల్లేశం, వామన మూర్తి, సంపత్, శ్రీనివాస్, రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ సంఘం అధ్యక్షులు బోర్లకుంట పోచలింగం, ఎస్ఐ, ఆర్ఎస్ఐ లు, డ్రైవర్లు, స్పెషల్ పార్టీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విజయదశమి ,దుర్గామ్మ నిమర్జన నిర్వహించిన ఎమ్మెల్యే

నిర్మల్ జిల్లా ,అక్టోబర్ 13 ,( ప్రజాజ్యోతి )
నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలోని పురాణ బజార్, భవాని చౌక్ లలో ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ దుర్గామాత నిమజ్జోత్సవాన్ని ప్రారంభించారు. అమ్మవార్ల చెంత పూజలు నిర్వహించి హారతిలో పాల్గొన్నారు ఎమ్మెల్యే వెంట ఎస్పీ జానకి షర్మిల, ఏఎస్పి అవినాష్





కుమార్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పటేల్ మాట్లాడుతూ నిమజ్జన ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. మద్యం మత్తు పానీయాలకు దూరంగా ఉండాలన్నారు. అమాయకులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని ఎస్పి ని కోరారు. అమ్మవారి దయవల్ల ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు పెండప్ కాశీనాథ్, పట్టణ ప్రముఖులు డాక్టర్ నగేష్, బబ్రు మహారాజ్, విలాస్ గాదెవార్, తోట విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# దుర్గా మాత దీవెనలు అందుకున్న గజానంద్ నాయక్

నార్నూర్ అక్టోబర్ 13(ప్రజా జ్యోతి ):
లిమండల కేంద్రంలో ప్రతిష్ఠించిన దుర్గమాతను లిసర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బానోత్ గజానంద్ నాయక్ లి దర్శించుకొని దీవెనలు



అందుకున్నారు. ప్రజలు సుఖ సంతోషాలను అందించాలని ప్రార్థించారు. అనంతరం నిర్వహించిన నిమజ్జనం సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో జేఏసీ మాజీ చైర్మన్ రాథోడ్త ఉత్తం, పీసా చైర్మన్ రాథోడ్ సికిందర్, డాక్టర్ అరవింద్, రాథోడ్ దత్తరామ్,పిడి విశ్వనాథ్, హరిచంద్ టీచర్, విలాస్ ఆడే, రాథోడ్ రామారావు, అశ్విన్ ఆడే, సంజయ్ ఆడే రాథోడ్ గజేందర్,అవినాష్ ఆడే, సంతోష్,అశ్విన్,రాథోడ్ విజయ్, రాథోడ్ సావిత్రిబాయి తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ యువజన సంఘం సమావేశము, కార్యవర్గం ఎన్నిక

బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి అక్టోబర్ 13
బజార్ హత్నూర్ మండల కేంద్రంలో మాదిగ సామజిక వర్గంకు చెందిన యువకులు శనివారం రోజు దసరా పండుగ సందర్భంగా బజార్ హత్నూర్ మండల కేంద్రంలో సమావేశం అయ్యారు. వారి



సామాజిక వర్గంకు సంబందించిన సమస్యలను చర్చించారు. అనంతరం మాదిగ యువజన సంఘము కార్యవర్గంను ఎన్నుకొన్నారు.
బజార్ హత్నూర్ మాదిగ యువజన సంఘం అధ్యక్షులు గా బాలేరావు రాములు మాదిగ, ఉపాధ్యక్షులుగా పోతరాజు రాజేశ్వర్ మాదిగ, కోశాధికారిగా కంసాలి నగేష్ మాదిగ,ప్రధాన కార్యదర్శులుగా దొమ్మటి పోశెట్టి మాదిగ, డోంగ్రే రాజు మాదిగ , ప్రచార కార్యదర్శి గా గోనేకార్ తుకారం మాదిగ,ప్రధాన సలహా సభ్యులుగా మేనత్కర్ సురేష్ మాదిగ, మల్యాల రమేష్ మాదిగ, సర్కిల్ నరేష్ మాదిగ,ఆవుల రవీందర్ మాదిగ ఎంపిక కాగా సభ్యులుగా, కంసాలి నరేష్ మాదిగ, బడుగు నర్సయ్య మాదిగ, బాలే కార్తీక్ మాదిగ,గోనేకార్ నాందేవ్ మాదిగ, కంసాలి మహేందర్ మాదిగ, , దొమ్మటి అశోక్ మాదిగ, దర్శన్ కర్ కైలాష్, దర్శన్కర్ రామదాస్ పాల్గొన్నారు

# మాజీ జెడ్పీటీసీ కి ఘన సన్మానం

సిర్పూర్ టి ప్రజాజ్యోతి అక్టోబర్ 13
దసరా నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని 9 రోజులపాటు వాహన సేవలు నిర్వహించుకుని ఆనవాయితీగా రథోత్సవం కార్యక్రమానికి ముందు హిందూ ఉత్చవ కమిటీ ఆధ్వర్యంలో మాజీ జెడ్పీటీసీ అజ్మీరా రామ్ నాయక్ కు సిర్పూర్ తెలంగాణా బాలాజీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో కమిటీ సభ్యులు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్ర్యమంలో ఆలయ పూజారి గంగు సత్యనారాయన శర్మ,కమిటీ సభ్యులు మహేష్ ,సురేష్, పంకజ్, తక్కల్ల తిరుపతి, ప్రశాంత్ భజరంగ్ దళ్ చౌదరి తిరుపతి, పైడి గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# దళిత మహిళపై వేడివేడి బజ్జీల నూనె చల్లిన మనువాదులు

## - కేటుదొడ్డిలో ఇదే సంఘటన మరువకముందే మరో సంఘటన

## -చెలరేగుతున్న మనువాదులు వీరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు

## - ఇలాంటివారికి చట్టాలు లేవా ? చట్టాలు ఉంటే ఎందుకు శిక్షించడం లేదు?

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) అక్టోబర్ 12: జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్




నియోజకవర్గ ఎక్కడో ఉత్తరప్రదేశ్,బీహార్ రాష్ట్రాలలో ఇలాంటి సంఘటనలు జరుగుతుండే,కాదు జరుగుతున్నాయి కూడా. కానీ ఇప్పుడు స్వయంగా తెలంగాణ రాష్ట్రం జోగులాంబ గద్వాల జిల్లాలో మానవపాడు మండలంలో కంటికి కనిపించని విధంగా,ఉహించని విధంగా.అంతర్మథనంలో దళితులపై మనువాదులు దాడులుజరుపుతున్నారు

కేటుదొడ్డి మండలంలో ఇదే సంఘటన ఏమి ఇదే విధంగానే జరిగింది.ఇది మరువకముందే మరో సంఘటన జరగడం అంటే ఎంత మూర[illegible]త్వంగా మనుషులు ప్రవర్తిస్తున్నారో చూస్తూ ఉన్నాం కానీ ఇలాంటి వారికి శిక్షలు లేవా? శిక్షలు ఉంటే ఎందుకు అమలు చేయడం లేదు? చట్టమైన చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు? ఇప్పుడు కనుక మేల్కొని ప్రశ్నించకపోతే గ్రామ గ్రామాన మనపై కానీ,మన అక్క చెల్లెళ్లపై కానీ,మనువాదులకు దాడులు జరిపే విధంగా అవకాశం మనకు మనమే ఇచ్చిన వాలమవుతాము మేల్కొందాం బాధితులకు అండగా నిలబడదాం అణగారిన వర్గాల ప్రజలకుబాసటగా అండగా ధైర్యమిద్దాం.

నిందితులను అరెస్ట్ చేసే వరకు బాధితుల కుటుంబాలకు అండగా నిలబడదాం బాధితురాలికి న్యాయం జరగాలని అండగా నిలబడిన ఎమ్మార్పీఎస్ అలంపూర్ తాలూకా ఇంచార్జి జయరాజ్ మాదిగ కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు కొర్రిపాడు మధు.

అటెంప్ట్ మర్డర్ 307 సెక్షన్ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలి న్యాయం కొరకు మానవపాడు



పోలీస్ స్టేషన్ ముందు ధర్నా

అసలు ఏం జరిగింది?ఎందుకు జరిగింది?ఎలా జరిగింది? వివరాల్లోకి వెళితే చిన్న పోతులపాడు గ్రామంలో గురువారం తేదీ 10-10-2024 నాడు ప్రశాంతమ్మ అలియాస్ ఎస్తేరమ్మ,రామకృష్ణ అనే మహిళ వయస్సు 27 ఆమె ఇంటిదగ్గర బజ్జీల బండి పెట్టుకొని బజ్జీలు చేసుకొనుచుండగా ఆమె ఇంటి పక్కన ఉన్న

1,చాకలియుగంధర్ తండ్రి చాకలి చంద్ర వయస్సు 30,

2.చాకలి సత్తి తండ్రి చాకలి చంద్ర వయస్సు 28

3 అరుణమ్మ తండ్రి చంద్ర

వీరు ముగ్గురు గురువారం రోజున అన్నదమ్ములు బజ్జీల బండి దగ్గరకు వచ్చి ఇక్కడ బజ్జీలు ఎందుకు అమ్ముతున్నావు మాదిగ లంజా అని బూతులు తిడుతూ బజ్జీల వేడి నూనెతో ఆమెపై దాడి చేయడం జరిగింది.ప్రస్తుతం బాధితురాలు ఎస్తేరమ్మ కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలో చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతుంది.

ఈ సంఘటనపై మానవపాడు ఎస్సై చంద్రకాంత్ దాడి చేసిన వ్యక్తులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. అసలు పోలీస్ డిపార్ట్మెంట్ అనేది ఉందా పోలీస్ డిపార్ట్మెంట్ ఉంటే దాడి చేసినటువంటి వ్యక్తులను ఎందుకు అరెస్టు చేయడం లేదు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు అసలు ఈ సమాజంలో మానవత్వం కలిగినటువంటి పోలీసు గా ఉన్నారా ఉన్నట్టయితే మహిళ మీద ఇంత దారుణమైన సంఘటన జరిగితే పోలీసు వాళ్ళు ఏమి తెలియనట్టుగా ప్రవర్తిస్తున్నారు.అనే గ్రామ ప్రజలు ఆవేదన చెందుతున్నారు.కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితురాలు ప్రశాంతమ్మ అలియాస్ ఎస్తేరమ్మ దగ్గరకు వెళ్లి ఆమె యొక్క వాంగ్మూలము తీసుకోలేదు.దాడి చేసిన ముగ్గురు వ్యక్తులను కఠినంగా శిక్షించి బాధితురాలికి న్యాయం జరిగే వరకు వెనక్కి తగ్గేది లేదని ఎమ్మార్పీఎస్ అలంపూర్ తాలూకా ఇన్చార్జి జయరాజు శనివారం మానవపాడు పోలీస్ స్టేషన్ నందు100 మందితో ధర్నా చేశారు. వీరి మీద చర్యలు తీసుకుంటే మంచిది లేదా మేమంతా ఏమిటికైనా సిద్ధమే అంటున్న ఎమ్మార్పీఎస్ నాయకులు ఇలా ఎందుకు చేసినారు కారణాలు కూడా కావాలి.ఖబడ్దార్ మనువాదుల్లారా.

## శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా విజయదశమి సందర్భంగా

### - కన్యకా పరమేశ్వరి శేషమైన అలంకరణలో

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) అక్టోబర్ 12:

అలంపూర్ నియోజకవర్గం వడేపల్లి మండలం శాంతినగర్ కేంద్రంలో,క్రోధికృత నామ సంవత్సర దేవి శరన్నవరాత్రి ఉ





త్సవాలలో భాగంగా పదవరోజు విజయదశమి పర్వదిన సందర్భంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి అలంకారంలో విశేషమైన అలంకరణలో,దర్శనమిచ్చిన వాసవి మాత,శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం శాంతినగర్ లో విజయదశమి రోజున భక్తులంతా అనంద పరవశంలో ఉన్నారు.

## పత్తి కూలిలతో వెళ్తున్న బొలెరో వాహనం బోల్తా

### -మహిళ మృతి-పలువురికి గాయాలు

### -పరామర్శించిన ఎమ్మెల్యే

నాగర్ కర్నూల్ ప్రజాజ్యోతి–అక్టోబర్ 13:



పత్తి కూలిలతో వెళ్తున్న బొలెరో వాహనం అదుపు తప్పి కే ఎల్ ఐ కాలువలో బోల్తా పడి మహిళా మృతి చెందిన సంఘటన నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ చౌరస్తాలోని సరస్వతి దేవాలయం సమీపంలోఆదివారం చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మంతటి గ్రామానికి చెందిన 13 మంది పత్తి ఎరటానికి బోలిరో వాహనంలో వెళ్తుండగా కాలువ మలుపులో అదుపు తప్పి బోలిరో వాహనం పల్టీ కొట్టింది.ఈ సంఘటనలో మహమ్మదా బేగం అనే మహిళా అక్కడికక్కడే మృతి చెందింది.స్థానికులు 108 సమాచారం ఇవ్వడంతో గాయపడిన వారిని



జిల్లా ఆసుపత్రికిరారలిచారు.విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి జిల్లా ఆసుపత్రికి చేరుకొని సంఘటన వివరాలను తెలుసుకొని వైద్యులతో మాట్లాడి క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించి త్వరగా కోలుకునే విధంగా అన్ని చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.

## శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి రథోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి): శనివారం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి పాల్గొని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శనం చేసుకున్నారు. నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలోని బ్రాహ్మణవాడలో గల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి 59వ బ్రహ్మోత్సవాలలో పదవరోజు విజయదశమిని పురస్కరించుకొని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వాముల వారికి అత్యంత వైభవంగా కళ్యాణోత్సవం, రథోత్సవం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమాలలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి పాల్గొని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శనం చేసుకున్నారు. అనంతరం వేద పండితులు, బ్రాహ్మణులు బ్రహ్మోత్సవాల



సందర్భంగా చిట్టెం రాంమోహన్ రెడ్డిని శాలువాతో సన్మానించి ఆశీర్వదించారు. ఇట్టి కార్యక్రమంలో బ్రాహ్మణులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎల్లారెడ్డి,ఈశ్వర్ యాదవ్, గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం

### గోవింద నామస్మరణలతో మారుమోగిన మక్తల్ పట్టణం

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి): అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు, కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వాముల వారి కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది. శనివారం నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలోని బ్రాహ్మణవాడ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి 59వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆలయ అర్చకులు తెల్లవారుజామున పంచామృతాభిషేకం, తీరొక్క పూలతో స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. కలియుగ ప్రత్యక్ష దైవం ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణోత్సవం వందలాది భక్తుల మధ్య ఎంతో రమనీయంగా కొనసాగింది. అనంతరం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారికి కనకాభిషేకం నిర్వహించి స్వామివారిని రథోత్సవంపై ఉంచి భక్తులు గోవింద నామాలు స్మరిస్తూ రథోత్సవాన్ని లాగారు. రథోత్సవం ముందు బ్రాహ్మణ మహిళలు భజన కీర్తనలతో, ఆటపాటలతో అందరిని ఆకట్టుకున్నారు. రథోత్సవం పై కలియుగ వెంకటేశ్వరుడు ఆనందముక్తుడై ఆలయం చుట్టూ ఊరేగారు. అనంతరం విజయదశమిని పురస్కరించుకొని ఆలయం ముందు బ్రాహ్మణులు శమీపూజ కార్యక్రమాన్ని బ్రాహ్మణులు ఘనంగా నిర్వహించారు. ఇట్టి



కార్యక్రమంలో ఆలయ అర్చకులు, బ్రాహ్మణులు,మహిళలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హైమాస్ట్ లైట్లను ప్రారంభించిన ఎమ్మెల్యే కూచుకుళ్ళు

నాగర్ కర్నూల్ ప్రజాజ్యోతి–అక్టోబర్ 13:

దసరా పండుగ సందర్భంగా కేసరి సముద్రం ట్యాంక్ బండ్ ను మునిసిపాలిటీ ఆధ్వర్యలో విధ్యుత్ దీపాలతో అలంకరించారు.అందులో భాగంగానే ట్యాంక్ బండ్ సమీపంలో ఉన్న "మూసా మస్జీద్" వద్ద



ఏర్పాటు చేసిన హైమస్ట్ లైట్లను ఎమ్మెల్యే డాక్టర్. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి ప్రారంభించారు.కాంగ్రెస్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎం.డి.హాబీబ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ను శాలువాలు,పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ట్యాంక్ బండ్ వద్ద పట్టణ ముస్లిం సోదరులు హిందూ సోదరులకు "విజయ దశమి"శుభాకాంక్ష లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు, ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు,పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ తరగతులు

నాగర్ కర్నూల్ ప్రజా జ్యోతి అక్టోబర్ 13: భగవాన్ శ్రీ సత్య సాయిబాబా 99వ జన్మదినం సందర్భంగా నాగర్కర్నూల్ జిల్లా కేంద్రంలోని సాయి ప్రశాంతి చారిటబుల్ సేవా ట్రస్ట్, సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో మహిళలకు 45 రోజులపాటు ఉచిత లేడీస్ టైలరింగ్,మగ్గం,జ్యూట్ బ్యాగుల తయారీ శిక్షణను ఇవ్వనున్నట్లు సత్యసాయి సేవా సమితి కన్వీనర్ హాకీం ప్రసాద్,శ్రీ సత్య సాయి ప్రశాంతి చారిటబుల్ సేవా ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి ఎలిమె ఈశ్వరయ్యలు శనివారం ప్రకటనలో తెలిపారు. మహిళా అభ్యర్థులు లేడీస్ టైలరింగ్,మగ్గం వర్క్, జ్యూట్ బ్యాగుల తయారీలో శిక్షణను మహిళా శిక్షకురాలుచే ఇవ్వనున్నట్లు వారు తెలిపారు. మహిళా అభ్యర్థులు సత్యసాయి దేవాలయ కార్యాలయంలో



దరఖాస్తు నేరుగా చేసుకోవాలని, అందుకు బయోడాటా ఫామ్, రెండు ఫోటోలు, ఆధార్ కార్డు జిరాక్స్, సెల్ నెంబర్తో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.శిక్షణ తరగతులు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కొనసాగుతాయని వివరాలకు 9441303182-6281412245 లో సంప్రదించాలని తెలిపారు.

## ముఖ్యమంత్రి హెూదాలో గ్రామంలో పర్యటన

- ఎసంక్షేమం అభివృద్ధి పైనే దృష్టి సారిస్తాం
- 18కోట్ల వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి భూమి పూజ
- సొంత ఊరిలో పర్యటించిన సీఎం
- సీఎంను బతుకమ్మలతో స్వాగతం పలికిన మహిళలు

నాగర్ కర్నూల్ అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి ప్రతినిధి) తెలంగాణ రాష్ట్రంలో సబ్బండ ప్రజల సంక్షేమం కొరకు ఈ ప్రాంత అభివృద్ధి కొరకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం నాగర్ కర్నూల్ జిల్లా వంగూరు మండలంలోని సీఎం సొంత గ్రామమైన కొండారెడ్డి పల్లి గ్రామంలో ముఖ్యమంత్రి హెూదాలో మొదటిసారి తమ సొంత గ్రామం కొండారెడ్డిపల్లి పర్యటనలో భాగంగా మధ్యాహ్నం చాపర్ లో గ్రామానికి ముఖ్యమంత్రి చేరుకోగా ఎంపీ మల్లురవి ఎమ్మెల్యే వంశీకృష్ణ, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, కలెక్టర్ బాధావత్ సంతోష్ ఎస్ పి గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ చాపర్ వద్ద బొకేలు అందజేసి ముఖ్యమంత్రికి ఘనంగా స్వాగతం పలికారు. కొండారెడ్డిపల్లి స్థానిక మహిళలు ముఖ్యమంత్రి మొదటిసారి గ్రామానికి సీఎం హెూదాలో రావడం ద్వారా బతకమ్మలతో, పాటు పూలు చెల్లి గ్రామ మహిళలు ఊర్లో ఊరేగింపుగా వచ్చి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి సొంత గ్రామమైన కొండారెడ్డిపల్లి గ్రామంలో ఓపెన్ టాప్ జీప్ లో పోలీసుల భారీ బలగాల బందోబస్తు ఆధ్వర్యంలో గ్రామంలో కలియ తిరుగుతూ గ్రామస్తులకు శ్రేయోభిలాషులకు స్నేహితులకు అభివాదం చేశారు. అనంతరం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు 50 కోట్ల రూపాయలు నిధులు వెచ్చించి ,నూతన భవనాలైన 45 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన పశు వైద్య శాఖ 58 లక్షలతో నిర్మించిన బీసీ కమిటీ హాల్, 55 లక్షల రూపాయలతో నిర్మించిన గ్రంథాలయం 72 లక్షలతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. తదనంతరం గ్రామంలో 18 కోట్ల రూపాయలతో వివిధ రకాల అభివృద్ధి పనులైన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, కమ్యూనిటీ భవనానికి అత్యాధునిక ప్రయాణ ప్రాంగణ నిర్మాణం కొరకు ప్రధాన రహదారి మీదుగా విద్యుత్ దీపాలంకరణలకు పలు అభివృద్ధి పనులకు రేవంత్



రెడ్డి ఎమ్మెల్యేలతో కలిసి శంకుస్థాపనలు చేశారు. అనంతరం గ్రామంలోని ఆలయంలో ఎమ్మెల్యేలతో కలిసి ప్రత్యేక పూజలు గావించారు. విరామ సమయంలో కుటుంబ సభ్యులతో గడిపిన



తదనంతరం గ్రామ ప్రజలతో కలిసి జమ్మి చెట్టు వద్దకు తమ మనవనితో పాటు కుటుంబ సభ్యులు ఎంపీ ఎమ్మెల్యేలతో కలిసి చేరుకొని దసరా పండుగ నేపథ్యంలో జమ్మి చెట్టు వద్ద శమీ పూజ నిర్వహించి రాష్ట్ర ప్రజలతో పాటు గ్రామ ప్రజలకు విజయదశమి సందర్భంగా ప్రతి ఒక్కరికి విజయాలు చేకూరాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. గ్రామపంచాయతీ ఆవరణలో మొక్కలు నాటిన సీఎం అంతకుముందు కొండారెడ్డి పల్లి గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనలో భాగంగా గ్రామపంచాయతీ ప్రారంభోత్సవం అనంతరం స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ తో కలిసి గ్రామపంచాయతీ ఆవరణలో మామిడి మొక్కలు నాటారు కొండారెడ్డిపల్లి గ్రామంలో అట్టహాసంగా విజయదశమి వేడుకలు విజయదశమి దసరా పండుగ నేపథ్యంలో విజయదశమికి ప్రతి సంవత్సరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమ స్వగ్రామమైన కొండారెడ్డిపల్లికి రావడం ఆనవాయితీ కొనసాగుతుంది.

ఇదిలా ఉండగా ఢిల్లీకి రాజైన తల్లికి కొడుకు అన్న చందస్తంగా.. జన్మనిచ్చిన ఊరి రుణం తీర్చుకునే విధంగా సీఎం హెూదాలో మొదటిసారి కొండారెడ్డిపల్లి గ్రామంలో పర్యటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొండారెడ్డి పల్లి గ్రామానికి అభివృద్ధి పనుల నేపథ్యంలో 50 కోట్ల రూపాయలు విధులు కేటాయించి రాష్ట్రంలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలనే సదువుద్దేశంతో గ్రామానికి రావడం ద్వారా కొండారెడ్డిపల్లి గ్రామంలో ప్రత్యేకత సంచరించుకుంది. గ్రామంలో కోట్ల రూపాయలు వెచ్చించి.. గ్రామంలో ఆలయం నూతన గ్రామపంచాయతీ నూతన పశువైద్యశాల భవనం తో పాటు రైతు వేదిక, రాష్ట్రంలోనే పైలెట్ ప్రాజెక్టుగా సోలార్ ప్యానల్స్ ను ప్రతి ఇంటిపై అమర్చి సోలార్ ప్రాజెక్టుగా ప్రకటించి గ్రామంగా తీర్చి దిద్దే విధంగా పనులు కొనసాగుతున్నాయి. గ్రామంలో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలతో పాటు. పలు అభివృద్ధి పనులైన నూతన కమిటీ హాల్స్ తో పాటు గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తో పాటు వివిధ పనులకు ఎమ్మెల్యేలతో కలిసి శంకుస్థాపన చేశారు. కొండారెడ్డి గ్రామంలో విజయదశమి సందర్భంగా కొత్త శోభా సంతరించుకుంది. సొంత గ్రామంలో వివిధ అభివృద్ధి పనుల కొరకు సొంత గ్రామంలో గ్రామ వాసే సీఎం హెూదాలో చాపర్ లో వచ్చి ప్రారంభించడం షమీ పూజలో పాల్గొనడం విశేషం. దీంతో కొండారెడ్డిపల్లి గ్రామ వాసులు విజయదశమి వేడుకలు అట్టహాసంగా జరుపుకున్నారు. పర్యటన ముగించుకొని చాపర్ లో తిరుగు ప్రయాణంలో నగరానికి తరలి వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి

## శ్రీ నల్లజానమ్మ అమ్మవారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనం

### వేలాది భక్తులతో కిటకిటలాడుతున్న అమ్మవారి ఆలయం

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి): దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ నల్లజానమ్మ అమ్మవారి దర్శనానికి విచ్చేసిన వేలాదిమంది భక్తులతో ఆలయం కిటకిటలాడింది. నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలో కొలువైన భక్తుల కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారంగా భాసిల్లుతున్న ఎంతో ప్రసిద్ధి చెందిన గ్రామ దేవత శ్రీ శ్రీ నల్లజానమ్మ అమ్మవారు విజయదశమిని పురస్కరించుకొని ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. విజయదశమి సందర్భంగా ఆలయ పూజారి తెల్లవారుజామున అమ్మవారికి పంచామృతాభిషేకం నిర్వహించి



ప్రత్యేక అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. దసరా సందర్భంగా నల్లజానమ్మ అమ్మవారిని దర్శించుకునేందుకు తెల్లవారుజాము నుండి ఆలయానికి పెద్ద ఎత్తున క్యూలైన్లో భక్తులు పోటెత్తడంతో ఆలయం కిటకిటలాడింది. భక్తులు అమ్మవారి ముందు ద్విపాలు వెలిగించి తాము తీసుకువచ్చిన నైవేద్యాలు సమర్పించి అమ్మవారిని దర్శనం చేసుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## శ్రీ నల్లజానమ్మ అమ్మవారిని దర్శనం చేసుకున్న ఎమ్మెల్యే దంపతులు

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి): శనివారం విజయదశమిని పురస్కరించుకొని నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలోని ఎంతో ప్రసిద్ధిగాంచిన గ్రామ దేవత శ్రీ శ్రీ నల్లజానమ్మ అమ్మవారిని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కుటుంబసభ్యులతో కలిసి అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. దసరా సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, సతీమణి లలితతో పాటు ఇద్దరు కుమారులతో కలిసి శ్రీ నల్లజానమ్మ దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు అమ్మవారికి మహా మంగళారతి ఇచ్చి ఎమ్మెల్యే దంపతులను శాలువాతో సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. దసరా పర్వదినం సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి నియోజకవర్గ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు.

# రంగశాయిపేటలో ఘనంగా రావణవధ

- ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి కొండా సురేఖ
- అధిక సంఖ్యలో పాల్గొన్న ప్రజలు
- అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు, బాణాసంచా వెలుగులు





**వరంగల్ సిటీ, అక్టోబర్ 13(ప్రజా జ్యోతి):** వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 42వ డివిజన్ రంగశాయిపేటలో దసరా పండుగ రోజున రావణ వద ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. శనివారం స్థానిక మహంకాళి గుడి ఆవరణలో దసరా ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన రావణ వధ వేడుకలలో ముఖ్యఅతిథిగా మంత్రి కొండా సురేఖ హాజరై రావణ ప్రతిమకు నిప్పంటించారు. అంతకుముందు దసరా ఉత్సవ సమితి అధ్యక్షులు గుండు పూర్ణచందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో విశిష్ట అతిథిగా నగర మేయర్ గుండు సుధా రాణి, ప్రత్యేక అతిథులుగా జగిత్యాల జిల్లా సీనియర్ సివిల్ జడ్జి కంచ ప్రసాద్, జిల్లా కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజ్, 42 డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, 41 వ డివిజన్ కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి, మాజీ కార్పొరేటర్ కేడల పద్మ జనార్ధన్, సీనియర్ పాత్రికేయులు శంకేసి శంకర్ రావు లు పాల్గొని ప్రసంగించినారు. ఈ కార్యక్రమాలకు ముందు ఉత్సవ సమితి వారు ఏర్పాటు చేసిన ఆర్కెస్ట్రా ప్రోగ్రాంతో పాటు మిరుమిట్లు గొలిపే బాణా సంచా వెలుగులతో ప్రాంతమంతా పండుగ వాతావరణం నెలకొన్నది. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనడం వల్ల ఈ ప్రాంతమంతా కిక్కిరిసిపోయింది. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ఈ రావణ వధ కార్యక్రమాన్ని ఇంత ఘనంగా నిర్వహించినందుకు దసరా ఉత్సవ సమితి వారిని అభినందిస్తున్నానని అన్నారు. విజయదశమి రోజున ప్రజలంతా ముందుగా జమ్మి పూజలు చేసుకుని దసరా పండుగను నిర్వహించుకోవడం మన సాంప్రదాయమని అన్నారు. పాలపిట్టను దర్శించుకోవడం కూడా మన సాంప్రదాయాలలో భాగమని ఇప్పుడు అవి కనుమరుగవుతున్నాయని, రాబోయే రోజులలో పాలపిట్టలను పెంచే విధంగా వన్యప్రాణుల సంరక్షణ వారు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విజయదశమి రోజు నుండి ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని వారికి అన్ని విజయాలు చేకూరాలని కోరుకుంటు ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ రావణ వద కార్యక్రమాన్ని మన తెలంగాణ రాష్ట్రంలోని ఉర్సు రంగలీల మైదానం తర్వాత ఈ రంగశాయిపేట లోనే అంత ఘనంగా నిర్వహించడం అభినందనీయమని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మాత్యులు కొండ సురేఖ అన్నారు. కార్యక్రమంలో దసరా ఉత్సవ సమితి అధ్యక్షులు గుండు పూర్ణచందర్, ప్రధాన కార్యదర్శి దామెరకొండ కరుణాకర్, ఉత్సవ సమితి ప్రతినిధులు ముత్తినేని రామమూర్తి, కొక్కొండ భాస్కర్, పరికిపండ్ల రాజేశ్వర్, మండల లక్ష్మయ్య, బివి రామకృష్ణ ప్రసాద్, డాక్టర్ కోట శ్రీధర్ కుమార్, నాయిని అశోక్, డాక్టర్ పోతు దర్శనం, డాక్టర్ రేణికుంట్ల ప్రవీణ్ కుమార్, పాకాల మనోహర్, బజ్జూరి వీరేశం, భక్కి వంశీ, కత్తెరపల్లి వేణు, పస్తం బిక్షపతి, పాకాల రాజేందర్, కంచ రమేష్, ఏలుగు అశోక్, పూసల కిరణ్, గుండు నవీన్ కుమార్, వంగరి శ్రీనివాస్, ఆడెపు రఘు, దేవునూరి వెంకటేశ్వర్లు, కన్నబోయిన కుమార్, అల్లం వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాతకు ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ప్రత్యేక పూజలు

* ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని మొక్కుకున్న యశస్విని రెడ్డి.
* విజయానికి సంకేతం విజయదశమి పర్వదినం.



**రాయపర్తి మండలం అక్టోబర్ 12 ప్రజా జ్యోతి.** రాయపర్తి మండల కేంద్రంలో పట్టణ ప్రజల ఆహ్వానం మేరకు శనివారం విజయదశమి పర్వదిన వేడుకల్లో భాగంగా.. శ్రీ రామచంద్రస్వామి ఆలయంలో ప్రతిష్ఠించిన, శక్తి స్వరూపిణి శ్రీ దుర్గామాత అమ్మవారి ప్రత్యేక పూజల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని,భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించిన స్థానిక పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు హనుమాన్ల యశస్విని ఝాన్సీ రాజేందర్ రెడ్డి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూఈ విజయదశమి ప్రతి ఒక్కరికి సకల విజయాలను సిద్ధింప చేయాలని, ప్రతి ఇంట్లో ఆనందాలు వెల్లి విరవాలని కోరుకుంటూ ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.ధర్మస్థాపనకు నిదర్శనంగా విజయాలను అందించే విజయదశమిగా దసర పండుగను దేశవ్యాప్తంగా జరుపుకుంటారని తెలిపారు.దసరా రోజు శుభ సూచికగా పాలపిట్టను దర్శించి పవిత్రమైన పూజలు చేసే సాంప్రదాయం గొప్పదన్నారు,అనతి కాలంలోనే అభివృద్ధిని సాధించి రాష్ట్రం ముందంజలో నిలిచిందని, ప్రజా ప్రభుత్వ పాలన దేశానికి ఆదర్శమన్నారు.విజయానికి సంకేతమైన దసరా నాడు తలపెట్టిన కార్యాలన్నీ ఫలించాలని, ఆకాంక్షించారు.విజయదశమి స్ఫూర్తిని కొనసాగిస్తామని తెలిపారు.ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డీ తో పాటు తొర్రూర్ బ్లాక్ అధ్యక్షులు హమ్యా నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, జిల్లా నాయకులు నంగునూరు అశోక్ రాయపర్తి పట్టణ అధ్యక్షులు మచ్చ రమేష్, మరియు మండల ముఖ్య నాయకులు ,స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి



**రాయపర్తి మండలం అక్టోబర్ 13 ప్రజా జ్యోతి.** రాయపర్తి మండలం పన్యానాయక్ తండా గ్రామంలో ఆర్.టి.సి. డ్రైవర్ భూక్య దేవుల కుమారుడు భూక్య మధు ఇటీవల మరణించగా ఆదివారం వారి చిత్రపటానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి మండల పార్టీ కార్యదర్శి కోసం మధు ఎలమంచి శ్రీనివాసరెడ్డి మాజీ ఎంపిటిసి భూఖ్య క్రాంతి తదితరులు,మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**రాయపర్తి మండలం అక్టోబర్ 13 ప్రజా జ్యోతి.** రాయపర్తి మండలం కిష్టపురం గ్రామంలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన ఈదునూరి బన్నీ, ఎర్ర చింటు కుటుంబ సభ్యులను ఆదివారం పరామర్శించిన రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ నాయకులు, మాజీ ఎంపీపీ అనిమిరెడ్డి జెడ్పిటిసి రంఘు కుమార్ గౌడ్ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి మండల పార్టీ కార్యదర్శి మధు శ్రీనివాస్ రెడ్డి,స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చల్లా ..

**ఆత్మకూరు, అక్టోబర్ 13, (ప్రజా జ్యోతి):** ఆత్మకూరు మండలం పెద్దాపూర్, పెంచికాలపేట, హౌజ్ బుజుర్గ్, తిరుమలగిరి గ్రామాలలో ఇటీవల వివిధ కారణాలతో మృతిచెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. కార్యకర్తల కుటుంబాలను అన్ని విధాల అండగా ఉండి ఆదుకుంటామని మాజీ ఎమ్మెల్యే తెలిపారు. మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో లకిడే రాజమల్లాజి, జిల్లపెల్లి సాయమ్మ, పెంచికలపేటలో గ్రామంలో మందపెల్లి చిరంజీవి, హౌజ్ బుజర్గ్ గ్రామంలో నీలం స్రవంతి, తిరుమలగిరి గ్రామంలో కాత్రేవుల సాంబమూర్తి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు లేతాకుల సంజీవ రెడ్డి, మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.



# ఇందిరమ్మ ఇండ్లకు కమిటీలు




* బిఆర్ఎస్ ప్రభుత్వం లో ఆగిన ఇండ్లకు మోక్షం
* గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల సందడి

**ఆత్మకూరు, అక్టోబర్ 13, (ప్రజా జ్యోతి):** గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లకు కమిటీలు వేయనున్నారు. ఈ మేరకు ప్రభుత్వం 11వ తేదీన ఉత్తర్వులు జారీ చేసింది. మండలంలోని ఎంపీడీవో లు కమిటీలు ఏర్పాటు చేసి కలెక్టర్లకు నివేదికలు ఇవ్వనున్నారు. కమిటీలోని సభ్యులు లబ్ధిదారుల ఎంపిక, ఇండ్ల నిర్మాణం, బిల్ ప్రెమెంట్స్ తదితర అంశాలను పరిశీలించనున్నారు. ఈ కమిటీలో గ్రామ ప్రత్యేక అధికారి చైర్మన్ గా ఉంటారు. కమిటీ సభ్యులుగా గ్రామంలోని మహిళా సంఘాల గ్రూప్ నుండి ఇద్దరు సభ్యులు మరియు గ్రామంలో డెవలప్మెంట్ ఆక్టివిటీ, ఆసక్తి గల ముగ్గురిని సభ్యులుగా తీసుకోనున్నారు. ఈ ముగ్గురిలో ఒకరు బిసి సామాజిక వర్గం నుండి మరొకరు ఎస్సి లేదా ఎస్టీ నుండి కమిటీలో తప్పక ఉండేలా చూసుకోవాలి. పంచాయితీ సెక్రెటరీ కన్వీనర్ గా వ్యవహరించనున్నారు. ప్రతి గ్రామంలో ఎన్నిక కాబడిన సభ్యుల వివరాలను కలెక్టర్ కు నివేదిక ఇచ్చి కమిటీ సభ్యులను ట్రైనింగ్ నిమిత్తం పంపనున్నట్లు ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. 12వ తేదీ వరకు కమిటీలు ఏర్పాటు చేయాలని ఆదేశాలు అందాయి, కానీ దసరా పండుగ కారణంగా ఏర్పాటు చేయలేక పోయారు. ఈ రోజు సోమవారం కమిటీల ఏర్పాటు పూర్తి చేయనున్నట్లు ఎంపీడీవో చెప్పారు. దీంతో గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల సందడి మొదలు కానుంది. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎంపిక చేసిన లబ్ధిదారులు పాత ఇండ్లు కూల్చేసి, ఇండ్లు మొదలు పెట్టి బెడ్ లెవల్ లో నిలిపి వేశారు. వారికి ఇప్పటికైనా న్యాయం జరుగుతుందని ఎదురు చూస్తున్నారు. ఉన్న గూడు ఇప్పేసి అప్పటి నాయకుల మాటలు నమ్మి ముగ్గులు పోసిన వారు ఇప్పటికి ప్రభుత్వం నుండి తీపి కబురు కోసం ఎదురు చూస్తున్నారు. ఇప్పుడు ఇందిరమ్మ ఇండ్ల నూతన కమిటీ సభ్యులైనా మొదటి దశలో వీరిని ఎంపిక చేసి ఆదుకుంటారో చూడాలి..

## వికలాంగుల నూతన జిల్లా అధ్యక్షుడు ఎన్నిక



**గంగారం అక్టోబర్13 (ప్రజా జ్యోతి)** మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం బావూరుకొండ గ్రామంని చెందిన విక లాంగుల అధ్యక్షునిగా ఈక నరేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి నరేష్ నియామక పత్రం అందించారు ఈ సందర్భంగా భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన ఈక నరేష్ మాట్లాడుతూ మారు మూల గ్రామంలో ఉండే తనని గుర్తించి తనపై నమ్మకంతో బాధ్యతగా ప్రతి వికలాంగులకు ఏమైనా అవసరం ఉంటే నా వంతు బాధ్యతగా మాట్లాడి ప్రతి సమస్యను పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులుగా నియమించిన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ కృతజ్ఞతలు తెలిపారు.తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారి ఆదేశాల మేరకు నడుచుకుంటూ మహబూబాబాద్ జిల్లాలో సం ఘం బలోపేతం కృషి చేస్తాని త్వరలో రాష్ట్ర అధ్యక్షుడు ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని మండలాల్లో నూతన కార్యవర్గాలను ఏర్పాటు చేస్తానని తెలిపారు ..

## భద్రకాళి భద్రేశ్వరుల తెప్పోత్సవంలో ఎంపీ రవిచంద్ర



**వరంగల్ సిటీ, అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి):** ఓరుగల్లు భద్రకాళి శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా దసరా పండుగ రోజు హంస వాహన తాటకం మీద నిర్వహించే జలక్రీడ తెప్పోత్సవం శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శాశ్వత దాత వద్దిరాజు రవిచంద్ర, కుటుంబ సభ్యులు వేడుకలను ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తూ వస్తున్నారు. తెప్పోత్సవ పూజా కార్యక్రమంలో భద్రకాళి భద్రేశ్వర్ల దేవతమూర్తుల విగ్రహాలను, హంస వాహనాన్ని వివిధ రకాల పుష్పములచే సర్వాంగ సుందరంగా అలంకరించి విద్యుత్ కాంతి వెలుగుల మధ్య వేద పండితులు ఘనంగా నిర్వహించిన పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం కుటుంబ సమేతంగా నిజరూప అవతారంలో దర్శనమిస్తున్న భద్రకాళీ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో శేషు భారతి, దేవాలయం ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు, మరియు అర్చకులు నాగరాజ్ శర్మ, అరవింద్ శర్మ, గణేష్ శర్మ, దత్తు శర్మ ల వేదఆశీర్వచనాలతో అమ్మవారి శేష వస్త్రాలు, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వద్దిరాజు సోదరులు వద్దిరాజు కిషన్, శశిరేఖ, కుటుంబ సభ్యులు వద్దిరాజు వెంకటేశ్వర్లు, ఉమామహేశ్వరి, డా.జంగిలి వెంకట్ సునీత, వద్దిరాజు శ్రీనివాస్ శిల్ప, తౌడ్ శెట్టి నరసింహారావు పద్మజ దంపతులతో పాటు తదితరులు పాల్గొన్నారు.విజయదశమి దసరా పండుగ సందర్భంగా వరంగల్ లోని ప్రముఖ క్షేత్రాలను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర దేవి శరన్నవరాత్రులను వైభోగవేతంగా నిర్వహించిన ప్రముఖ పుణ్యక్షేత్రలైన హనుమద్గిరి పద్మాక్షి దేవాలయం, మరియు ఆటోనగర్ శ్రీనివాస కాలనీ శృంగేరి శంకర మఠం శారదా దేవి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా వేద పండితులు వేద వాయిద్యాలతో స్వాగతం పలుకి అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం కళ్యాణ మండపంలో వేద ఆశీర్వచనం తో పాటు అమ్మవారి శేష వస్త్రాలను తీర్థప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో రవిచంద్ర సోదరుడు వద్దిరాజు వెంకటేశ్వర్లు ఉమామహేశ్వరి దంపతులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ నగరేశ్వర శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం

**జనగామ జిల్లా అక్టోబర్ 13(ప్రజాజ్యోతి):** ఈరోజు విజయదశమి సందర్భంగా శమీ పూజ కార్యక్రమం పట్టణ పురోహితులు బ్రహ్మశ్రీ అప్పయ్య శాస్త్రి సిద్ధాంతి శ్రీకృష్ణమాచార్య ఆధ్వర్యంలో వైభవంగా శమీపూజ కార్యక్రమం నిర్వహించడం జరిగినది నీ ఈ సందర్భంగా ఒకరినొకరు జమ్మి పెట్టుకుంటూ విజయదశమి శుభాకాంక్షలు తెలుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో దేవాలయ ట్రస్ట్ అధ్యక్షులు పజ్జూరి గోపయ్య ప్రధాన కార్యదర్శి బుద్ధ రమేష్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మహంకాళి హరిశ్చంద్ర గుప్త ట్రస్టు సభ్యులు పజ్జూరి జయహరి పోకల లింగయ్య బిజ్జాల నవీన్ పుల్లూరు శ్రీనివాసులు జైన రమేష్ నాగ బండి రవీందర్ ఆరుగుల శ్రీనివాస్ గట్టు వెంకటేశ్వర్లు పజ్జూరి లక్ష్మీనరసయ్య అయిత శ్రీనివాస్ ఉప్పగల రవీందర్ శర్మిరాల ఉపేందర్ నరసింహారావు యమసాని శ్రీనివాస్ బచ్చు రమేష్ రేణిగుంట శ్రీనివాస్ దేవాలయ పూజారులు నరసింహ ప్రసాద్ ఈశ్వర్ తదిరులు పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్ సీట్లు సాధించిన ప్రభుత్వ గురుకుల పాఠశాల విద్యార్థినిలు



**భీమదేవరపల్లి అక్టోబర్ 13 ప్రజా జ్యోతి....** ఎంబిబిఎస్ సీట్ సాధించిన ప్రభుత్వ గురుకుల పాఠశాల మండలంలోని వంగర డాక్టర్ పీవీ రంగారావు గురుకుల పాఠశాలలో చదువుకున్న భీమదేవరపల్లి మండలం కొప్పుర్ గ్రామ గుడికందుల రజిత తిరుపతి ల కూతురు గుడికందుల మేఘనకు ఆదిలాబాద్ జిల్లా లో ప్రభుత్వ ఎంబిబిఎస్ మెడికల్ సీటు వచ్చింది,సైదాపూర్ మండలం రాయికల్ తండ గ్రామానికి చెందిన బానోతు రమేశ్,మమతల రెండవ కూతురు బానోతు శృతిక కు కరీంనగర్ ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ సీటు వచ్చింది.ఈ సందర్భంగా డాక్టర్ పీవీ రంగారావు గురుకుల బాలికల పాఠశాల మాజీ చైర్మన్ అనపురం రమేశ్ గౌడ్ గుడికందుల మేఘన, బానోతు శృతికలను ఆదివారం శాలువాలతో సన్మానించి స్వీటు తినిపించారు.అనపురం రమేశ్ గౌడ్ మాట్లాడుతూ... పేదింటి బిడ్డలు ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఎంబిబిఎస్ లో సీటు సంపాదించడం ఆనందంగా ఉందని,వారి తల్లిదండ్రుల శ్రమకు తగ్గ ఫలితం చూపించారని భవిష్యత్తులో వైద్య విద్యలో పిజి లు చేసి పేద కుటుంబాలకు ఆరోగ్య విషయాల్లో సహాయపడాలని సలహాలు సూచనలు చేసి మేఘన,శృతిక లతో పాటు వారి తల్లిదండ్రులకు,వారికి విధ్యనందించిన గురువులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గాంధీనగర్ గ్రామ తాజా మాజీ ఉపసర్పంచ్ అనపురం శ్రీనివాస్ గౌడ్,బానోతు రమేశ్, గుడికందుల తిరుపతి, అనపురం సుజాతలు ఉన్నారు.

## మైనర్లకు యదేచ్ఛగా మద్యం విక్రయాలు

* పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు
* వైన్ షాప్ నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న పట్టణ ప్రజలు.



**వర్ధన్నపేట అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి):** వరంగల్ జిల్లా వర్ధన్నపేటలోని ఓ మద్యం షాపు వద్ద మైనర్ బాలుడికి మద్యాన్ని సప్లై చేస్తున్న ఘటన శనివారం చోటుచేసుకుంది. దసరా పండుగ సందర్భంగా మద్యం వ్యాపారులు నిబంధనలకు విరుద్ధంగా ఇష్టానుసారంగా మద్యం ధరలను పెంచడంతోపాటు బెల్ట్ షాపులకు విక్రయాలు సైతం చేస్తున్నారు. గ్రామాల్లోని బెల్ట్ షాపులకు విచ్చలవిడిగా మద్యాన్ని సప్లై చేయడంతో పాటు మైనర్లకు కూడా మద్యాన్ని అమ్మడం కెమెరాలకు చిక్కింది. మద్యం వ్యాపారులు ఆ బాలుడికి మద్యం ఇవ్వకూడదని విషయం తెలియడంతో బాలుని బ్రాండ్ షాప్ ఎదుట పెట్టి తమ సిబ్బంది చేత మద్యాన్ని బయటకు పంపించి ఆ బాలుడికి ఇవ్వడం దృశ్యాల్లో కనిపిస్తోంది. వర్ధన్నపేట ఎక్సైజ్ అధికారులు బ్రాండి షాపులపై నిఘా పెట్టకపోవడంతో పండుగ వేళ ఇష్టానుసారంగా అమ్మకాలు జరుపుకున్నట్టుగా తెలుస్తోంది. ఇలా మైనర్లకి మద్యం విక్రయించడం చట్టరీత్యా నేరమని తెలిసిన మాకేంటి భయం మమ్మల్ని ఎవరు ఏమి చేయలేరని మద్యం విక్రయించడం వారి అహంకారానికి ప్రతీకగా చెప్పవచ్చు, మరి ఆప్కార్ వారు ఎందుకు స్పందించట్లేదు. ముడుపులేమైనా ముడుతున్నాయా? మరి వీరు పట్టించుకోక పోవడానికి కారణం ఏంటి? చదువుకునే యువత భవిష్యత్ ఖరాబ్ కావడానికి వైన్స్ నిర్వాహకులే కాక, వారిపై చర్య తీసుకోని ఎక్సయిజ్ అదుకారులు కూడా బాధ్యులని తెలుపుతున్న ప్రజలు.

# ఘనంగా దసరా వేడుకలు

* పలు చోట్ల ఘర్షణలు, తొక్కిసలాటలు
* పెద్దాపూర్ దసరా ఉత్సవాల్లో పరకాల ఏసీపీ



**ఆత్మకూరు, అక్టోబర్ 13, (ప్రజా జ్యోతి):** ఆత్మకూరు మండలంలోని అన్ని గ్రామాల్లో దసరా వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామాల్లో ప్రత్యేక అధికారులు దసరా ఏర్పాట్లను చూసుకున్నారు. గ్రామస్తులంతా ఊరేగింపుగా జమ్మి చెట్టు వద్దకు చేరుకొని జమ్మి పూజ నిర్వహించారు. పలు చోట్ల ఘర్షణలు, తొక్కిసలాటల నడుమ దసరా వేడుకలు జరిగాయి. జంతు బలి సమయంలో పలు చోట్ల తొక్కిసలాటలు జరిగినప్పటికీ ప్రజలు దసరా ఉత్సవాల్లో పాల్గొన్నారు. మండలంలోని పెద్దాపూర్ రావణ వధ కార్యక్రంలో పరకాల ఏసీపీ కిషోర్ కుమార్ పాల్గొన్నారు. రావణ వధ కార్యక్రమంలో ఎలాంటి గొడవలు జరుగకుండా బందోబస్తు నిర్వహించారు. ప్రజలు రావణ వధ కార్యక్రమాన్ని ఎంతో ఆసక్తి తో తిలకించారు.

# దుర్గామాత చీర వేలం పాటలో అమ్మవారి చీరను దక్కించుకున్న ముస్లింలు

• మతమౌఢ్యతకు పాతర... మతసామరస్యం
• చాటినందుకు పలువురి ప్రశంస

తుంగతుర్తి అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి)



దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం మండల పరిధిలోని అన్నారం గ్రామంలో దుర్గాష్టమి సంబరాల్లో భాగంగ నిర్వహించిన దుర్గమ్మ తల్లి చీర వేలం పాటలో ముస్లిం సోదరులు ఎండి సిద్దిక్ భాష . ఆజం అలీ పాల్గొని చీరను రూ.4100 లకు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వేలం పాటలో చాలామంది పోటీపడి వేలం హెూరాహెూరీగా సాగింది. చివరకు గ్రామానికి చెందిన ముస్లింలు వేలం పాటలో పాల్గొని అమ్మవారి చీరను దక్కించుకున్నారు. ఈ సంఘటన కులమత సామరస్యతకు ప్రత్యేకగా నిలవడంతో పలువురి ప్రశంసలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు ఎండి సిద్దిక్ భాష మాట్లాడుతూ... భగవంతుడు సర్వంతర్యామి అని అన్నారు. దుర్గామాత కృప దేశ ప్రజల అందరిపై ఎల్లప్పుడూ ఉండాలని కుల మతాలకు అతీతంగా హిందూ ముస్లిం సోదరులు కలిసిమెలిసి ఉండాలని తాను ఆశిస్తున్నట్లు తెలిపారు. గతంలో పల్లెలో కులమతాలకతీతంగా ఒకరి పండుగలో ఒకరిని పిలుచుకుంటూ కలతలు లేని ప్రశాంత ఆరోగ్యకర జీవనాన్ని కొనసాగిస్తూ ఉండేవారు అలానే ఉంటూ మానవత్వాన్ని చాటుకుంటూ ఉండాలని ఆశాభావం వ్యక్తం చేసినారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ నిర్వాహకులు డాక్టర్ కుంచాల శ్రీనివాస్ రెడ్డి, సిపిఎం నాయకులు బుర్ర శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్ ,అసనాబాద సత్యానారాయణ ,పోతరాజు ,రేగటి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక ఈ దసరా ఉత్సవం

- జాతీయ ఉపాధ్యక్షులు
-జాతీయ బీసీ సంక్షేమ సంఘం గుజ్జ సత్యం

భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి)





పట్టణ కేంద్రంలోని శ్రీ శ్రీ శ్రీ మద్దెలమ్మ దేవి దేవాలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం రోజున విజయదశమి సందర్బంగా శమీపూజ కార్యక్రమం మరియు రావణ సంహారం కార్యక్రమం జాతీయ ఉపాధ్యక్షులు ,జాతీయ బీసీ సంక్షేమ సంఘం గుజ్జ సత్యం, అపర్ణ సహకారంతో జరిగింది. అన్యాయం పై న్యాయం, అధర్మం పై ధర్మం, చెడు పై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే పండుగ ఈ విజయదశమి. ఈ సంధర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం మాట్లాడుతూ మన సహచర మానవ సమాజానికి సుఖ సంతోషాలు, అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు సమకూరాలని, విశ్వమంతా శాంతి సహజీవనానికి, ప్రేమానురాగాలకు ఈ విజయదశమి ప్రతీకగా నిలవాలని కోరుకున్నారు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్ పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్, కౌన్సిలర్లు శ్రీశ్రీశ్రీ మద్దెలమ్మ దేవి దేవాలయం ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీ సూరపెల్లి రాము ఉపాధ్యక్షులు చింతకింది దామోదర్, ప్రధాన కార్యదర్శి కడవేరు రాము, సహాయ కార్యదర్శి సీత రాజేంద్రప్రసాద్, కోశాధికారి తడక వెంకటేష్, గుజ శ్రీను, వేముల శ్రీనివాస్ సీత భాస్కర్ పురప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా విజయదశమి ఉత్సవాలు

## ముఖ్య అతిధిగా పాల్గొని రావణ,దహనం చేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

భువనగిరి,అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి)

ప్రతి ఏటా ఎంతో సంతోషంగా జరిగే,దసరా ఉత్సవాలను భువనగిరి పట్టణం,రాం నగర్ లో ని





రాం,తడాక్ భక్త భజన మండలి ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు.దసరా ఉత్సవాలలో ముఖ్య అతిధిగా పాల్గొన్న భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కుంభం,అనిల్ కుమార్ రెడ్డి ముందుగా గుడిలో పూజలు నిర్వహించి దుర్గమ్మ ను దర్శించుకొని రావణ దహనం చేసారు.అనంతరం ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చెడు పై మంచికి విజయ సూచికగా తెలంగాణ రాష్ట్రం లో రావణ దహనం చేస్తారని దానికి భిన్నంగా భువనగిరి లో దసరా ఉత్సవాలను ఎంతో ఘనంగా నిర్వహిస్తారని అన్నారు.అదే విధంగా కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి,రేవంత్ రెడ్డి హయాంలో అన్ని కులాల వర్గాలవారికి బేధాభిప్రాయం లేకుండా చూస్తున్నారని అన్నారు.ఇక్కడ హిందూ ముస్లిం భాయ్ భాయ్ అంటూ కలిసి ఉంటారని అన్నారు. అలాగే రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పేద ప్రజల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు రాబోతు న్నాయని అన్నారు.ఇక్కడ దసరా ఉత్సవాల్లో యువకులు ఎంతో ఉత్సాహంతో కేరింతలు కొడుతూ అలై బలై ఆలింగనం చేసుకుంటూ సంతోషంగా పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ ఉత్సవాల్లో ఎమ్మెల్యే తో పాటు మున్సిపల్ చైర్మన్ పోతం శెట్టి వెంకటేశ్వర్లు టీపీసీసీ డెలిగేట్ తంగెళ్లపల్లి రవికుమార్ అవేస్ చిస్తీ,మజహర్,బెండ శ్రీకాంత్ ఎదమ ప్రవీణ్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థి జీవితం మరువలేనిది

### వెంపటి లో ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

తుంగతుర్తి అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి)

విద్యార్థి దశలో మరుపురాని జ్ఞాపకాలను నెమరు వేసుకొనే ఆత్మీయ సమ్మేళనం ఎన్నటికీ మరువలేనిదని పలువురు పూర్వ విద్యార్థులు అన్నారు. మండల పరిధిలోని వెంపటి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు 2007-08 బ్యాచ్ ఆదివారం ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ఆత్మీయ సమ్మేళనంతో 16 సంవత్సరాల తర్వాత నాటి వారంతా ఒకచోట చేరి కలుసుకున్నారు. ఇన్ని సంవత్సరాల తర్వాత నాటి స్నేహితులను కలుసుకోవడం వారి ఆనందానికి అవధులు లేవు. ఒకరికి ఒకరు ఆత్మీయంగా పలకరించుకొని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. చిన్ననాటి కబుర్లు చెప్పుకుంటూ వారి క్షేమ సంగతులు పంచుకున్నారు. ఆటపాటలు డ్యాన్సుతో సందడి చేశారు. ఇలాంటి స్నేహబంధం కలకాలం కొనసాగిద్దామని మాట్లాడుకున్నారు. ఇకనుంచి అందరం టచ్ లో ఉండాలంటూ ఫోన్ నెంబర్లు తీసుకోవడంతో పాటు మదన జ్ఞాపకాలను తమ సెల్ ఫోన్లో బంధించుకున్నారు. విద్యార్థి దశలో చిలిపి చేష్టలు మరువలేనివని, విద్యాబుద్ధులు నేర్పిన గురువులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేశారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను శాలువాతో ఘనంగా సత్కరించి మెమొంటోను అందించి వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా పలువు ఉపాధ్యాయులు మాట్లాడుతూ... 16 సంవత్సరాల అనంతరం విద్యార్థులందరూ కలవడం తమకే ఎంతో సంతోషంగా ఉందని, విద్యార్థులను తాము మర్చిపోయిన తమను మాత్రం మర్చిపోకుండా ఆహ్వానాన్ని పలకడం తమకు ఎంతో గర్వకారణం అని అన్నారు. నేటితో అంతం కాకుండా ప్రతినిత్యం ఈ స్నేహ పూర్వ సమ్మేళనం ఉండాలని విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మోతే శ్రీనివాస్, మాధవరావు, ఆకారపు ఉపేందర్, భాస్కర్,కిరణ్ కుమార్, కొండ వెంకన్న, కోరుకొప్పుల సత్తయ్య, గుండగాని కలమ్మ, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



## నూతన ప్రభుత్వ ఉద్యోగులకు ఘన సన్మానం

### మాజీ ఎంపీటీసీ సభ్యులు జూలకంటి వెంకట్ రెడ్డి

పెన్ పహాడ్ అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి):

మండల పరిధిలోని చీదెళ్ల గ్రామంలో ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన ఫలితాలలో ప్రభుత్వ ఉద్యోగం సాధించిన గ్రామ యువకుల సన్మాన కార్యక్రమం మడ్డి అంజిబాబు అధ్యక్షతన ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో నూతన ఉద్యోగులైన గుడిపూరి



రామాంజనేయులు, గండు సతీష్, విలాసకవి సాయిరాం, మర్రిపల్లి సీతారాములు, మర్రిపల్లి ఉమేష్, మునగలేటి జానయ్య, గొబ్బి పద్మలను ఎంపీటీసీ సభ్యులు జూలకంటి వెంకట్ రెడ్డి పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని యువత విద్య ఉద్యోగం వైపు మరలడానికి గ్రంథాలయం ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. ఇప్పటివరకు గ్రామంలో ప్రభుత్వ ఉద్యోగం సాధించిన వారు గ్రామంలోని విద్యార్థులకు తగిన సూచనలు అందించి మరింత మందిని ఉద్యోగులుగా తయారు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జూలకంటి శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, సత్తిరెడ్డి,వేణుగోపాల్ రెడ్డి,మాజీ సర్పంచ్ కొండమీది వెంకన్న, బొమ్మిరెడ్డి గోపిరెడ్డి,గుర్రం లక్ష్మారెడ్డి లవకుశ రెడ్డి,గుడిపూడి వీరయ్యగౌడ్ బాలకృష్ణ, ఎల్లయ్య, గుడిపూరి శ్రీనివాస్,సైదిరెడ్డి ,సంతోష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# యువతి యువకులకు ఉన్నత చదువుల కోసం సహకరిస్తా...

### స్ఫూర్తి విద్యా సంస్థల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్
### మత్తుకు యువత దూరంగా ఉండాలి... ప్రొఫెసర్ వెంకటేష్ గౌడ్
### గ్రామం నుంచి ఐఏఎస్ ఐపీఎస్ లు కావాలి.. హైకోర్టు అడ్వకేట్ వెంకటేష్ గౌడ్
### ఉన్నత చదువులు ఉద్యోగాల కోసం గ్రామ యువతను ప్రోత్సహించడం హర్షనీయం... పలువురు వక్తలు

సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 13, (ప్రజాజ్యోతి) :

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని యువతి, యువకులు ఉన్నత విద్య, ఉద్యోగాలు సాధించడం కోసం తాను పూర్తిగా సహకరిస్తానని స్ఫూర్తి విద్యా సంస్థల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో దసరా పండుగను పురస్కరించుకొని శనివారం సాయంత్రం అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో నాయకులు గ్రామంలోని యువతి యువకులు ఉన్నత చదువులు చదివిన, ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలు సాధించిన, ఉన్నత చదువుల లో సీట్లు పొందిన యువతి యువకులకు అభినందన సన్మాన సభను చౌరస్తాలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాలు సాధించిన, ఉన్నత చదువులు చదివిన పలువురు యువతి యువకులను, వారి ఉన్నతి కోసం ప్రోత్సహించిన తల్లిదండ్రులను, మాజీ గ్రామ సర్పంచులను, గ్రామానికి ఉన్నత పేరు ప్రఖ్యాతలు తెస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వారిని శాలువాలు, పూలదండలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్ఫూర్తి విద్యాసంస్థల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ మాట్లాడుతూ ఈ గ్రామంలో తనతో పాటు ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ఎంతోమంది యువతీ యువకులు ఉన్నత స్థానంలో ఉన్నారని తెలిపారు. రానున్న కాలంలో తన వంతు సహకారంగా గ్రామంలోని యువతీ యువకులకు ఉన్నత చదువుల కోసం అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలను తాను అందిస్తానని, ఉ





ద్యోగాలు ఎలా పొందాలో కావలసిన కోచింగ్ మెటీరియల్ ఇస్తానని హామీ ఇచ్చారు. ప్రొఫెసర్ డాక్టర్ వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా గ్రామంలో యువతి యువకులు మద్యం, గంజాయి ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడి భవిష్యత్తును నష్టపోతున్నారని అన్నారు. హైకోర్టు న్యాయవాది రాపర్తి వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ సంస్థాన్ నారాయణపురం గ్రామంలో అన్ని రకాల చదువులు, ఉద్యోగాలు సాధించినా ఐఏఎస్, ఐపీఎస్ ఉద్యోగాల వైపు దృష్టి సారించలేదని తెలిపారు. గ్రామంలో ఉన్న ఈ లోటును పూడ్చడానికి యువత యువకులు ముందుకు రావాలని సూచించారు. గ్రామంలోని యువతీ యువకులను చెడు మార్గంలో పయనించకుండా ఉన్నత ఉద్యోగాలు చదువుల వైపు మళ్ళించడానికి అఖిలపక్ష నాయకులు చేసిన ఈ ప్రయత్నం ఎంతో గొప్పదని పలువురు సన్మాన గ్రహీతలు, తల్లిదండ్రులు, నాయకులు వ్యాఖ్యానించారు. ఇలాంటి సభలు సమావేశాలు దసరా పండగ రోజే ప్రతి సంవత్సరం నిర్వహించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని మాజీ సర్పంచులు దేశిడి నరేందర్ రెడ్డి, కొండ్రెడ్డి నరసింహ, ఏర్పుల అంజమ్మ లు అఖిలపక్ష నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష కమిటీ నాయకులు మందుగుల బాలకృష్ణ, చిలివేరు అంజయ్య, సూరేపల్లి శివాజీ, తెలంగాణ బిక్షం, వలిగొండ యాదయ్య, ఉప్పర బోయిన నగేష్, రహీం షరీఫ్, రేవనపల్లి గోపాల్, గడ్డం యాదగిరి, బద్దుల యాదగిరి, సంజీవ, ఉప్పరబోయిన యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయి - తాజా మాజీ సర్పంచ్ ముంగిజ్యోతి శివమారయ్య

నిడమనూరు,అక్టోబర్ 13(ప్రజాజ్యోతి):

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయని రాజన్నగూడెం తాజా మాజీ సర్పంచ్ ముంగిజ్యోతి శివమారయ్య ఎంపిటిసి మజ్జిగపు లక్ష్మీ వెంకట్ రెడ్డి లుఅన్నారు.శనివారం దసరా( విజయదశమి)పండుగ సందర్భంగా రాజన్నగూడెం గ్రామంలో కబడ్డీ పోటీలను నిర్వహించారు.ఈసందర్భంగా తాజా మాజీ సర్పంచ్ ముంగిజ్యోతి శివమారయ్య మాట్లాడుతూ విద్యార్థులకు



చదువుతోపాటు ఆటలు కూడా అవసరమని క్రీడలు శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండడానికి ఉపయోగపడతాయని అన్నారు. క్రీడల్లో రాణించిన వారికి ఉద్యోగాల్లో రిజర్వేషన్ ఉంటుందన్నారు.స్నేహపూర్వక వాతావరణంలో క్రీడలు నిర్వహించుకోవాలని తెలిపారు.అనంతరం కబడ్డీ పోటీలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ.3,016, రెండోవ బహుమతి రూ.2,016,మూడోవ బహుమతి రూ.1,016లు బహూమతులు అందజేశారు.అదేవిధంగా ఈ కబడ్డీ పోటీల్లో బెస్ట్ ప్లేయర్ పాక దేవరాజు కు ఇద్దరు వేయి చొప్పున నగదు బహుకరించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మజ్జిగపు లక్ష్మీ వెంకట్ రెడ్డి, మండలి రవికుమార్ యాదవ్, మజ్జిగపు దయాకర్ రెడ్డి, దేవి రెడ్డి నాగిరెడ్డి, మోహన్ శర్మ, శ్రీనివాస్ శర్మ,గోపయ్య,రమణ,కొండల్, సుధాకర్,జంగిలి గంగరాజు,మండలి విజయ్, రామకృష్ణ,కోటి,రమణ, వినోద్,తదితరులు ,పాల్గొన్నారు.



# పండుగ పూట పస్తులేనా...!

### అధికారుల నిర్లక్ష్య వైఖరితో.. జీతాలందక అలమటిస్తున్న అతిథి అధ్యాపకులు

మిర్యాలగూడ, అక్టోబర్ 13,( ప్రజాజ్యోతి ):

అధికారుల నిర్లక్ష్యం... పట్టించుకోని ప్రభుత్వ వైఖరితో గడచిన నాలుగు నెలలుగా జీతాలు అందక పండగపూట వస్తువులు పడుకోవలసిన దుస్థితి నెలకొందని వివిధ ప్రభుత్వ కళాశాలలో పనిచేస్తున్న అతిథి అధ్యాపకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గెస్ట్ లెక్చరర్స్ సంఘం నాయకులు సదానందం, కనకరాజు లు మాట్లాడుతూరాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 412 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న అతిథి అధ్యాపకులు సుమారుగా 1654 మంది కుటుంబాలు దసరా పండుగకు అర్ధాకలితో అలమటించే పరిస్థితి ప్రజాపాలన ప్రభుత్వంలో నెలకొందన్నారు .తెలంగాణా రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి సుమారుగా పదకొండు సంవత్సరాలుగా చాలి చాలని వేతనాలతో పేద,బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ కొరకు నిరంతరం కృషి చేస్తున్న అతిథి అధ్యాపకులు నేడు జీతాలు లేక అల్లాడుతున్న పరిస్థితి కాంగ్రెస్ పాలనలో కనపడుతుందన్నారు విద్య సంవత్సరం ప్రారంభమై నాలుగు నెలలు



గడిచినా కానీ ఇంతవరకు వేతనాలు చెల్లించక పోవడం వలన ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న అతిథి అధ్యాపకులు కుటుంబ పోషణ కోసం అవస్థలు పడాల్సిన పరిస్థితి నెలకొంది అన్నారు . ప్రభుత్వ సంస్థల్లో పనిచేసి జీతాలు లేక అరిగోసా పడుతున్న అతిథి అధ్యాపకుల భాదలు వర్ణనాతీతం. త్రి మెన్ కమిటీ ద్వారా నియమించబడి రెగ్యులర్,కాంట్రాక్టు, అధ్యాపకులతో సమానంగా పనిచేస్తున్న తమకి మాత్రం పీరియడ్ విధానం లో నెలకు గరిష్టంగా 72 పీరియడ్ లకు గాను 28,080రూపాయల చొప్పున జీతాలను చెల్లిస్తారు. సమాన పనికి సమాన వేతనం అమలు చేయడం అనే నియమ నిబంధనలు తుంగలో తొక్కి తమతో వెట్టిచాకిరి చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గత ప్రభుత్వం లో అసెంబ్లీ సాక్షిగా అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ అతిథి అధ్యాపకుల కు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలి అని చెప్పినప్పటికి అధికారులు నిమ్మకు నీరెత్తినట్టువ్యవహరించారని ఆరోపించారు.కాంగ్రెస్ పార్టీ మేనిపేస్టో లో కూడా అతిథి అధ్యాపకుల సమస్య ల గురించి ప్రస్తావిస్తూ ఉద్యోగ భద్రత కల్పించి,నెలకు 42 వేల రూపాయల కనీస వేతనం అమలు చేస్తామని ప్రకటించారని కానీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి సుమారుగా 11 నెలలు గడిచినా కూడా అమలు చేయడంలోవిఫలమైందన్నారు .కొండ నాలుకకు మందేస్తే ఉన్ననాలుక ఊడిందన్న చందంగా కొత్త జీతాలు అమలు కాకపోగా పాత జీతలకే మోక్షం లేదు అని మొర పెట్టుకుంటు న్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యకు సముచిత స్థానం కల్పిస్తారనుకొని ఎదురు చూస్తున్న అతిథి అధ్యాపకులు ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఇప్పటి వరకు ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క సహా చాలామంది మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ, సీతక్క, కొండ సురేఖ, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య,



ఆది శ్రీనివాస్,అడ్లూరి లక్ష్మణ్,లతోపాటు ఎంఎల్ఏ లను,కొత్తగా ఎన్నికైన ఎం ఎల్ సిలు తీన్మార్ మల్లన్న ,కోదండ రామ్ మొదలైన వారిని కలిసి తమ గోడు వినిపించినప్పటికీ తమకు నిరాశేమిగిలిందన్నారు . ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు తమపై దయ చూపాలని మేనిఫెస్టో లో పొందుపరిచిన విదంగా వేతన సవరణ చేసి వెంటనే పెండింగ్ వేతనాలను చెల్లించాలని అతిథిఅధ్యాపకులు వేడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలోనరేష్,దేవేందర్,రాజు, రాజ్ కుమార్, సునీల్, యాదయ్య, స్రవంతి, రాధిక తదితరులు పాల్గొన్నారు.

# వంద పడకల ఆస్పత్రిగా ఏర్పాటుకు కృషి చేస్తా

✻ ప్రభుత్వ ముఖ్య సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ



కామారెడ్డి బ్యూరో అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి) దోమకొండ మండల కేంద్రంలో 30 పడకల ఆస్పత్రిని 100 పడకల ఆసుపత్రి గా కృషి చేస్తానని షబ్బీర్ అలీ అన్నారు. ఆదివారం మాజీ జెడ్పిటిసి తీగలు తిరుమల గౌడ్, పార్టీ మాజీ మండల అధ్యక్షుడు అండెం శంకర్ రెడ్డి షబ్బీర్ ఆలీని కలిసి వినతి పత్రం అందజేశారు. దసరా శుభాకాంక్షలు తెలిపారు.కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రం లోని ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా మార్చుటకు 24-10- 2010 సంవత్సరంలో ప్రభుత్వం ఆర్థిక శాఖ ఫైనాన్స్ నుండి అనుమతి వచ్చినందున ఫైనాన్స్ శాఖ అనుమతి కి కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ కి పాత తాలూకా దోమకొండ ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు దోమకొండ మాజీ జడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ ఆదివారం తెలిపారు. పాత తాలూకా దోమకొండ మండల కేంద్రంలో వంద పడకల ఆసుపత్రికి షబ్బీర్ అలీ చేతుల మీదుగా ప్రారంభించాలని కోరుతూ పనులు మంజూరు కి పరిపాలన ఉత్తర్వులు మంజూరు అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని షబ్బీర్ అలీని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండలాధ్యక్షులు అండెం శంకర్ రెడ్డి, అబ్రబోయిన రాజేందర్, దోమకొండ పట్టణ అధ్యక్షులు మధు తదితరులు రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారులు షబ్బీర్ ఆలిని కలిశారు.

## భిక్కనూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ టెంట్ హౌస్ స్వామి

✻ డాక్టరేట్ పట్టా కెమిస్ట్రీలో పొందిన పెంజర్ల తిరుపతి రెడ్డిని పూర్వ విద్యార్థులు సన్మానించారు.



బిక్కనూర్ అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి): బిక్కనూర్ మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలో ఆదివారం ఇటీవల నూతనంగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా నియమితులైన టెంట్ హౌస్ స్వామిని పూర్వ విద్యార్థులు 1999-2000 బ్యాచ్ చెందినవారు సన్మానించారు.అలాగే ఇటీవల డాక్టరేట్ పొందిన పెంజర్ల తిరుపతిరెడ్డి నీ పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చిన్ననాటి మిత్రులు కలిసి వీరిద్దరికిశాలువాతో సత్కరించారు. అనంతరం మాట్లాడుతూ ఇంకా ఉన్నతమైన పదవులు రావాలని నల్ల పోచమ్మ గుడి వద్ద సన్మాన కార్యక్రమం చేశారు. తిరుపతి రెడ్డి చిన్ననాటి మిత్రుడు కలవడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో 1999-2000 బ్యాచ్ చెందినవారు. బండల్ల సిద్దరామ గౌడ్ అతని భార్య స్వాతికి డాక్టరేట్ పట్టా పొందారు. ఇటీవల డీఎస్సీలో 4,5 ర్యాంక్ రావడం జరిగిందిఉద్యోగం పొందిన దంపతులు భూపతి శ్యామ్ రాజ్ అతని భార్య అరుణ డీఎస్సీలో ఉద్యోగం సాధించారు. అలాగే బాలగోని సాయిబాబా గౌడ్ కళ్ళు డిపోముస్తాదారు, పిల్లి రాజు గంగపుత్ర సంఘం చేపల కాంట్రాక్టర్ వీరందరికీ చిన్ననాటి మిత్రులు కలిసి సన్మానించారు.

## మృతుని కుటుంబానికి అండగా నిలిచిన రుద్ర సేన ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్



బిక్కనూర్ అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి) బిక్కనూర్ మండలంలోని కంచర్ల గ్రామానికి చెందిన మంగలి నారాయణ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించారు. మృతుని కుటుంబానికి రుద్రసేన ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ అండగా నిలిచారు. దీంతో ఆయన కుటుంబం అనాథలు కావడంతో రుద్రసేన ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 12 వేల రూపాయలు మృతునిభార్యకు అందజేశారు. అనంతరం యూత్ సభ్యులు ప్రతినిధులు మాట్లాడుతూ.. నారాయణ మృతి చెందడం ఎంతో బాధాకరమన్నారు.

## దుర్గామాత తల్లి ఆశీస్సులు అందరికీ ఉండాలి

✻ ప్రజా జ్యోతి రిపోర్టర్ కుటుంబ సభ్యులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.



బిక్కనూర్ అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి) భిక్కనూరు మండలంలోని పెద్ద మల్లారెడ్డిలో దుర్గామాత తల్లి ఆశీస్సులు అందరికీ ఉండాలని అమ్మవారిని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కుటుంబ సభ్యులు అమ్మవారికి ఓడి బియ్యం సమర్పించారు.కుంకుమార్చన చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం గ్రామ ప్రజలు సుఖశాంతులతో ఎల్లప్పుడూ దుర్గామాత తల్లి ఆశీస్సులు ఎప్పటికీ సుఖశాంతులతో ఉండాలని దుర్గామాత తల్లిని అనంతరం నిమజ్జనం తరలించారు. జై భవాని యూత్ సభ్యులు నిమజ్జనంలో పాల్గొన్నారు.

## క్రీడాకారులకు బహుమతుల ప్రధానం



బిక్కనూర్ అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి) భిక్కనూరు మండలం కాచాపూర్ గ్రామంలో స్మారక క్రికెట్ వాలీబాల్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా క్రీడా పోటీలలో విజయం సాధించిన విజేతలకు డీసీసీబీ మాజీ డైరెక్టర్ లింగాల కిష్ట గౌడ్, మాజీ ఎంపీపీ బైండ్ల సుదర్శన్ చేతుల మీదుగా గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో క్రీడా నిర్వాహకులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌కు సన్మానం

✻ తిప్పాపూర్ ముదిరాజ్ సంఘం ప్రతినిధులు.

భిక్కనూర్ అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి) జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డిని తిప్పాపూర్ ముదిరాజ్ సంఘం ప్రతినిధులు సన్మానించారు. ఆదివారం ఆయనను కలిసి దసరా శుభాకాంక్షలు తెలపడంతో పాటు సన్మానం చేశారు. ఈ కార్యక్రమం లో కిసాన్ కాంగ్రెస్ జిల్లా చైర్మన్ కుంట లింగారెడ్డి, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు ధర్మయ్య, నాయకులు రాజు, శ్రీనివాస్, నర్సింలు, రమేష్ సిద్ధ రాములు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## ప్రొఫెసర్ సాయిబాబుకు సిపిఎం జిల్లా కమిటీ సంతాపం



ప్రజాజ్యోతి నిజామాబాద్ సిటీ: ఢిల్లీ యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేసిన సాయిబాబా ఇటీవలన అనారోగ్యానికి గురై హాస్పటల్లో ప్రాణాలు వదిన సందర్భంగా ఆయన మృతికి సిపిఎం నిజామాబాద్ జిల్లా కమిటీ సంతాపాన్ని ప్రకటించటం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు మాట్లాడుతూ ప్రొఫెసర్ సాయిబాబా పేద కుటుంబంలో జన్మించినప్పటికీ. వైకల్యం రావటంతో ఏమాత్రం చదువులు చదివి ఈ వ్యవస్థలో ఉన్న లోపాలను ఎప్పటికప్పుడు ఎత్తిచూపుతూ. ప్రజా పరిపాలన కావాలని ఈ వ్యవస్థ మారాలని అనేక వ్యాసాలను ఉపన్యాసాలను చేయటం జరిగిందని చివరి వరకు ప్రజల కోసం పరితపించిన వ్యక్తి సాయిబాబా అని ఆయన ఆలోచనలను ,మేధస్సును నాలుగు గోడల మధ్య బందీ చేస్తూ అంగవైకల్యాన్ని కూడా ఆలోచించకుండా నక్సలైట్లకు ఉన్నారని పేరుతో అనేక సంవత్సరాల పాటు జైలుకు చేయటంతో పాటు ఆయనకు ఆరోగ్య సమస్యలను సృష్టించిన ఈ రాజ్యం ఆయన మరణానికి జవాబు చెప్పవలసిన అవసరం ఉందని ఆయన తెలిపారు. ఇటీవలనే సుప్రీంకోర్టు ఆయనకు నిర్దోషిగా విడుదల చేసినప్పటికీ. ఆరోగ్య సమస్యలు వెంటాడుతున్నాయని వాటి మూలంగానే ప్రొఫెసర్ సాయిబాబు ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. సాయిబాబా మృతికి సిపిఎం జిల్లా కమిటీ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పెద్ది వెంకట్ రాములు, సీనియర్ నాయకులు ఎం గంగాధరప్ప గారు పాల్గొన్నారు.

## రామాలయానికి విరాళం అందజేత



బోధన్ ప్రతినిధి అక్టోబర్ 13(ప్రజాజ్యోతి): రెంజల్ మండల కేంద్రంలోని సాటాపూర్ గ్రామంలో పునర్నిర్మిస్తున్న రామాలయానికి సాటాపూర్ గ్రామానికి చెందిన చంద్రశేఖర్ గారు దసరా సందర్భంగా వారి అమ్మగారు వెంకట లక్ష్మీ పేరు మిద ఒక్క లక్ష యాభై ఒక్క వెయ్యి రూపాయల విరాళం అందించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారి కుటుంబానికి సన్మానించి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటి చైర్మన్ నితిన్, కుర్మా సాయిలు, గంగారాం, నగేష్, భూమేష్, గోవర్ధన్,సాయిలు, రాజు, సంతోష్, రాములు, మధు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా కిసాన్ మిలాప్..



ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: ఆర్మూర్ పట్టణంలోని తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ కార్యాలయంలో ఆదివారం కిసాన్ మిలాప్(అన్నదాతల ఆత్మీయ సమ్మేళనం) నిర్వహించారు. రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆర్మూర్, బాల్కొండ రైతులు పాల్గొనగా, కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం చేపడుతున్న కృషిని వివరించారు. కార్యక్రమంలో స్టేట్ మినరల్ డెవలప్మెంట్ సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్, సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి, ఆర్మూర్, బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జిలు వినయ్ కుమార్ రెడ్డి, సునీల్ రెడ్డి, మార్క్ఫెడ్ చైర్మన్ మార గంగారెడ్డి, టీడీపీ జిల్లా అధ్యక్షుడు యాదగౌడ్, న్యూ డెమోక్రసీ నాయకులు ప్రభాకర్, దేవారాం, బీజేపీ రాష్ట్ర నాయకుడు పల్లె గంగారెడ్డి, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ మార చంద్రమోహన్, వెంకట్ రాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మహాసభను జయప్రదం చేయండి



ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: ఈ నెల 16న రుద్రూర్ మండల కేంద్రంలో నిర్వ హించే సీపీఎం పార్టీ ఏరియా మహాసభను జయప్రదం చేయాలని సీపీఎం ఏరియా కార్యదర్శి నన్నేసాబ్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివారం రుద్రూర్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత మూడేళ్ల కాలంలో పార్టీ చేసిన పోరాటాలు, ఉద్యమాలను సమీక్షించి, భవిష్యత్ పోరాటాలను రూపొందించుకుంటా మని తెలిపారు. ఏరియా మహాసభకు సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు, జిల్లా నాయకులు హాజరవుతున్నారని పేర్కొన్నారు. ఏరియా పరిధిలోని ఆరు మండలాల నాయకులు,కార్యకర్తలు, సభ్యులు, సానుభూతిపరులు, కార్మికులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు లక్ష్మణ్, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి



ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: నవీపేట మండల కేంద్రానికి చెందిన మాజీ రేషన్ డీలర్ కొలాస సంజీవ్ కుమార్ (50), అనే వ్యక్తి ఆదివారం అనుమా నాదాస్పద స్థితిలో మృతి చెం దడం కలకలం రేపింది. పోలీసుల కథనం ప్రకారం నవీపేట్ మండల కేంద్రానికి చెందిన సంజీ వ్ కుమార్ గతంలో రేషన్ డీలర్ గా పనిచేసేవాడు. ఈ మధ్యన ఒక ప్రైవేట్ జాబ్ చేస్తున్నాడని, సదరు మృతుడు అప్పుడప్పుడు తన స్నేహితులతో మద్యం తాగేవాడని, మద్యం తాగవద్దని మృతుని భార్య స్నేహితులకు చెప్పిందని అయినా దసరా రోజున రాత్రి ఇంట్లో జంబి ఇచ్చి బయటకు వెళ్లి తిరిగిరాలేదు. శనివారం రాత్రి మృతుడు సంజీవ్ తన స్నేహితుడు శ్రీనివాస్ (బిల్లా) తో కలిసి బయటకు వెళ్లి నవీపేట్ లోని ఓ ప్రైవేట్ వెంచర్ లో మద్యం తాగడని తెలిపారు, ఆదివారం ఉదయం స్థానికులు మృతుని భార్య కు తన భర్త శివాజీ చౌక్ వద్ద గల కాలువ లో పడి మృతి చెందాడని సమాచారం ఇవ్వగా ఘటనస్థలానికి వెళ్లి చూడగా అనుమానాదాస్పద స్థితిలో మృతి చెంది ఉన్నాడు. ఘటన స్థలాన్ని స్థానిక పోలీసులు, నార్త్ రూరల్ సి.ఐ. సతీష్ పరిశీలించారు. మృతుని భార్య కోలాస సుమలత ఫిర్యాదు మేరకు అనుమానాదాస్పద మృతి కేసు నమోదు చేశామని నార్త్ రూరల్ సి.ఐ. సతీష్ తెలిపారు. పంచనామా అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్నీ జిల్లా కేంద్ర ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించామని ఎస్సై కె. వినయ్ తెలిపారు.

## ఇందూరు తిరుమలలో ఘనంగా దసరా వేడుకలు



ప్రజాజ్యోతి,నిజామాబాద్ ప్రతినిధి: మోపాల్ మండలం నర్సింగ్ పల్లి లోని ఇందూరు తిరుమల గోవిందవనమాల క్షేత్రంలో దసరా వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రముఖ నిర్మాణ దిల్ రాజు ఆయన సోదరుడు శిరీష్, సినీ హీరో ఆశిష్ క్షేత్రంలో నిర్వహించిన శమి పూజలో పాల్గొన్నారు. అనంతరం స్వామి వారి పల్లకీసేవ, విశేష ఏకాంత సేవ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు నర్సింహా రెడ్డి దంపతులు, విజయసింహా రెడ్డి దంపతులు, బలగం సినీ నిర్మాత హర్షిత్ రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు పేరు మార్పుపై ఆర్యవైశ్యులు ముక్త కంఠంతో ఖండించాలి

✻ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



ప్రజా జ్యోతి, నిజామాబాద్ బ్యూరో : తెలుగు విశ్వవిద్యాలయం పొట్టి శ్రీరాములు పేరు మార్చడాన్ని రాష్ట్రంలోని ఆర్యవైశ్యులంతా ముక్తకంఠంతో ఖండించాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా పిలుపునిచ్చారు. సేవా కార్యక్రమాల్లో ఆధ్యాత్మిక, కార్యక్రమాల్లో ఆర్య వైశ్యులు ఎల్ల ప్పుడూ ముందుంటారని, సేవకు మారుపేరు ఆర్య వైశ్యులని ఆయన అన్నారు. ఆదివారం నగరంలోని ఓ ప్రైవేట్ హోటల్ లో పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ మాట్లాడుతూ ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్స వాలు,దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు ఎంతో వైభవంగా నిర్వహించినందుకు అభినం దించారు. హైదరాబాద్ లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం పేరు మార్చా లనే నిర్ణయంపై ఆర్యవై శ్యులు ముక్త కంఠంతో పోరాడాలని పిలుపునిచ్చారు.తెలుగు యూనివర్సిటీ అం టేనే గుర్తుకు వచ్చే పొట్టి శ్రీరాములు పేరు మార్పు చేయడంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పొట్టి శ్రీరా ములు ఏ ప్రాంతానికో రాష్ట్రానికో చెందినవారు కాదని గుర్తించాలన్నారు. స్వాతం త్ర్య ఉద్యమంలో పాల్గొని గాంధీ జీ ప్రశంసలు అందుకు న్న మహా వ్యక్తి అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాంటి పొట్టి శ్రీరాములు జ్ఞాపకార్థం తెలుగు విశ్వ విద్యాలయానికి ఆ పేరు పెట్టారనికానీ ఇప్పుడు మార్చడం సరికాదన్నారు. ప్రతేక ఆంధ్ర రాష్ట్రము కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలు అర్పించిన మహో న్నత వ్యక్తి అని చెప్పారు. అలాంటి జాతీయ నాయ కుని పేరు మార్చడం అనేది స్వాతంత్ర సమరయోధులను,జాతీయ నాయకులను అవమానించడమేనని అన్నా రు. పొట్టి శ్రీరాములు పేరు మార్పుపై ఆర్యవైశ్యులు పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆర్య వైశ్యులు ఐక్యంగా ఉండాలని ఐక్యతతోనే ఏదైనా సాధ్యమని అన్నారు. కార్యక్రమం లో టిఆర్పి శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి సంపత్ కుమార్ గుప్తా,ఆర్గజింగ్ సెక్రటరీ దేవతా చంద్రశేఖర్ ( చందు), గజవాడ శ్రీనివాస్, ధన్పాల్ శ్రీనివాస్,పార్శి మారుతి,లాబిశెట్టి శ్రీనివాస్ గుప్తా,ప్రవీణ్ కుమార్ గుప్తా,పట్టణ సంఘ సభ్యులు,అనుబంధ సంఘాల సభ్యులు, ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తిమ్మాపూర్ వెంకన్న ఆలయానికి వచ్చి తడి బట్టలతో ఇద్దరం ప్రమాణం చేద్దాం

✻ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి...



కామారెడ్డి బ్యూరో సూపర్ 13 ప్రజాజ్యోతి అబద్ధం ఆడితే అతికినట్టు ఉండాలని, నిజం మాట్లాడితే నిప్పులా ఉండాలని మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి పోచారం శ్రీనివాస్ రెడ్డి నీ ఉద్దేశించి అన్నారు. తనను బాన్సువాడ నియోజకవర్గం వదిలి వెళ్లాలని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పినట్లు వ్యాఖ్యలు సరికావని అన్నారు. తాను ఎట్టి పరిస్థితుల్లోనూ బాన్సువాడ నియోజకవర్గాన్ని వదిలి వెళ్ళనని మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి అన్నారు. బాన్సువాడ పట్టణంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, బాన్సువాడ నియోజకవర్గాన్ని వదిలి వెళ్లాలని తనకు ముఖ్యమంత్రి, టిపిసిసి అధ్యక్షులు చెప్పారని, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై స్పందించారు, ఆయన చేసిన వ్యాఖ్యలకు ఉండాలన్నారు. తిమ్మాపూర్ వెంకన్న ఆలయానికి వచ్చి తడిబట్టలతో ప్రమాణం చేద్దామని సవాల్ విసిరారు. ఈ సమావేశంలో మంత్రి గణేష్, కొత్తకొండ భాస్కర్, ఎలమంచిలి శ్రీనివాసరావు, కమలాకర్ రెడ్డి, శ్రీనివాస్, సత్యం, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ సాయిబాబా సార్ అమర్ రహే !



కామారెడ్డి బ్యూరో అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి): కామ్రేడ్ సాయిబాబా లో కచ్చితంగా ప్రభుత్వ హత్యే అని ఏఐఎస్ఎఫ్ నాయకులు దశరథ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్యాయంగా జైలు పాలు చేసి జైల్లో అనేక రకాల చిత్రహింసలపాల్జేసి అతని అనారోగ్యానికి గురికావడానికి, ఆయన మరణానికి ప్రభుత్వమే కారణం అన్నారు.రెండుకాళ్ళు లేకుండా, జైల్లో అనారోగ్యంతో చేతులు కూడా పని చేయకుండా జైల్లో హింసలతో ఆయనను ఎన్ని ఇబ్బందులు పెట్టినా మొక్కవోని ధైర్యంతో, ప్రజలపై నమ్మకంతో, విప్లవం కోసం చివరివరకు నిలబడ్డ కామ్రేడ్ సాయిబాబా విప్లవ చరిత్రలో చిరకాలం నిలిచి పోతారని పేర్కొన్నారు.

## ఊరురా దసరా సంబరాలు



బోధన్ ప్రతినిధి అక్టోబర్ 12(ప్రజాజ్యోతి): రెంజల్ మండల కేంద్రంలోని పలు గ్రామాలలో విజయదశమి పురస్కరించుకొని చిన్న పెద్ద కులమతాలకు అతీతంగా బంగారాన్ని పంచుకుంటూ అలాయి బలయి తీసుకొని దసరాను ఘనంగా జరుపుకున్నారు .

## పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి

బోధన్ ప్రతినిధి అక్టోబర్ 13(ప్రజాజ్యోతి): రెంజల్ మండలం లోని నీలా గ్రామంలో ఆదివారం రోజున ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వచ్చిన చెక్కులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ముఖ్య మంత్రి సహాయ నిధి పథకాన్ని ప్రతీ ఒక్కరూ ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు సాయిలు, గంగకృష్ణ, సాయిరెడ్డి, రాజు, కార్తీక్ , రామచందర్, గంగా కిషన్, రాములు, మునీర్, సాయినాథ్, సద్దాం, షెబాజ్, సలీం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డీలర్ల ఎంపికకై ఈనెల 15 న మౌఖిక పరీక్ష

బోధన్ రూరల్,ప్రజా జ్యోతి,అక్టోబర్ 13 : బోధన్ డివిజన్ లో ఖాళీగా ఉన్న 18 చౌకధరల దుకాణాల డీలర్ల భర్తీకై ఈనెల 15 నుండి మూడు రోజుల పాటు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో మౌఖిక పరీక్ష నిర్వహించనున్నట్లు బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో ఓ ప్రకటనలో తెలిపారు.డివిజన్ పరిధిలో18 డీలర్ల పోస్టుల భర్తీకి గతనెల 26 వ తేదిన రాత పరీక్ష నిర్వహించారు.రాతపరీక్షలో ఒక్కొక్క పోస్టుకు ఐదుగురు ఎంపిక కావడంతో వారికి ఈనెల15 నుండి17 వరకు ఉదయం 10 గంటల సమయంలో మౌఖిక పరీక్ష నిర్వహించనున్నట్లు అయన తెలిపారు.

## 14న ఉపాధ్యాయుల ధర్నా

ప్రజాజ్యోతి నిజామాబాద్ సిటీ: కలెక్టరేట్ ఎదుట ఈనెల 14న నిర్వహించే నిరసనకు షెడ్యూల్డ్ తెగ ఉపాధ్యాయులందరూ తరలిరావాలని డీటీఫ్ ప్రతినిధి బాలయ్య, ఎస్సీ, ఎస్టీ యూస్ ప్రతినిధి సుధాం, ఆరాయూపీపీ ప్రతినిధి జమీల్ తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం ఇటీవల డీఈవోని కలిస్తే అనుచితంగా ప్రవర్తించారని, దీనికి నిరసనగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.

## విజయదశమి పండుగ పురస్కరించుకుని (అలయ్ - బలయ్ )

✻ తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి



**జహీరాబాద్, అక్టోబర్ 13( ప్రజా జ్యోతి న్యూస్ )** పట్టణంలోని ఆదర్శనగర్ కాలనీ తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ యన్. గిరిధర్ రెడ్డి స్వగృహంలో జహీరాబాద్ నియోజకవర్గ ప్రజలు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులతో విజయదశమి పండుగ పురస్కరించుకుని (అలయ్ - బలయ్) తీసుకుని శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో టీజి ఐడిసి మాజీ చైర్మన్ మహ్మద్.తన్వీర్ జహీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,.మాజీ యంపిపి లు, మాజీ జెడ్పిటీసీలు,.సొసైటి చైర్మన్ లు, మాజీ యంపిటిసి లు, మాజీ సర్పంచ్ లు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, యూత్ కాంగ్రెస్ & యన్.యస్.యూఐ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఫోటోలో ఉన్న వ్యక్తి కనబడుట లేదు

✻ సమాచారం అందిస్తారో వారికి 10 వేల రూపాయలు పారితోషికం




**జహీరాబాద్, అక్టోబర్ 13( ప్రజా జ్యోతి న్యూస్ )** ఝరాసంగం మండలం గినియా ర్పల్లి గ్రామానికి చెందిన గొల్ల ఆనంద్ కు మార్, వయ స్సు 45 సంవత్స రాలు 6వ అక్టోబర్, 2024 ఆదివారం ఉదయం 10 గంటలకు ఇంటి నుండి బయలుదేరి ఇంత వరకు ఇంటికి చేరుకో లేదని అతని కుటుంబ సభ్యులు తెలిపారు. ఇట్టి వ్యక్తి ఇంటి నుండి బయలు దేరే సమయంలో తెల్ల షర్టు, నల్ల రంగు ప్యాంటు ధరించి ఉన్నాడని తెలిపారు. అతని ఆచూకీ కోసం బంధువులు, కు టుంబ సభ్యులు, స్నేహితుల ఇళ్లలో వెతికినా సమాచారం లభించ లేదు. దింతో దగ్గరిలోని ఝరాసంగం పోలీస్ స్టేషన్ లో మిస్సింగ్ కేసు నమో దు చేసినట్టు అతని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఇట్టి వ్యక్తి ఎక్కడైనా కనిపించినచో సెల్ నంబర్స్ 9182446808 లేక 86887 17883 లకు ఫోన్ చేసి తెలుపవలసినది వారు కోరారు. ఎవరైతే ముందుగా సమాచారం అందిస్తారో వారికి 10 వేల రూపాయలు పారి తోషికం బహుమతిగా ఇవ్వబడునని వారు తెలిపారు.

## తుల్జాపూర్ భవాని మాత దర్శనం కోసం పాదయాత్రగా బయలుదేరిన..

✻ మల్గి మాజీ సర్పంచ్ జట్గొండ మారుతి



**జహీరాబాద్, అక్టోబర్ 13( ప్రజా జ్యోతి న్యూస్ )**సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గ న్యాల్కల్ మండల్ మల్గి గ్రామ నుండి తుల్జాపూర్ భవాని మాత ను దర్శించుకోవడానికి పాదయాత్రగా బయలు దేరిన మల్గి భక్తులు మరియు మల్గి మాజీ సర్పంచ్ జట్గొండ మారుతి మాజీ ఎంపీటీసీ శివనంద శ్రీపతి బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు సిద్ధారెడ్డి సుమారు 40 మంది భక్తులు పాదయాత్ర బయలుదేరారు. ఈ దసరా మీ జీవితంలో పూర్తి ఆనందాన్ని, విజయాన్ని అందించాలని అలాగే పాడి పంటలతో, ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ చెడు పై మంచి సాధించిన విజయానికి సంకేతం. అందరిపై భవాని మాత ఆశీస్సులు ఉండాలని మన ప్రతి ఒక్కరికి పేరు పేరునా దసరా పర్వదిన శుభాకాంక్షలు తెలియ చేసిన మల్గి మాజీ సర్పంచ్ జట్గొండ మారుతి.

## అలయ్ బలయ్ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం..



**అందోలు, అక్టోబరు13 (ప్రజాజ్యోతి):** బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎంఎల్ఎ కాంతి కరణ్ ఆద్వర్యంలో అందోలులో సోమవారం జరిగే దసరా అలయ్ బలయ్ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం అంటూ బిఆర్ఎస్ నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లక్ష్మీ కాంత్ రెడ్డి, మాజీ ఎఎంసి చైర్మన్ డిబి నాగభూషణం, చాపల వెంకటేశం లు మాట్లాడుతూ గత 5సంవత్సరాలుగా మా లోకల్ నాయకుడు మాజీ ఎంఎల్ఎ చంటి క్రాంతి కిరణ్ ఆధ్వర్యంలో ప్రతీ సంవత్సరం నియోజకవర్గంలో దసరా అలయ్ బలయ్ వేడుకలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని ఆ పరంపరలో ఈ సారి దసరా వేడుకలను అందోలు లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాలులో నిర్వహించనున్నట్లు తెలిపారు. మాజీ మంత్రి హరీష్ రావు, మాజీ స్పీకర్ మధుసూదన్ చారీ మాజీ జడ్పి చైర్ పర్సన్ శ్రీమతి పి. మంజు శ్రీ జైపాల్ రెడ్డి, ఎమ్మెల్యే లు, ఎంఎల్సీలు, జిల్లా ముఖ్య నాయకులు హాజరు అవుతున్న వేడుకలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరు పాల్గొని అలయ్ బలయ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షుడు సార శ్రీధర్, ముద్దాయిపేట విజయ్ కుమార్, శ్రీనివాస్, నర్సింలు పాల్గొన్నారు.

# ఘనంగా ఆయుధ వాహన పూజ



✻ చెడుపై మంచి సాధించిన విజయమే విజయదశమి
✻ ప్రతి పనిలో విజయాలు కలగాలి
✻ ఉత్తమ సేవలు అందించి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకోవాలి
✻ జిల్లా ప్రజలకు,పోలీసు అధికారులకు మరియు సిబ్బందికి విజయదశమి శుభాకాంక్షలు
✻ జిల్లా ఎస్.పి డి. ఉదయ్ కుమార్ రెడ్డి

**మెదక్ (ప్రజాజ్యోతి )** నిరంతరం ప్రజా సేవలో జీవించే జిల్లా పోలీసులకు దసరా పండుగ సందర్భంగా దుర్గాదేవి అనుగ్రహంతో విజయం వరించాలని జిల్లా ప్రజలకు మరియు సిబ్బందికి జిల్లా ఎస్.పి డి. ఉదయ్ కుమార్ రెడ్డి ఆకాంక్షించారు. శనివారం నాడు జిల్లా పోలీసు ప్రదాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి డి. ఉదయ్ కుమార్ రెడ్డి మరియు జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ . ఎస్. మహేందర్ జిల్లా పోలీసు ఆయుదాలకు, వాహనాలకు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. విధి నిర్వహణలో పోలీసులు ఆయుధాలకు, వాహనాలకు, ఎలాంటి ఆటంకం లేకుండా ఉండాలని బ్రాహ్మణులు మంత్రోచ్చారణాలతో పూజలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయమే విజయ దశమి అని ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని అందరికీ దసరా శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ విజయ దశమి నుంచి మీరు తలపెట్టిన ప్రతి పనిలో విజయాలు కలగాలని.. మీరు కోరుకున్నవి అన్నీ జరగాలని ఆకాక్షించారు. అలాగే జిల్లా పోలీసు యంత్రాంగం ప్రజలకు అందుబాటులో ఉండి ఉత్తమసేవలు అందించి మంచిపేరు ప్రఖ్యాతలు తెచ్చుకోవాలని అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడు జిల్లా ప్రజలపై, పోలీసు వారిపై ఉండాలని కోరారు. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమి పండుగను జరుపుకుంటారని అన్నారు.

సమాజంలో చెడును పారద్రోలేందుకు పోలీసు విభాగం కృషి చేస్తుందని తెలిపారు.అలాగే దసరా పండగ మరియు దుర్గా దేవి నవరాత్రుల సందర్భంగా పటిష్ట పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేసినామని ప్రజలు కూడా ప్రశాంత వాతావరణంలో పండగను జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్.పి.అడ్మిన్ . ఎస్. మహేందర్, మెదక్ డి.ఎస్.పి .ప్రసన్న కుమార్, ఎఆర్ డిఎస్పీ . రంగ నాయక్ , ఆర్.ఐ శైలేందర్, మెదక్ రూరల్ సి.ఐ.. రాజశేఖర్ రెడ్డి ఏ.ఆర్.ఎస్.ఐలు నరేశ్ , మహీపాల జిల్లా సిబ్బంది పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఉచిత మంచినీటిని ప్రారంభించిన పులిమామిడి నవీన్ గుప్త



**శివ్వంపేట ప్రజాజ్యోతి అక్టోబర్ 13;** శివంపేట గ్రామం మరియు పరిసర ప్రాంత ప్రజల సౌకర్యం కోసం వారి తల్లితండ్రులైన కీర్తిశేషులు పులిమామిడి అంజమ్మ మల్లేశం గుప్త జ్ఞాపకార్థం ఉచిత మంచినీటి ని ప్రారంభించిన మండల కాంగ్రెస్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్త. శివంపేటలో గల చలువాది ఆనంద్ రావు వాటర్ ప్లాంట్ వద్ద రోజు ఉదయం 6 గంటల నుండి ఉదయం 9 గంటల వరకు,సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు ఉచిత మంచినీటిని అందిస్తున్నట్లు నవీన్ గుప్త తెలిపారు,ఏ ఒక్కరూ కూడా డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదని మంచినీటి ని ఉచితంగా తీసుకెళ్లవచ్చు అని అన్నారు,ఈ కార్యక్రమములో వారాల గణేష్,కాంగ్రెస్ నాయకులు పిఎస్జి యువసేన సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



**జగదేవపూర్, అక్టోబర్13 (ప్రజాజ్యోతి)** జగదేవపూర్ మండలం మాందాపూర్ గ్రామం లో ఇటీవల నీల యాదగిరి అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది విషయం తెలుసుకొని ఆ కుటుంబాన్ని పరామర్శించి గువ్వ యువరాజు 50 కిలోల బియ్యాన్ని అందచేయడం జరిగింది. అలాగే మాజీ సర్పంచ్ లింగాల బిక్షపతి రూ. 2000 రూపాయలు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు లింగాల జహంగీర్, కులం పెద్దమనిషి నర్రా నర్సింలు, లింగాల నర్సింలు, గువ్వ నర్సింలు, కొమురవెల్లిసాయిలు ,కొమురవెల్లి పెద్ద సాయిలు , విజయ్, గణేష్, నవీన్, శ్రీను, గువ్వా ప్రభాకర్, సురేష్, రమేష్, సంపత్, నర్ర యాదగిరి, సురేష్, అనిల్, కిష్టయ్య యువకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఆకలి పేగుల ఆర్తనాదం సాయిబాబా హుస్నాబాద్‌లో ఘన నివాళి



**హుస్నాబాద్, అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి):** అణగారిన వర్గాల బాధలు తీర్చేందుకు తన జీవితాన్ని ఫణంగా పెట్టిన మహానుభావుడు సాయిబాబా అని దళిత, ప్రజాసంఘాల నాయకులు అన్నారు. ఢిల్లీ యూనివర్సిటీలో ప్రొఫెసర్ గా పని చేస్తున్న జి.ఎన్ సాయిబాబా అకాల మరణానికి చింతిస్తూ హుస్నాబాద్ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ఆదివారం నివాళి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ సాయిబాబా మరణం దేశంలోని బడుగు బలహీన వర్గాల ప్రజలందరికీ తీరని లోటని అన్నారు. ఆదివాసి హక్కుల కోసం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, పేదరిక నిర్మూలన కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడని కొనియాడారు. ప్రజల హక్కుల కోసం ప్రశ్నించినందుకు బిజెపి ప్రభుత్వం ఆయనను అక్రమంగా అరెస్టు చేయించి 9 సంవత్సరాల పాటు జైలులో నిర్బంధించిందని ఆవేదన వ్యక్తం చేశారు. 9 ఏళ్ల అనంతరం నిరపరాది అంటూ కోర్టు తీర్పునిస్తూ విడుదల చేసిందని తెలిపారు. 90 శాతం వికలాంగుడైన సాయిబాబాను అమానుషంగా జైలు పాలు చేయడం వల్లనే ఆయన ఆరోగ్యం మరింత క్షీణించిందని అభిప్రాయపడ్డారు. ఆయన మరణం ముమ్మాటికి బిజెపి ప్రభుత్వం చేసిన హత్యేనని తెలిపారు. ఆయన ఆశయ సాధన కోసం ముందుకు సాగుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముక్కెర సంపత్ కుమార్, మేకల వీరన్న యాదవ్, కొయ్యడ కొమురయ్య, గాదెపాక రవీందర్, మారపల్లి సుధాకర్, బత్తుల చంద్రమౌళి, గడిపె మల్లేశ్, అయిలేని సంజీవరెడ్డి, నాంపల్లి సమ్మయ్య, కాదాస్ నగేశ్ తదితరులు పాల్గొన్నారు.

## రాయపోల్ మండలంలోని ఘనంగా దసరా సంబరాలు

✻ రాయపోల్ మండల కేంద్రంలోని జాతీయ జెండా ఆవిష్కరణ
✻ జమ్మి చెట్లకు ప్రత్యేక పూజలు చేసిన వేద పండితులు
✻ పూజలు చేసిన అనంతరం గ్రామ ప్రజలు జమ్మిని తీసుకువెళ్లి ఒకరికి ఒకరు జంబి అందించి అలైబలి తీసుకున్న దృశ్యం



**రాయపోల్ అక్టోబర్ 13** ప్రజా జ్యోతి రాయపోల్ మండల వ్యాప్తంగా దసరా సంబరాలను సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల కేంద్రంలో శనివారం ఘనంగా నిర్వహించారు. గతంలో ఆనవాయితీగా వస్తున్న ప్రకారం ముందుగా జెండా వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం జాతీయ జెండాను ఎగురవేయడం ఆనవాయితీగా వస్తుంది. గ్రామస్తులు యువకులు తదితరులు ఒకే వేదికపై చేరుకొని జాతీయ జెండాకు వందనం చేసి దసరా ఉత్సవాలకు శ్రీకారం చుడతారు. సాయంత్రం పూట నూతన వస్త్రాలు ధరించి చిన్న పెద్ద తేడా లేకుండా కుల అమృతాలకు అతీతంగా జమ్మి చెట్టు వద్దకు డప్పు చప్పులతో ర్యాలీగా వెళ్లి జమ్మి చెట్టు వద్ద వేద బ్రాహ్మణ పండితుల మంత్రచనాల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గ్రామస్తులు జమ్మి చెట్టుకు మొక్కులు చెల్లించుకుని విజయానికి ప్రతిగా దసరా పండుగ అంటూ ఒకరినొకరు జిమ్మీ ఆకు పెట్టుకుని అలింగనం చేసుకోవడం కనిపిస్తుంది. అలాగే ర్యాలీగా వస్తూ శ్రీ ఉమా పార్థీస్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గ్రామంలోని వారి బంధువులు కుటుంబ సభ్యులు మిత్రులకు జమ్మి ఆకు ఇచ్చి దసరా ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపుకుంటారు. రాయపోల్ మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో దసరా సంబరాలు వైభవంగా నిర్వహించారు.. కాగా ఆయా గ్రామాల్లో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు తొమ్మిది రోజులపాటు నిర్వహించి ఆదివారం చెరువుల్లో నిమజ్జనం చేశారు కార్యక్రమంలో ఉత్సవ కమిటీ నిర్వాహకులు భక్తులు దుర్గామాత దీక్ష తీసుకున్న భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రొపెసర్ సాయిబాబ మరణం రాజ్యం చేసిన హత్యే




గజ్వేల్ లో ప్రజా సంఘాల నివాళులు

**రాయపోల్ అక్టోబర్ 13 ప్రజా జ్యోతి:** దళిత అదివాసి పిడిత ప్రజల హక్కల కొసం పొరాడిన పాపానికి,చెయని నేరానికి తొమ్మిది సంవత్సరాల పాటు జైలులో నిర్బంధించి అనారోగ్యానికి కారణమై సాయిబాబా మరణాన్ని రాజ్యం చెసిన హత్యేనని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ అన్నారు.అదివారం నాడు గజ్వేల్ అంబేద్కర్ సర్కిల్‌లో ప్రొపెసర్ సాయిబాబా, సినియర్ జర్నలిస్టు కొల్లూల శ్రీ నివాస్ ల చిత్రపటాలకు ప్రజా సంఘాల పూల మాలలు వెసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ అదివాసి, గిరిజనులకొసం పొరాడిన పాపానికి 90 శాతం వికలాంగుడైన ప్రొపెసర్ సాయిబాబా ను సంవత్సరాల తరబడి ఒక చిన్న గదిలో ఉంచి సరైన తిండిపెట్టకుండ,కప్పుకొవడానికి దుప్పటి కుడా ఇవ్వకుండా నాలుగుగొడల మద్య నారక యాతన పెట్టింది రాజ్యం.అత్యంత పెదరికంలో తెలుగు గడ్డ మిద పుట్టిన ప్రొపెసర్ సాయిబాబా డిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్ స్థాయికి ఎదిగి వేల మందికి హితొపదేశం చేసిన ప్రొపెసర్ ను సూచి ఓర్వలేక రాజ్యం కుట్రపన్ని కటకటాల పాలుచేసిందన్నారు.

ఇప్పుడు నిరాదరణ కేసు అని సుప్రీం కొర్టుతెల్చింది.ఇన్ని సంవత్సరాల హింసకు ఎవరు బాద్యత వహిస్తరన్నారు.ఈ కార్యక్రమం లో ఉద్యమ కారులు అక్కారం సత్తయ్య,పంబాల ఎల్లయ్య,సిఐటియు జిల్లా కార్యదర్శి పంగ స్వామి,డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి, మల్లన్నసాగర్ భూపొరాట సమితి నాయకులు అయెతొద్దిన్,బిఎస్ పి నాయకులు కనక ప్రసాద్,కళాకారులు ఎల్లం బృందం తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఎమ్మెల్యే మాణిక్ రావుకు విజయదశమి శుభాకాంక్షలు

✻ తెలిపిన నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు




**జహీరాబాద్, అక్టోబర్ 13( ప్రజా జ్యోతి న్యూస్ )** విజయదశమి ( దసరా ) పండుగ ను పురస్కరించుకొని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసన సభ్యులు కొనింటి మాణిక్ రావు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన నియోజవర్గ మండల పార్టీ అధ్యక్షులు, సొసైటీ చైర్మన్ లు డైరెక్టర్ లు మాజి ఆత్మ చైర్మన్లు డైరెక్టర్ లు, మాజి మున్సిపల్ చైర్మన్ లు, మాజి కౌన్సిలర్ లు ,మాజి జెడ్పీటీసీలు, మాజి ఎంపీపీ లు ,పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు కమిటీ సభ్యులు, మాజి సర్పంచ్ లు, మాజి ఉప సర్పంచ్ లు, మాజి ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, కమిటీ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అలయ్ - బలయ్ చేసుకొని ఇలాంటి ప్రేమ అనురాగాల మధ్య ఇటువంటి పండుగ జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని, నియోజవర్గ ప్రజలకు మరోసారి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు.

## ఘనంగా మహిసాసురమర్దిని నిమజ్జనం



**కొల్చారం (ప్రజాజ్యోతి )** నవరాత్రులు అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలందుకున్న దుర్గామాత ఆదివారం ఉదయం నిమజ్జనానికి తరలింది. మండల కేంద్రమైన కొల్చారం తోపాటు అప్పాజీపల్లి పోతంశెట్టిపల్లి చిన్న ఘన్పూర్ రంగంపేట గ్రామాలలో ప్రతిష్టించిన దుర్గామాతలను మంట పాల నిర్వాహకులు డిజె సౌండ్ తో మహిళల కోలాటంతో రంగురంగుల పూలతో అందంగా అలంకరించిన ట్రాక్టర్లపై ఉంచి ప్రధాన వీధుల గుండా ఊరేగిస్తూ నిమజ్జనం చేశారు. దుర్గ ( సంస్కృతం ఒక ప్రధాన హిందూ దేవత, మాతృ దేవత మహాదేవి యొక్క ప్రధాన అంశంగా పూజించబడుతుంది . ఆమె రక్షణ, బలం, మాతృత్వం, విధ్వంసం మరియు యుద్ధాలతో ముడిపడి ఉంది. దుర్గా పురాణం శాంతి, శ్రేయస్సు మరియు ధర్మాన్ని బెదిరించే చెడులు మరియు దయ్యాల శక్తులను ఎదుర్కోవడం చుట్టూ కేంద్రీకృతమై ఉంది, ఇది చెడుపై మంచి శక్తిని సూచిస్తుంది. దుర్గ అణగారిన వారి విముక్తి కోసం దుష్టులపై తన దైవిక కోపాన్ని విడుస్తుందని భక్తులు నమ్ముతారు. మరియు సృష్టిని శక్తివంతం చేయడానికి విధ్వంసం కలిగిస్తుంది. దుర్గ ఒక మాతృమూర్తిగా కనిపిస్తుంది. మరియు తరచుగా సింహం లేదా పులిపై స్వారీ చేస్తున్న ఒక అందమైన మహిళగా చిత్రీకరించబడింది, అనేక ఆయుధాలతో ఒక్కొక్కటి ఆయుధాన్ని కలిగి ఉంటుంది. నిమజ్జనంలో మాజీ ఎంపీటీసీ అరుణ కృష్ణ గౌడ్, సంగమేశ్వర్ ,రాజిరెడ్డి, రఘు నాగేందర్,పాండ్ర వెంకటేశం, నర్సింలు,శివ కుమార్,మధుసూదన్,ప్రశాంత్,దుర్గాప్రసాద్ గౌడ్, సంతోష్ ,సంపత్ ,సత్యం ,భాస్కర్, భూపాల్ ,రాజేందర్. అప్పాజీ పల్లి లో మాజీ సర్పంచ్ నాయిని వెంకట్ గౌడ్ (గజినీ) చింతల కన్యబోయన పండరి, సదాల నరసింహులు, పీతి రవి. ధనరాజ్. యాదగిరి. నర్సింలు. శ్రీధర్.. ప్రవీణ్.. వేణు. శరత్. మహేష్. అశోక్. రాకేష్. రాజు. యాదగిరి. టి.యాదగిరి. సురేష్. తిరుపతి తదితరులు ఉన్నారు.

## దుర్గమ్మ అందరిని చల్లగా చూడమ్మా

✻ మాత ను దర్శించుకున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గాలి అనిల్ కుమార్



**కొల్చారం (ప్రజాజ్యోతి )** దుర్గామాత దయతో అందరూ చల్లగా ఉండాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గాలి అనిల్ కుమార్ కోరుకున్నారు. ఆదివారం నాడు మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి గ్రామంలో పోచమ్మ గుడి వద్ద ఏర్పాటైన దుర్గమాతా నిమజ్జనానికి హాజరై అమ్మవారికి గుమ్మడికాయ కోట్టి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గాలి అనిల్ కుమార్ మాట్లాడుతూ ఆదిశక్తి పరాశక్తి అయినటువంటి దుర్గామాతను నమ్ముకుంటే ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో తులతూగుతారని అన్నారు. ఈ నిమజ్జనంలో తాజా మాజీ సర్పంచులు ఎంపీటీసీలు గడ్డమీది నాగరాణి నర్సింలు, సాయినిభాగ్యమ్మ సిద్ధిరాములు, కొమ్ముల యాదగౌడ్,గౌరీ శంకర్, పులబోయిన దుర్గేష్, సత్యం, దయాకర్ గౌడ్, మండప నిర్వాహకులు తదితరులు ఉన్నారు.

## ప్రమాదాలు జరగకుండా రోడ్డుకు ఇరువైపులా పిచ్చిమొక్కలు తీయించిన అల్లాపూర్ మాజీ సర్పంచ్.



**ధారూర్ అక్టోబర్ 13(ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని అల్లాపూర్ గ్రామానికి వెళ్లే రోడ్డు మార్గంలో ఇరువైపులా పిచ్చిమొక్కలు పెరిగి ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకుండా పెరుగడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అల్లాపూర్ తాజా మాజీ సర్పంచ్ వాటిని సొంత ఖర్చుతో జేసిబి తో వాటిని తొలగించారు.దీంతో గ్రామ ప్రజలు వాహనదారులు అభినందించారు.

## ఊరురా ఘనంగా దసరా వేడుకలు



**ధారూర్ అక్టోబర్ 13(ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని గ్రామాలలో శనివారం నాడు దసరా పండుగ ఉత్సవాలు ఘనంగా జరిగాయి.ఉదయం నుండి ఉత్సాహంగా కుటుంబ సభ్యులతో పండుగ జరుపుకున్న గ్రామస్తులు సాయంత్రం వేళ దసరా ఉత్సవాలు జరిగే ప్రదేశానికి గ్రామ ప్రజలందరు చేరుకుని ఉత్సాహంగా పండుగ జరుపుకున్నారు.ఒక్కరికీ ఒక్కరూ జమ్మి పెట్టుకొని ఆశీర్వాదాలు తీసుకొన్నారు.అలాగే ఆదివారం నాడు గ్రామాలలో సందడి నెలకొన్నది.

## కేంద్ర మాజీ మంత్రి,కార్పొరేటర్ కు దసరా శుభాకాంక్షలు తెలిపిన సలావుద్దీన్,



**ధారూర్ అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని నాగసముందర్ గ్రామానికి చెందిన మహమ్మద్ సలావుద్దీన్ రాజకీయం లో అంచ అంచలుగా ఎదిగి ప్రస్తుతం హైదరాబాద్ లోని ఫాతేనగర్ మైనారిటీ అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. దసరా సందర్భంగా ఆదివారం నాడు హైదరాబాద్ లో కేంద్ర మాజీ మంత్రి ప్రభుత్వ ముఖ్య సలహాదారు వేణుగోపాలచారి అలాగే ఫాతేనగర్ కార్పొరేటర్ సతీష్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు.

## వైభవంగా దుర్గామాత శోభయాత్ర

* పాల్గొన్న పురపాలక చైర్మన్ ముకుంద అశోక్ కుమార్



**పరిగి, అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి):** పరిగి పట్టణ కేంద్రంలోని బహార్ పేట్ హనుమాన్ మందిర్ లో కొలువుదీరిన దుర్గామాత శోభయాత్ర ను ఆదివారం హిందూ ఉత్సవ కమిటీ, పురపాలక చైర్మన్ అశోక్ కుమార్, వేద పండితులు సిద్ధాంతి పార్థసారధి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిది రోజుల పాటు పూజలందుకున్న దుర్గాదేవిని భక్తులు సంప్రదాయంగా గంగా ఒడికి సాగనంపారు. ఈ కార్యక్రమంలో బాబయ్య, నర్సింలు, బాలస్వామి, ఆంజనేయులు, మల్లేశం, శ్రీశైలం, పుర ప్రముఖులు, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా పారువేట ఉత్సవం

**కోడంగల్ అక్టోబర్ 13 ప్రజా జ్యోతి న్యూస్ :** కొడంగల్ శ్రీ మహాలక్ష్మి వేంకటేశ్వర స్వామి ఆలయంలో దసరా ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆ దేవదేవుడు అశ్వవాహనంపై పురవీధుల గుండా పంచ పాండవులు ముందు నడవగా రాజు అవతారంలో ఆ దేవదేవుడు అశ్వవాహనంపై ఊరేగుతూ ఆలయానికి చెందిన పారువేట మండపం వరక వేంచేశారు. అనంతరం ఆలయ ధర్మకర్తలు మరియు పంచ పాండవుల వేషధనలో ఉన్న వారితో కలిసి జమ్మి చెట్టుకు పూజలు నిర్వహించారు అనంతరం ఆ దేవదేవుడు వెంకటేశ్వర స్వామి ప్రజలకు భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ ధర్మకర్తలు. పుర ప్రముఖులు, పురజనులు తదితరులు పాల్గొన్నారు.



# విజయదశమి అందరికీ శుభాలను చేకూర్చాలి

**యాలాల్ అక్టోబర్ 13 ప్రజా జ్యోతి:**
**శ్లో|| శమీ శమయతే పాపం శమీశత్రు నివారిణీ |**
**అర్జునస్య ధనుర్ధారీ రామస్య ప్రియదర్శినీ ||**

యాలాల మండల కేంద్రంలో శనివారం మాజీ ఎంపీపీ బాలేశ్వర గుప్తా, మాజీ జెడ్పీటిసి సిద్రాల శ్రీనివాస్ లు శమీ వృక్షానికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు . అనంతరం వారు మాట్లాడుతూ... దేవదానవులు పాల సముద్రమును మథించినప్పుడు అమృతం జనించిన శుభ ముహూర్త దినం ఈ విజయ దశమి రోజే అని తెలియచేయబడ్డిందన్నారు. . శ్రవణా నక్షత్రంతో కలిసిన ఆశ్వయుజ దశమికి విజయఅనే సంకేతమున్నదన్నారు .అందుకనే దీనికి విజయ దశమి అను పేరు వచ్చినదన్నారు. ఏ పనైనా తిథి ,వారము తారా బలము , గ్రహాబలము ముహూర్తము మున్నగునవి విచారించకుండా, విజయదశమి నాడు చేపట్టినచో ఆ కార్యమున విజయము తథ్యమని అన్నారు.చతుర్వర్గ చింతామణి అనే ఉద్గ్రంథము ఆశ్వయుజ శుక్లదశమి నాటినక్షత్రోదయ వేలనే విజయం అని తెలిపి యున్నదని అన్నారు. ఈ పవిత్ర స్సమయము స్సకలవాంచితార్థ సాధకమైనదని గురు వాక్యము .శ్రీ రాముడు ఈ విజయదశమి రోజున ఈ అపరాజితా దేవిని పూజించి రావణుని సంహరించి, విజయము పొందినాడన్నారు . అదేంటంటే, శ్రీరాముడు రావణాసురుని పది



తలలనూ చూసి భీతిల్లి, నిద్రించిన శక్తిని (దేవిని) పూజించగా, ఆమె మేల్కొని శ్రీరాముని పూజలందుకొని, శ్రీరామునికి విజయాన్ని కల్గజేసిందన్నారు. శ్రీరాముడు శక్తిని మేల్కొల్పిన సమయము ఆశ్వయుజ శుక్లపాడ్యమి. నాటినుంచి పదోరోజు శ్రీరాముడు సంపూర్ణ విజయాన్ని పొంది పుష్పకమెక్కి అయోధ్యకు బయలుదేరాడన్నారు. అలా బయల్దేరేముందు శమీ వృక్షాన్ని పూజించాడన్నారు. అందువల్లనే నవరాత్రి ఉత్సవాలను జరిపి, విజయదశమినాడు అందరూ శమీపూజ చేయడం అనేది ఆనవాయితీగా వస్తోందన్నారు.
''శమీ శమయతే పాపం శమీ శత్రు వినాశనీ,
అర్జునస్య ధనుర్ధారీ రామస్య ప్రియవాదినీ.
శమీ శమయతే పాపం శమీలోహిత కంటకా,
ధారిణ్యర్జున బాణానాం రామస్య ప్రియవాదినీ.
కరిష్యమాణ యాత్రాయాం యథాకాలం సుఖంమయా,
తత్ర నిర్విఘ్న కర్త్రీత్వం భవ శ్రీరామపూజితే.
తెలంగాణాలో ఈ పూజ అనంతరం పాలపిట్ట దర్శనం కోసం వేచివుంటారన్నారు. దానిని చూసిన తరువాతే ఇండ్లకు తిరిగి వస్తారన్నారు. వచ్చేటప్పుడు తమ వెంట జమ్మి ఆకును తెస్తారన్నారు. చిన్న వాళ్లు పెద్దల చేతులలో జమ్మి ఆకును 'బంగారం అని చెప్పి పెట్టి, వారి దీవెనలందుకోవడం ఆచారంగా పాటిస్తారన్నారు. బంగారం లక్ష్మిదేవికి ప్రతీక. ప్రధానంగా జమ్మి, ఆరె ఆకులను పరస్పరం పంచుకొని, కౌగిలించుకోవడం ఒక ఆత్మీయ స్పర్షగా ఈ పండగ సందర్భంగా కొనసాగుతున్న ఆచారం. దీనిని జాతి, కుల, మత, లింగ వివక్షలకు అతీతంగా మనసుల్ని, హృదయాల్ని కలిపే సామాజికఐక్యతారాగానికిసామాజిక ఐక్య తారాగానికి ప్రతీకగా భావిస్తారన్నారు.

# అంధకారంలో దసరా సంబరాలు



- కరెంటు ఎప్పుడు పోతుందో ఎప్పుడు వస్తాదో తెలియని పరిస్థితి,
- మండలంలో పవర్ సబ్ స్టేషన్ ల పని తీరే వేరు,
- అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా మారని తీరు.
- పండుగ వేళ నీళ్ళు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డ ప్రజలు.

**ధారూర్ అక్టోబర్ 13(ప్రజా జ్యోతి):** మండలంలో ఉన్న పవర్ సబ్ స్టేషన్ ల పని తీరే వేరు.ఒక్కసారి పవర్ పోతే మళ్లీ తిరిగి వస్తది అనే గ్యారెంటీ లేదు.శనివారం నాడు సాయంత్రం ఇంచుమించు 6 గంటలకు పోయిన కరెంటు ఆదివారం ఉదయం వరకు రాకపోవడంతో పండుగ వేళ ప్రజలకు వాటర్ లేక,ఒక సైడు మిషన్ భగీరథ వాటర్ కూడా సరిగా రాక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న పరిస్థితి గ్రామ పంచాయతీలలో నెలకొంది.మండలంలో పలు గ్రామాలకు పండుగ పూట ఒక్కసారి పవర్ పోయింది. అంటే తిరిగి వస్తదని గ్యారంటీ లేదని గ్రామ ప్రజలు అంటున్నారు.గ్రామలలో మిషన్ భగీరథ నీళ్ళు ఉదయం సాయంత్రం రావాల్సిందిగా ఉంటే కేవలం ఉదయం కొద్దిసేపు నీళ్ళు వదులుతూ చేతులు దులుపుకుంటున్న పరిస్థితి గ్రామాలలో నెలకొంది.
ఎన్నిసార్లు సంబంధిత అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని నిర్లక్ష్య సమాధానాలు చెప్తున్నారని ప్రజలు వాపోతున్నారు.దసరా పండుగ సంబురాలను అంధకారంలో జరుపుకొనే పరిస్థితులు ఏర్పడ్డాయి.
ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# నేవీ రాడర్ ప్రాజెక్టు ఏర్పాటుపై ప్రజలలో ఉన్న అనుమానాలు

* కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రాజెక్టు డైరెక్టర్ నివృత్తి చేయాలి
* ముకుంద నాగేశ్వర్ టీజేఏసీ-చైర్మన్, వికారాబాద్ జిల్లా



**పరిగి, అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి):** కేంద్ర రక్షణ వ్యవస్థలో భాగంగా కేంద్ర ప్రభుత్వం పరిగి నియోజకవర్గంలోని దామగుండంలో ఏర్పాటు చేస్తున్న నేవీ రాడార్ సిగ్నల్ ట్రాన్స్మిషన్ వ్యవస్థ వల్ల పరిగి నియోజకవర్గ ప్రజలలో అటవీ, రేడియేషన్, ఔషదమొక్కలు, మూసీ వంటి నదులకు నష్టం వాటిల్లుతుందన్న అంశాలపై ఉన్న అనుమానాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తోపాటు ప్రాజెక్టు డైరెక్టర్ పై ఉన్నదని వికారాబాద్ జిల్లా టీజేఏసీ-చైర్మన్ ముకుంద నాగేశ్వర్ ఒక పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. నేవీ రాడార్ ఏర్పాటు పై బాధ్యతాయుతంగా వ్యవహరించి ప్రజల అనుమానాలను నివృత్తి చేయాల్సిందిగా కోరారు.నేవీ రాడార్ సిగ్నల్ ట్రాన్స్మిషన్ వ్యవస్థలో ఉపయోగించే వెరీ లో ఫ్రీక్వెన్సీ రేడియేషన్ VLFR వల్ల ఎటువంటి దుష్ప్రభావాలు ఉండవు అంటున్నారు, కానీ 1990 లో తమిళనాడులోని తిరునల్ వెల్లిలో ఏర్పాటు చేసిన నేవీ రాడర్ స్టేషన్ చుట్టుపక్కల 50 కిలోమీటర్ల ప్రాంతంలో పర్యావరణ పరిస్థితులు, ప్రజల ఆరోగ్య పరిస్థితులు, ఉత్పరివర్తనాలు లాంటి మార్పులపై చేసిన అధ్యనాలు వాటి పరిశోధన రిపోర్టులలో ప్రజలకు రేడియేషన్ వల్ల ఎటువంటి నష్టం కలగదు అన్న 30 సంవత్సరాల పరిశోధన వివరాలు ఏమైనా ఉంటే ప్రజల ముందు ఉంచి ప్రజల అనుమానాలను నివృత్తి చేయాల్సిందిగా కోరారు.
3000 ఎకరాలలో సుమారుగా ఉన్న 12 లక్షల మొక్కలు తొలగిస్తారు అన్న అనుమానాలు ప్రజల్లో ఉన్నాయి కావున 13 మాస్టులు, టౌన్షిప్ ఏర్పాటు చేయడానికి కావాల్సిన స్థలంలో ఎన్ని మొక్కలు తొలగిస్తున్నారు, మిగిలిన స్థలంలో ఎన్ని మొక్కలు ఉంటున్నాయి, పర్యావరణ సమతుల్యం దెబ్బతినకుండా తొలగించిన మొక్కల స్థానంలో ఎన్ని కొత్త మొక్కలు ఎంత స్థలంలో అడవిని అభివృద్ధి చేస్తారో అన్న విషయాలను ప్రజల ముందు ఉంచాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉన్నది తెలిపారు.
నేవీ రాడార్ ఏర్పాటు స్థలంలో సుమారుగా 500 రకాల ఔషధ మొక్కలు ఈప్రాంతంలో ఉన్నాయని, అందులో కేవలం ఈ ప్రాంతంలోనే పెరిగే ఆరుదయినా మొక్కల రకాలు ఎన్ని ఉన్నాయి? ఈ మొక్కలను ఔషదరంగంలో ఎక్కడైనా వాడుతున్నారా? అటువంటి మొక్కలు ఉన్నట్లయితే వాటిని ఏ విధంగా సంరక్షిస్తారు ఇతర ప్రాంతంలో ఎక్కడ అభివృద్ధి చేస్తారో అన్న అంశాలను ప్రజల ముందు ఉంచాల్సిందిగా తెలిపారు.ఈ ప్రాజెక్టు ఏర్పాటు వల్ల ఈ ప్రాంతంలో పుట్టే నదులు అంతర్ధానం అవుతాయని, ఇది ఎంతవరకు వాస్తవం ఇది వాస్తవం అయితే నదుల సంరక్షణ విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రజలకు వివరించాలన అన్నారు.
నేవీ రాడార్ ప్రాజెక్టు వల్ల ప్రజలకు ఎటువంటి నష్టం జరగదు అనుకుంటే అభివృద్ధిలో నిర్లక్ష్యానికి గురై వెనుకబడియున్న ఈ ప్రాంతంలో సుమారుగా 3000 ఎకరాల భూమిని కేంద్ర రక్షణ వ్యవస్థకు వినియోగించుకుంటున్న సందర్భంలో ఈ ప్రాంతం యొక్క అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అత్యధిక నిధులు కేటాయించాల్సిందిగా కోరారు.ఈ ప్రాంత ప్రజల విద్య, వైద్యం, ఉపాధి మరియు మౌలిక వసతుల కల్పన కోసం 3000 కోట్ల రూపాయలను కేటాయించి ప్రాజెక్టు పూర్తయ్యే లోపు నిధులను వినియోగించి ఈ ప్రాంత ప్రజల అభివృద్ధికి సహకరించాల్సిందిగా, అదేవిధంగా పరిగి నియోజకవర్గంలో సుమారు మూడు వందల ఎకరాల్లో విద్య, వైద్య వసతులను ఈప్రాంత ప్రజలకే కల్పించడమే కాకుండా ప్రాజెక్టు వల్ల ప్రజల ఆరోగ్యంపై ఏమైనా అనర్థాలు జరిగే అవకాశం ఉంటే వాటిని శోధించడానికి ఒక పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేయాల నివికారాబాద్ జిల్లా టీ-జేఏసీ చైర్మన్ ముకుంద నాగేశ్వర్ కోరుతున్నట్లు తెలిపారు.

# అనారోగ్య బాధితుల శ్రేయస్సే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

* కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్
* ఎమ్మెల్యే చొరవతో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు
* లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత



**యాచారం, అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి):** అనారోగ్య బాధితులంతా ఆరోగ్యంతో ఉండాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ అన్నారు. ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి చొరవతో లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆదివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు మస్కు నరసింహ ఆధ్వర్యంలో మేడిపల్లి గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారులకు అందజేశారు. శ్రీనివాస్ మాట్లాడుతూ.. పేద ప్రజలకు, అనారోగ్య విషయంలో కార్పొరేట్ వైద్యం అందించాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నిరుపేదలకు ఆర్థిక భరోసాను కల్పిస్తోందని అన్నారు. పేద ప్రజలంతా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు జంగారెడ్డి, జిల్లా కార్యదర్శి ముచ్చర్ల సంపత్, మాజీ సర్పంచ్ బాలరాజ్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు బాలరాజు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కానమోని నరేందర్ యువజన నాయకులు కందుకూరి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డికి జన్మదిన శుభాకాంక్షల వెల్లువ

*శుభాకాంక్షలు తెలిపిన మాజీ వైస్ ఎంపీపీ గజ్జి రామకృష్ణ యాదవ్



**యాచారం, అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి):** విజయదశమి దసరా పండుగ రోజున తన పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి పుట్టినరోజును పురస్కరించుకొని శనివారం తొర్రూరులోనీ క్యాంప్ కార్యాలయంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మండల మాజీ వైస్ ఎంపీపీ గజ్జి రామకృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. రామకృష్ణ యాదవ్ మాట్లాడుతూ. నియోజకవర్గ ప్రజలందరికీ అందుబాటులో ఉంటూనే అభివృద్ధికి పెద్దపీట వేస్తున్న ఎమ్మెల్యే భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవుల్ని అధిరోహించి ఉన్నత పదవుల ద్వారా ప్రజలకు మరిన్ని సేవల్ని అందిస్తూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని వారంతా ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ కాశమల్ల యాదయ్య, బాసాని బుచ్చిరెడ్డి, రెడ్డి సుదీర్ రెడ్డి, గిరమోని రవీందర్, గౌర వెంకటేష్ తదితరులు ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

# అమ్మవారికి అలంకరించిన చీరలు వేలం పాట

## దక్కించుకున్న మున్సిపల్ చైర్మన్ ఆర్ జగదీశ్వర్ రెడ్డి

**కొడంగల్ అక్టోబర్ 13 ప్రజా జ్యోతి న్యూస్ :** కొడంగల్ మున్సిపాలిటీ కేంద్రంలో జరిగిన దుర్గా మాత నవరాత్రుల సందర్భంగా 9 రోజుల పాటు నిర్వహించినటువంటి పూజా కార్యక్రమాలు చాలా దిగ్విజయంగా ముగిసాయి.
అందులో భాగంగా అమ్మవారికి 9 రోజుల పాటు ప్రతి రోజు ఒక చీర తో వస్త్ర అలంకారణ జరిగింది.అమ్మ వారు ధరించిన అటువంటి ధర్మవరం చీరలను విజయదశమి పండుగ రోజు వేలం పాట నిర్వహించారు.అందులో 8వ రోజు మరియు 10వ రోజు అమ్మవారి కి అలంకరించిన చీరలను వస్త్రాలను రెండు రెండింటిని కలిపి కొడంగల్ మున్సిపల్ చైర్మన్ R. జగదీశ్వర్ రెడ్డి వేలం పాటలో అత్యధికం గా 50,001/- (యాభై వేయిల రూపాయలకు) దక్కించుకున్నారు. అలాగే 5వ రోజు అలంకరించిన మహాచండి దేవి యొక్క చీర ను 13501/- రూపాయలకు అచుకట్ల శ్రీకాంత్ , 4వ రోజు లలిత త్రిపుర సుందరి దేవి చీరను సందేశ్ 9,999/- రూపాయలకు దక్కించుకోవడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో సనాతన ధర్మ పరిరక్షణ సమితి అధ్యక్షులు కోత్రికే లక్ష్మీ నారాయణ గుప్తా ,మరియు కమిటీ సభ్యులు, తదితరులతోపాటు మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.




# పద్మశ్రీ మొగులయ్య భూమిలో గోడలను కూల్చివేసిన దుండగులు

**అబ్దుల్లాపూర్ మెట్ అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి)** భీమ్లా నాయక్ తెలుగు సినిమా ద్వారా వెండితెరకు పరిచయమై తన కళతో గుర్తింపు పొందిన దర్శనం(కిన్నెర) మొగులయ్య ను కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అందించి గౌరవించింది,ఈ క్రమంలో ఆయన కలను గుర్తించిన తెలంగాణ ప్రభుత్వం మూడు సంవత్సరాల క్రితం రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ మండలం బాగ్ హయత్ నగర్ లోని సర్వేనెంబర్ 159 లో 600 గజాల స్థలాన్ని కేటాయించడం జరిగింది.తెలంగాణ ప్రభుత్వం తనకు కేటాయించిన భూమికి హద్దులను ఏర్పాటు చేసుకునే క్రమంలో తన ప్లాట్ చుట్టూ ఫ్రీ కాస్ట్ గోడను నిర్మించుకున్నారు దర్శనం మొగులయ్య.తనకు కేటాయించిన స్థలాన్ని హయత్ నగర్ కు వచ్చి అప్పుడప్పుడు చూసి వెళ్లేవారు దర్శనం మొగులయ్య.ఈ క్రమంలో ఈనెల 11న ఉదయం 8 గంటలకు తన ప్లాట్ వద్దకు వచ్చి చూడగా ఫ్రీ కాస్ట్ గోడను గుర్తు తెలియని వ్యక్తులు కూలగొట్టినట్లుగా గుర్తించాడు. వెంటనే ఆయన హయత్ నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి. నాగరాజుగౌడ్ తెలిపారు. ఈ విషయంపై రాచకొండ సిపి సుధీర్ బాబు దర్శనం మొగులయ్యతో ఫోన్ లో స్వయంగా మాట్లాడి గుర్తుతెలియని దుండగులు కూల్చివేసిన గోడను తిరిగి నిర్మించుకునేందుకు రాచకొండ సిపి తోడ్పాటు అందించడంతో మొగులయ్య తిరిగి గోడను నిర్మించుకోవడం జరిగిందని, దర్శనం మొగులయ్య ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్ తెలిపారు.



## కంపెనీ స్థాయి క్రీడలు ఘనంగా నిర్వహించాలి

ఇల్లందు, అక్టోబర్ 12, ప్రజాజ్యోతి: సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక వైసిఓఎ క్లబ్, సింగరేణి స్కూల్ గ్రౌండ్ లలో ఈ నెల 15, 16



తేదీలలో కంపెనీ స్థాయి బాస్కెట్ బాల్, లాన్ టెన్నిస్ క్రీడా పోటీలను ఘనంగా నిర్వహించాలని ఏరియా జియం జాన్ ఆనంద్ తెలిపారు. ఆదివారం స్థానిక జియం విలేకరులతో మాట్లడుతూ సింగరేణి వ్యాప్తంగా (6) రీజియన్ లెవల్ లో ఎంపికైన క్రీడాకారులు ఇల్లందు ఏరియాలో జరిగే కంపెనీ స్థాయి పోటిలలో పాల్గొంటారన్నారు. ఈ క్రీడలలో గెలుపొందిన క్రీడాకారులు కోల్ ఇండియా లెవెల్ కు సెలెక్ట్ అవుతారని తెలిపారు. ఇతర ఏరియా నుండి వచ్చే క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని పర్సనల్, సివిల్, వర్క్ షాప్ ఇతర విభాగాల అధికారులకు సూచించారు.

## ఎలక్ట్రికల్ షాప్ ప్రారంభిస్తున్న ఎస్సై గంజి స్వప్న

### యువత అన్ని రంగాల్లో ముందుండాలి: ఎస్సై గంజి స్వప్న

చంద్రుగొండ, అక్టోబర్ 13, ప్రజా జ్యోతి: యువత అన్ని రంగాల్లో ముందుండాలని అంది వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై గంజి స్వప్న యువతకు సూచించారు. దసరా పండుగ నాడు చంద్రుగొండ లోని నాగచారి కాంప్లెక్స్ నందు ఉష్రశ్రీ ఎలక్ట్రికల్స్



అండ్ సానిటరీ సేల్స్ అండ్ సర్వీస్ షాపును ప్రారంభించి మాట్లాడారు. యువత చదువుతోపాటు తమకు ఇష్టం ఉన్న వృత్తులలో నైపుణ్యాన్ని పెంపొందించుకోవడం ద్వారా తమ కాళ్లపై నిలబడటానికి ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వారాధి సత్యనారాయణ, భూపతి రమేష్ ,సురా వెంకటేశ్వర్లు, గాదే లింగయ్య, బాబురావు, మెకానిక్ చారి ,వేములకోటి, చంద్రుగొండ మండల ప్రైవేట్ ఎలక్ట్రిషన్ యూనియన్ అధ్యక్షుడు షేక్ ఆసిఫ్ ,ట్రెజరర్ షేక్ నజీర్, గౌరవ అధ్యక్షుడు కాకటి లక్ష్మణ్, గౌరవ సలహాదారుడు ఎంపీ రెహమాన్, యూనియన్ సభ్యులు హబీబ్ మస్తాన్, చాపలమడుగు సతీష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యమాల్లో పాల్గొన్న నాగా సీతారాములు, నూకల రంగారావు

పాల్వంచ, అక్టోబర్ 13, ప్రజాజ్యోతి : దేవి శరన్నవరాత్రుల సందర్భంగా పట్టణ కాంగ్రెస్ నాయకులు బట్టు మురళీ నాయక్ ఆహ్వానం మేరకు కరకవాగు పెద్దమ్మ ఆలయంలో గల మహిషాసురమర్దని





అలంకారంలో ఉన్న అమ్మవారిని శనివారం టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు దర్శించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. వారి వెంట జిల్లా మైనారిటీ సెల్ ఉపాధ్యక్షలు కరీం పాషా, మండల కాంగ్రెస్ నాయకులు వీరమల్ల గణేష్, సుమన్ నాయక్, కాంగ్రెస్ సోషల్ మీడియా కోర్డినేటర్ షేక్ షఫీ, కేటీపీఎస్ డివిజనల్ ఇంజనీర్ మంగీలాల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## గాలి దుమారానికి దెబ్బతిన్న పత్తి చేలు

చంద్రుగొండ ,అక్టోబర్ 13, ప్రజా జ్యోతి: చంద్రుగొండ మండలంలో శనివారం సాయంత్రం భారీ వర్షంతో పాటు గాలి దుమారం రావడంతో మండల పరిధిలోని సుమారు 5 వేల ఎకరాల్లో పత్తి చేలు దెబ్బతిన్నాయి. తీతకు సిద్ధంగా ఉన్న పత్తి నెల పై పడటంతో పాటు తడిచిపోవడంతో మండల పరిధిలో సుమారు ఒక కోటి రూపాయల వరకు నష్టం జరిగిందని రైతులు తెలుపుతున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు సర్వే చేసి తమను ఆదుకోవాలని కోరుతున్నారు.



# ఇందిరమ్మ ప్రభుత్వంలో.... రైతే రాజు

**పవర్ అంశంలో దేశానికే తెలంగాణ ఆదర్శం అవుతుంది**

**రానున్న రోజుల్లో 20వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి సామర్థ్యం పెంపుకు కృషి చేస్తాం**

**10ఏళ్ల పాటు ఏమి చేయలేని వాళ్లు ఇప్పుడు ప్రజా ప్రభుత్వం పై విమర్శలు చేయడం విడ్డూరం**

**ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి ...మల్లు భట్టి విక్రమార్క**

**గతంలో ఆయిల్ ఫెడ్ ఫ్యాక్టరీ అమ్మటానికి చూస్తే అడ్డుపడ్డ**

**నేడు రాష్టంలోని అన్ని జిల్లాల్లో ఆయిల్ ఫామ్ సాగు విస్తరణ జరుగుతుంది**

**ఎంత కష్టమైనా రైతును ఆర్థికంగా నిలబెట్టేందుకు ఈ ప్రభుత్వం పనిచేస్తుంది**

**ఆయిల్ ఫామ్ ట రూ.20 వేలకు పైగా ధర వచ్చేలా కృషి చేద్దాం.... వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**ప్రజా ప్రభుత్వంలో వ్యవసాయానికి అత్యధిక ప్రాధాన్యత**

**రైతులు లాభసాటి పంటలపై దృష్టి సారించాలి**

**2.5 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసే పవర్ ప్లాంట్ ప్రారంభించుకోవడం శుభ పరిణామం...**

**రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

అశ్వారావుపేట, అక్టోబర్ 13, ప్రజాజ్యోతి: తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం ఉందని ఈ ప్రభుత్వంలో రైతే రాజని రైతు ఆర్థికంగా నిలబడేందుకు అన్ని విధాల అండగా ఉంటామని, వ్యవసాయానికి రూ.73 వేల కోట్లు కేటాయించిన ఘనత ఈ ప్రభుత్వాన్ని దేనిని ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక ,ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం అశ్వారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీలో రూ.36.5 కోట్లతో నిర్మించిన 2.5 మెగావాట్ల పవర్ ప్లాంట్ ను



స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, పలువురు ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్ తదితర ఉన్నతాధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులతో నిర్వహించిన సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ పవర్ అంశంలో దేశానికే తెలంగాణ ఆదర్శంగా నిలవనుందని, రానున్న రోజుల్లో 20వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రైతులకు అండగా నిలబడేందుకు వ్యవసాయానికి రూ.73 వేల కోట్లు కేటాయించినట్లు తెలిపారు. 15 రోజుల్లోనే రైతులకు రూ.18 వేల కోట్ల రూపాయలు రుణాలు మాఫీ చేసి చరిత్ర సృష్టించామని, కొన్ని సాంకేతిక కారణాల వలన బ్యాంకు ఖాతాలు, ఆధార్ కార్డుల తప్పులుతో కొంతమంది రైతులకు రుణమాఫీ ఆలస్యం అవుతుందని వాటిని సరిచేసి త్వరలోనే ప్రతి ఒక్కరికి రుణమాఫీ అందిస్తామన్నారు. పదేళ్లపాటు రైతులను అన్ని విధాలుగా మోసం చేసిన బిఆర్ఎస్ పార్టీ నేడు మేము వారికి అండగా నిలబడుతుంటే మాపైన దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. అశ్వారావుపేట నియోజకవర్గం లో రెండు గ్రామాలను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని సోలార్ ప్రాజెక్టును ప్రారంభిస్తామన్నారు. రైతు గౌరవంగా నిలబడేందుకు అవసరమైన ప్రతి చర్యను ఈ ప్రభుత్వం తీసుకుంటుందన్నారు.. తెలంగాణ రాష్ట్రంలో రైతు ప్రభుత్వం నడుస్తుందని ఈ ప్రభుత్వంలో వ్యవసాయానికి అత్యధిక ప్రాధాన్యత ఉంటుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రైతులకు ఇచ్చిన మాట కోసం వారిని ఆర్థికంగా నిలబెట్టేందుకు ఎంత కష్టమైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని ఈ ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. గతంలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ అమ్మటానికి కొన్ని శక్తులు చూసాయని అప్పుడు నేనే అడ్డుపడ్డానన్నారు. రాహుల్ గాంధీ సహకారంతో రానున్న రోజుల్లో ఆయిల్ ఫామ్ టన్నుకు రూ.20 వేలు ధర వచ్చేలా కృషి చేస్తామని, అందుకు కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ మినహా ప్రతి జిల్లాలోనూ ఆయిల్ ఫామ్ పంటను సాగు చేసేందుకు, నేలలు అనుకూలంగా ఉన్నాయని సాగు విస్తారనే లక్ష్యంగా పనిచేస్తున్నమన్నారు. అశ్వారావుపేట నియోజకవర్గం లో నర్సరీలు అత్యధికంగా ఉన్నాయని అన్ని రకాల మొక్కలు ఈ నర్సరీలో సిద్ధమవుతున్నయని, నర్సరీలకు ఉచిత విద్యుత్ విచ్చే అంశాన్ని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పరిశీలించాలన్నారు. జిల్లాలో అత్యధికంగా గిరిజన ప్రాంతం కావడం వల్ల వారికి భూమి హక్కు పత్రాల విషయంలో కొన్ని సమస్యలున్నాయని, వారికి కూడా పామాయిల్ మొక్కలు ఇచ్చేలా రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చర్యలు తీసుకోవాలన్నారు. రైతులు లాభసాటి పంటలపై దృష్టి సారించాలని అప్పుడే ఆర్థికంగా నిలబడేందుకు అవకాశం ఉంటుందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. తెలంగాణ



రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో నడుస్తున్న ప్రజా ప్రభుత్వంలో ప్రతి రైతుకు ఆర్థిక భరోసా కలుగుతుందన్నారు. ఈ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని బడుగు బలహీన వర్గాలకు అండగా ఉండే చేతల ప్రభుత్వమన్నారు. దసరా పండుగ శుభదినాన అశ్వారావుపేటలో 2.5 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసే పవర్ ప్లాంట్ ప్రారంభించడం శుభ పరిణామమన్నారు. ఈ ప్రభుత్వం ప్రతి పైసా ప్రజల కోసమే ఖర్చు చేస్తూ వారికి అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బలరామ్ నాయక్, సింగరేణి సిఎండి బలరామ్, కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్, సత్తుపల్లి, వైరా,కొత్తగూడెం ఎమ్మెల్యేలు డాక్టర్ మట్టా నాగమణి, రాందాస్ నాయక్, కూనంనేని సాంబశివరావు, ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ ఐడిసి కార్పొరేషన్ చైర్మన్ రాయల్ నాగేశ్వరావు ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, వ్యవసాయ శాఖ కార్యదర్శి ఎం రఘునందన్ రావు, ఆయిల్ ఫెడ్ జిఎం టి. సుధాకర్ రెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు, పలు యూనివర్సిటీలు, తదితరులు పాల్గొన్నారు.

## పామాయిల్ రైతులకు కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర కల్పించాలి

### – అశ్వారావుపేటలో జరిగిన పామాయిల్ రైతుల సదస్సులో పాల్గొన్న కొత్వాల

పాల్వంచ, అక్టోబర్ 13, ప్రజాజ్యోతి : పామాయిల్ కు కేంద్ర ప్రభుత్వం తక్షణం మద్దతు ధర కల్పించాలని రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్



కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. అశ్వారావుపేటలో శనివారం జరిగిన పామాయిల్ రైతుల సదస్సులో మంత్రులు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన శాసనసభ్యులు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, అధికారులతో పాటు కొత్వాల పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్వాల ను అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సన్మానించారు. కొత్వాల మాట్లాడుతూ.. అశ్వారావుపేట కేంద్రంగా ఉమ్మడి ఖమ్మం



జిల్లాలోనే పామాయిల్ పండించే రైతులు ఎక్కువగా వున్నారని, వారికి కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర పెంచి, వారిని ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండే హన్మంతరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు వై వెంకటేశ్వర్లు, చౌగాని పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## విజయదశమి పర్వదినం రైతు సోదరుల, ప్రజల జీవితాల్లో సంతోషాన్ని నింపుతుంది

### – రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల

పాల్వంచ, అక్టోబర్ 13, ప్రజాజ్యోతి : విజయదశమి, దసరా పర్వదినం తెలంగాణ రాష్ట్ర ప్రజల, రైతు సోదరుల జీవితాల్లో సంతోషాన్ని నింపుతుందని రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు



అన్నారు. దసరా సందర్భంగా శనివారం కొత్వాల పాల్వంచ మండలం పరిధిలోని జగన్నాధపురం పెద్దమ్మతల్లి కి, సూరారం నర్సమ్మతల్లి కి, పాత పాల్వంచలోని మైసమ్మతల్లి దేవాలయాల్లో పూజలు జరిపారు. ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ.. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. గత 9 రోజులుగా దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు జరుపుకొని, దసరా పండుగ రోజు ప్రజలందరూ తమ కుటుంబసభ్యులతో ఆనందంగా,



ప్రశాంతంగా గడపాలని అమ్మవారిని వేడుకున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు వై వెంకటేశ్వర్లు, సందుపట్ల శ్రీనివాసరెడ్డి, బానోత్ బాలాజీ, గంధం నర్సింహారావు, కామచారి, చౌగాని పాపారావు, జామ్లా, శంకర్, భావ్ సింగ్, జక్కుల, మసనం శరత్, వంగా రమేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్లో ఆయుధపూజ

చంద్రుగొండ ,అక్టోబర్ 13, ప్రజాజ్యోతి: చంద్రుగొండ పోలీస్ స్టేషన్లో ఎస్సై గంజి స్వప్న సిబ్బంది దసరా పండుగ నాడు ఆయుధపూజ ఘనంగా నిర్వహించారు. స్థానిక పూజారి సిద్ధాంతి వి వి ఆర్ కే మూర్తి ఆధ్వర్యంలో ఆయిల్ పూజా నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## అభివృద్ధికి ఏవరు అడ్డు కారు.. కానీ మూల్యం ఏవరు చెల్లించాలి..?

**- ధర్మల్ ప్లాంట్ వస్తేనే అభివృద్ధి అయినట్లా..!**

**- స్థానిక నేతలు స్పష్టం చేయాలి**

**- గ్రీన్ ఎర్త్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు రమేష్ రాథోడ్**

పాల్వంచ, అక్టోబర్ 13, ప్రజాజ్యోతి : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో నూతన ప్లాంట్ నెలకొల్పాలని సాధన కమిటీ ఆదివారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసింది. ఈ నేపథ్యంలో గ్రీన్ ఎర్త్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు రమేష్ రాథోడ్ స్పందించారు. 1966 నుండి ఓ అండ్ ఎం ప్లాంట్ నుండి వెలువడిన కాలుష్యంపై ఏ రోజయినా పట్టించు కున్నారా? 7వ దశ నిర్మాణానికి కేంద్రం 11షరతులతో కూడిన పర్యావరణ అనుమతులు కేంద్ర పర్యావరణ, మంత్రిత్వ శాఖ ఎన్విరామెంట్ క్లియరయెన్స్ ఇచ్చిన సంగతి కనీసం తెలుసా.? వాటి అమలు విస్మరించి నిర్లక్ష్యం చేస్తే నోరు కనీసం ఎందుకు మెదపలేదని ప్రశ్నించారు. చట్టాలు అమలు, నియమాలు పాటిస్తామని జన్కో యాజమాన్యం ఇచ్చిన హామీ మేరకు (



ఎగ్జిస్టింగ్ ) 7వ యూనిట్ ఇచ్చారు. ఒక్క ఎకరం కూడా బూడిద చెరువు కోసం తీసుకోం, రీసైకిల్ యూనిట్ పెట్టి వాయు, నీటి కాలుష్యం తగ్గిస్తామని యాజమాన్యం హామీ ఇచ్చి, అందులో ఒక్కటి కూడా అమలు చేయలేదని, వాటి అమలు కోసం ఏమైనా పోరాటం చేసారా అని ప్రశ్నించారు. ఏజన్సీ ప్రాంతంలో స్థానికులకు బూడిద ఉచితంగా ఇస్తామని, సి ఎస్ ఆర్ నిధులు, స్థానిక నిరుద్యోగులకు ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేసి, ఉపాధి కల్పిస్తామని చెప్పిన యాజమాన్య హామీ ఏమయ్యిందో వివరణ కోరాల్సిన అవసరం ఉండగా.. కేటీపీఎస్ కర్మాగారం ఉద్భవించి దశాబ్దాలు గడుస్తున్నా.. ఒక్కసారి కూడా మేధావులకు పాలకులకు పట్టలేదని..అయినా కానీ కొత్త యూనిట్ కావాలని ఆహ్వానం పలుకడం ఏ మేరకు సబబో ఇక్కడ నేతలు స్పష్టత ఇవ్వాలని కోరారు. ఈ ప్రాంతం ఏకో సెన్సిటివ్ జోన్ లో ఉందని, కాలుష్యం ఇక్కడ అధికం, ఎఫ్ జీ డీ ప్లాంట్ పక్కనే ప్రభుత్వ పాఠశాల పిల్లలు పెదలు చదువుతున్నారు. వాళ్ళ ఆరోగ్యం పట్లా కనీసం సోయి లేకుండా బాధ్యతలు విస్మరించి రోడ్డు కు అనుకోని ప్లాంట్ కడుతున్నారు. దానికి ఏవరు భాద్యత వహిస్తారని సూటిగా ప్రశ్నించారు. గిరిజన ప్రాంతం, బ్యానర్ పవర్ ప్లాంట్ పెట్టి, కార్పొరేషన్ అండ్ కొత్త ప్లాంట్ అంటే ఎలా సాధ్యమో విజ్ఞులు స్పష్టం చేయాలన్నారు. పాల్వంచ పట్టణంతో పాటు దత్తత గ్రామాలు అయినా పాండురంగా పురం, సూరారం, సోములగూడెం, కరకావాగు, పునుకుల, పుల్లాయిగూడెం, ప్రశాంత్ కాలనీతో పాటు చుట్టూ ఉన్నా సియం యస్ ర్ సర్వే ప్రకారం ఉన్నా ప్రభావిత ప్రాంతాల్లో హెల్త్ సర్వే జరగాలి, కేటీపీఎస్ వల్ల జరిగిన హెల్త్ డ్యామేజ్ కు భాద్యత వహించాలి, సీస్సార్ నిధులు ఈ ప్రాంతంలో వెచ్చించేలా చర్యలు చేపట్టాలి, నీటి, వాయు కాలుష్యం జరగకుండా చట్ట ప్రకారం నిర్వహణ జరిగేల చూడాలి, ఈ ప్రాంతంలో అభివృద్ధి కు అసలైన అర్థం చెప్పాలి, స్థానికులకు ఎంత మందికి ఉపాధి, ఉద్యోగ అవకాశం వచ్చిందో స్పష్టంగా చెప్పాలి, కేటీపీఎస్ తరుపున కొత్త యూనిట్ కావాలి అని వత్తాసు పలుకుతున్నవారు భాద్యత తీసుకుంటారా..లేక యాజమాన్యం పై పోరాటం చేస్తారా అని స్పష్టం చేయాలని రమేష్ రాథోడ్ పేర్కొన్నారు.

## కల్లోజి శ్రీనివాస్ కు మాతృవియోగం

ప్రజాప్రతినిధులు, జర్నలిస్టులు, ప్రముఖులు నివాళి..

కొత్తగూడెం, అక్టోబర్ 13, ప్రజా జ్యోతి : సీనియర్ జర్నలిస్ట్, టీయూడబ్ల్యూజే 143 యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కల్లోజి శ్రీనివాస్ కు మాతృ వియోగం



జరిగింది. శ్రీనివాస్ తల్లి కల్లోజి. జయమ్మ (80) కొద్ది రోజులుగా అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం రాత్రి కన్నుమూశారు. విషయం తెలుసుకున్న ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, జర్నలిస్టులు, శ్రీనివాస్ సన్నిహితులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వగ్రామం లక్ష్మీదేవిపల్లి మండలం , హేమచంద్రాపురం గ్రామంలోనివారి స్వగృహంలో జయమ్మ భౌతికకాయాన్ని సందర్శించారు. పార్థివదేహంపై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్, ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య, బిఆర్ఎస్ నాయకులు వనమా రాఘవ, నాయకులు కోనేరు సత్యనారాయణ (చిన్ని), నాగ సీతారాములు, షాబీర్ ఫాష, బిక్కసాని నాగేశ్వరరావు, తూము చౌదరి, గుండ్ల నరసయ్య, మండే హనుమంత రావు,ట్రాఫిక్ ఎస్ ఐ నరేష్, పలువురు ప్రముఖులు, జర్నలిస్ట్ లుభౌతికకాయాన్ని సందర్శించి, పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చిన డాక్టర్ల సంఘం

పశ్చిమ బెంగాల్‌లో ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజీలో రెండవ సంవత్సరం మహిళా ట్రైనీ డాక్టర్‌పై అత్యాచారం- హత్యకు వ్యతిరేకంగా జూనియర్ డాక్టర్లు గత 65 రోజులుగా నిరసనలు చేస్తున్నారు. వారికి మద్దతుగా నేటి (అక్టోబర్ 14) నుంచి ఎలక్టివ్ సర్వీసులను బహిష్కరించాలని ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా మెడికల్ అసోసియేషన్ ఆదివారం దేశవ్యాప్తంగా వైద్య సంఘాలు, రెసిడెంట్ డాక్టర్లను కోరింది. అయితే, ట్రైనీ డాక్టర్లకు సంఘీభావంగా ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌లోని దాదాపు 79 మంది సీనియర్ వైద్యులు, అధ్యాపకులు తమ పదవులకు రాజీనామా చేసినట్లు %ఖీూ×వీూ%




ప్రకటించింది. ఇక, నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్న వైద్యుల పట్ల పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా మెడికల్ అసోసియేషన్ ఆరోపించింది. మా సహోద్యోగులకు సంఘీభావంగా వైద్యులపై నానాటికీ పెరుగుతున్న హింసకు వ్యతిరేకంగా నేటి నుంచి అత్యవసర చికిత్సలు మినహా మిగతావి నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. అలాగే, పశ్చిమ బెంగాల్‌తో సహ దేశవ్యాప్తంగా ఉన్న ఆరోగ్య నిపుణులందరికి భద్రతను కల్పించాలని అఖిల భారత వైద్య సంఘాల సమాఖ్య (%ఖీూ×వీూ%) డిమాండ్ చేసింది. మరోవైపు, డాక్టర్ల నిరసనలో బీజేపీ కార్యకర్తలు, బెంగాల్ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని వెస్ట్ బెంగాల్ బీజేపీ చీఫ్ సుకాంత్ మజుందార్ కోరారు. ముఖ్యమంత్రిని కలిసిన సందర్భంగా వైద్యుల డిమాండ్లను నెరవేరుస్తామని మమతా బెనర్జీ ప్రభుత్వం హామీ ఇచ్చిందని.. కానీ ఇప్పుడు దానిని తుంగలో తొక్కిందని విమర్శించారు.

### బాబా సిద్ధిఖీ హత్యకేసులో మూడో నిందితుడు అరెస్ట్

అజిత్ వర్గం నాయకుడు బాబా సిద్ధిఖీ హత్య కేసులో ముంబై పోలీసులు మూడో అరెస్టు



చేశారు. లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ నాయకుడిని హత్య చేసినందుకు బాధ్యత వహిస్తూ పోస్ట్ చేసిన శుభం సోంకర్ సోదరుడు ప్రవీణ్‌ను ముంబై క్రైమ్ బ్రాంచ్ అరెస్టు చేసింది. పుణెకు చెందిన 28 ఏళ్ల ప్రవీణ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ మారణకాండలో ముగ్గురిలో ఇద్దరు షూటర్లకు ప్రవీణ్, అతని సోదరుడు సహకరించారని సమాచారం. ప్రవీణ్ సోదరుడు శుభం లోంకర్ కోసం గాలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. బాబా సిద్ధిఖీ హత్య కేసులో ఇప్పటి వరకు ముగ్గురిని అరెస్టు చేశారు. క్రైమ్ బ్రాంచ్ అధికారి ప్రకారం ప్రవీణ్, శుభం ఇద్దరు షూటర్లకు సహాయం చేసారు. మరోవైపు ఉత్తరప్రదేశ్‌కు చెందిన గుర్మైల్ బల్జీత్ సింగ్ (23) అనే మరో షూటర్‌ను పోలీసులు అరెస్టు చేశారు. శుభం లోంకర్ కోసం పోలీసులు పూణే వెళ్లారని, అయితే అక్కడ అతడు కనిపించలేదని ముంబై పోలీసు అధికారి ఒకరు తెలిపారు. ఆ తర్వాత ఈ నేరానికి పాల్పడ్డాడన్న ఆరోపణలతో అతని సోదరుడు ప్రవీణ్‌ని పోలీసులు అరెస్టు చేశారు. ఇప్పుడు ఈ హత్య కేసులో ఆరుగురు నిందితుల పేర్లు బయటకు వచ్చిన సంగతి తెలిసిందే. పోలీసులు ఇప్పటివరకు ధరమ్‌రాజ్ కశ్యప్, గుర్మైల్ సింగ్, ప్రవీణ్ లోంకర్ ముగ్గురిని అరెస్టు చేశారు. కాగా, మిగిలిన జాసిన్ అక్తర్, శివ ప్రసాద్ గౌతమ్, శిబు లోంకర్ ముగ్గురు పరారీలో ఉన్నారు.ఆదివారం మధ్యాహ్నం క్రైమ్ బ్రాంచ్ గుర్మైల్ సింగ్ (23), ధర్మరాజ్ రాజేష్ కశ్యప్ (19)లను కోర్టులో హాజరుపరిచారు. నిందితులకి 14 రోజుల రిమాండ్ ఇవ్వాలని పోలీసులు కోరగా, దానిని కోర్టు అంగీకరించింది. నిందితుడు గుర్మైల్‌ను కోర్టు 14 రోజుల కస్టడీకి పంపింది. కాగా, నిందితుడు ధరమ్‌రాజ్ కశ్యప్‌ను ఆసిఫికేషన్ పరీక్ష తర్వాత మళ్లీ హాజరు కావాలని కోరారు. ముంబైలోని బాంద్రా ప్రాంతంలోని ఖేర్ నగర్‌లో శనివారం రాత్రి ఎన్సీపీ (అజిత్ వర్గం) నాయకుడు బాబా సిద్ధిఖీపై ఆయన ఎమ్మెల్యే కుమారుడు జీషన్ సిద్ధిఖీ కార్యాలయం వెలుపల ముగ్గురు వ్యక్తులు కాల్పులు జరిపిన విషయం తెలిసిందే. సంఘటన తర్వాత, అతన్ని లీలావతి ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ వైద్యులు అతను చనిపోయినట్లు నిర్ధారించారు.

# సంక్షేమం అభివృద్ధిపైనే దృష్టి సారిస్తాం

మొదటిపేజీ తరువాయి..

రావడం ద్వారా బతకమ్మలతో, పాటు పూలు చెల్లి గ్రామ మహిళలు ఊర్లో ఊరేగింపుగా వచ్చి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి సొంత గ్రామమైన కొండారెడ్డిపల్లి గ్రామంలో ఓపెన్ టాప్ జీప్ లో పోలీసుల భారీ బలగాల బందోబస్తు ఆధ్వర్యంలో గ్రామంలో కలియ తిరుగుతూ గ్రామస్తులకు శ్రేయోభిలాషులకు స్నేహితులకు అభివాదం చేశారు. అనంతరం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు 50 కోట్ల రూపాయలు నిధులు వెచ్చించి ,నూతన భవనాలైన 45 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన పశు వైద్య శాఖ 58 లక్షలతో నిర్మించిన బీసీ కమిటీ హాల్, 55 లక్షల రూపాయలతో నిర్మించిన గ్రంథాలయం 72 లక్షలతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. తదనంతరం గ్రామంలో 18 కోట్ల రూపాయలతో వివిధ రకాల అభివృద్ధి పనులైన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, కమ్యూనిటీ భవనానికి అత్యాధునిక ప్రయాణ ప్రాంగణ

విజయదశమికి ప్రతి సంవత్సరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమ స్వగ్రామమైన కొండారెడ్డిపల్లికి రావడం ఆనవాయితీ కొనసాగుతుంది. ఇదిలా ఉండగా ఢిల్లీకి రాజైన తల్లికి కొడుకు అన్న చందస్తంగా.. జన్మనిచ్చిన ఊరి రుణం తీర్చుకునే విధంగా సీఎం హెూదాలో మొదటిసారి కొండారెడ్డిపల్లి గ్రామంలో పర్యటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొండారెడ్డి పల్లి గ్రామానికి అభివృద్ధి పనుల నేపథ్యంలో 50 కోట్ల రూపాయలు విధులు కేటాయించి రాష్ట్రంలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలనే సదుద్దేశంతో గ్రామానికి రావడం ద్వారా కొండారెడ్డిపల్లి గ్రామంలో ప్రత్యేకత సంచరించుకుంది. గ్రామంలో కోట్ల రూపాయలు వెచ్చించి.. గ్రామంలో ఆలయం నూతన గ్రామపంచాయతీ నూతన పశు వైద్యశాల భవనం తో పాటు రైతు వేదిక, రాష్ట్రంలోనే పైలెట్ ప్రాజెక్టుగా సోలార్ ప్యానల్స్ ను ప్రతి ఇంటిపై అమర్చి సోలార్ ప్రాజెక్టుగా ప్రకటించి గ్రామంగా తీర్చి దిద్దే విధంగా పనులు కొనసాగుతున్నాయి. గ్రామంలో పలు



నిర్మాణం కొరకు ప్రధాన రహదారి మీదుగా విద్యుత్ దీపాలంకరణలకు పలు అభివృద్ధి పనులకు రేవంత్ రెడ్డి ఎమ్మెల్యేలతో కలిసి శంకుస్థాపనలు చేశారు. అనంతరం గ్రామంలోని ఆలయంలో ఎమ్మెల్యేలతో కలిసి ప్రత్యేక పూజలు గావించారు. విరామ సమయంలో కుటుంబ సభ్యులతో గడిపిన తదనంతరం గ్రామ ప్రజలతో కలిసి జమ్మి చెట్టు వద్దకు తమ మనవనితో పాటు కుటుంబ సభ్యులు ఎంపీ ఎమ్మెల్యేలతో కలిసి చేరుకొని దసరా పండుగ నేపథ్యంలో జమ్మి చెట్టు వద్ద శమీ పూజ నిర్వహించి రాష్ట్ర ప్రజలతో పాటు గ్రామ ప్రజలకు విజయదశమి సందర్భంగా ప్రతి ఒక్కరికి విజయాలు చేకూరాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు అంతకుముందు కొండారెడ్డి పల్లి గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనలో భాగంగా గ్రామపంచాయతీ ప్రారంభోత్సవం అనంతరం స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ తో కలిసి గ్రామపంచాయతీ ఆవరణలో మామిడి మొక్కలు నాటారు. విజయదశమి దసరా పండుగ నేపథ్యంలో



అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలతో పాటు. పలు అభివృద్ధి పనులైన నూతన కమిటీ హాల్స్ తో పాటు గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తో పాటు వివిధ పనులకు ఎమ్మెల్యేలతో కలిసి శంకుస్థాపన చేశారు. కొండారెడ్డి గ్రామంలో విజయదశమి సందర్భంగా కొత్త శోభా సంతరించుకుంది. సొంత గ్రామంలో వివిధ అభివృద్ధి పనుల కొరకు సొంత గ్రామంలో గ్రామ వాసే సీఎం హెూదాలో చాపర్ లో వచ్చి ప్రారంభించడం షమీ పూజలో పాల్గొనడం విశేషం. దీంతో కొండారెడ్డిపల్లి గ్రామ వాసులు విజయదశమి వేడుకలు అట్టహాసంగా జరుపుకున్నారు. పర్యటన ముగించుకొని చాపర్ లో తిరుగు ప్రయాణంలో సీఎం రేవంత్ రెడ్డి నగరానికి తరలి వెళ్లారు.

## బైక్ మెకానిక్‌కి రూ. 25 కోట్ల లాటరీ

తిరువోణం బంపర్ లాటరీ 2024లో కర్ణాటకకు చెందిన ఓ మెకానిక్ రూ.25 కోట్లు గెలుచుకున్నాడు. కేరళేతర నివాసి ఈ పెద్ద లాటరీని గెలుచుకోవడం ఇది రుసగా రెండో సంవత్సరం.



గత బుధవారం తిరువనంతపురంలో లాటరీ డ్రా జరిగింది. టికెట్ ధర రూ.500 మాత్రమే. అయితే లాటరీ మొత్తం రూ.25 కోట్లలో పెద్ద మొత్తంలో పన్ను మినహాయించబడుతుంది. ఈ లక్కీ టికెట్ (%+% 43422) సుల్తాన్ బతేరి, వాయనాడ్‌లో విక్రయించబడింది. విజేత ముహమ్మద్ అల్తాఫ్ కొనుగోలు చేశాడు. అతను కర్ణాటకలోని మాండ్య జిల్లా పాండవపురం నివాసి. అల్తాఫ్ ద్విచక్ర వాహన మెకానిక్. బాథోరిలో ఎన్‌జిఆర్ లాటరీని నడుపుతున్న నాగరాజ్ విజయం గురించి అల్తాఫ్‌కు తెలియజేశాడు.రూ. 25 కోట్ల భారీ విజయం అనంతరం అల్తాఫ్ పన్ను మినహాయింపు తర్వాత సుమారు రూ. 13 కోట్లను అందుకుంటారు. అల్తాఫ్ మాట్లాడుతూ.. 'అదంతా దేవుడి దయ. నేను 15 సంవత్సరాలుగా టిక్కెట్లు కొంటున్నాను. ఇప్పుడు నేను చాలా సంతోషంగా ఉన్నాను. మీనంగడిలో నివసించే నా చిన్ననాటి స్నేహితుల్లో ఒకరిని కలవడానికి నేను తరచుగా వయనాడ్ వెళుంటాను. ఆయన్ను కలవడానికి వెళ్లినప్పుడల్లా టిక్కెట్టు కొనేవాడిని." అని తెలిపాడు. అల్తాఫ్ ప్రస్తుతం భార్య, కుమార్తెతో కలిసి పాండవపురంలో అద్దె ఇంట్లో ఉంటున్నాడు. లాటరీ డబ్బుతో సొంత ఇల్లు కట్టుకోవాలని అల్తాఫ్ ప్లాన్ చేస్తున్నాడు. భారతదేశంలో, లాటరీ ద్వారా వచ్చే ఆదాయాన్ని ఆదాయపు పన్ను చట్టం కింద పరిగణిస్తారు. దీనిపై ఆదాయపు పన్ను చెల్లించాల్సి ఉంటుంది. లాటరీ విజయాలపై చెల్లించాల్సిన ఆదాయపు పన్ను రేటు మీ మొత్తం ఆదాయంపై ఆధారపడి ఉంటుంది. అత్యధిక స్లాబ్ రేటు సాధారణంగా లాటరీ ఆదాయానికి వర్తిస్తుంది.

# లక్షల్లో బిట్ కాయిన్ దందా

మొదటిపేజీ తరువాయి..

బయటకు వచ్చారు. యూ బిట్ కాయిన్ వ్యవహారంపై ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టర్ కు కూడా ఫిర్యాదులు అందాయి. దీంతో మొత్తం వివరాలు రాబ ట్టేందు కు ఈడి ఈ దందా పై ప్రత్యేక ఫోకస్ పెట్టింది.

**అంతర్జాతీయ స్థాయి లో దందా**

ఈ బిట్ కాయిన్ క్రిప్టో కరెన్సీ దందా అంతర్జాతీయ స్థాయి లో సాగుతున్నట్లు ఈడి గుర్తిం చింది. దీంతో ఈ కేసుకు సం బంధించిన ఎఫ్ఐఆర్ తో పా టు రిమాండ్ రిపోర్ట్, బ్యాంక్



అకౌంట్, వివరాలు, నిందితుల కు సంబంధించిన వ్యాపార వివ రాలు, వారి ఆర్థిక స్థితిగతుల రిపోర్ట్ లను తమకు పంపాలని ఈడి నుంచి నిర్మల్ ఎస్పికి లేక అందింది. ఈ వివరాలు అన్నీ అందిన తర్వాత ఈడి ఎన్ ఫో ర్స్ మెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపో ర్ట్ (ఈసిఐఆర్) లను రెడీ చేసి, పూర్తి స్థాయిలో దర్యాప్తు చేసి తమకు పంపాలని ఈడి నుంచి ఎస్పికి లేక అందింది. ఈ వివ రాలన్నీ అందిన తర్వాత కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ (ఈసీఐఆ ర్) రెడీ చేసి పూర్తిస్థాయిలో ద ర్యాప్తు చేపట్టనున్నట్లు తెలు స్తోంది. మనీ ల్యాండరింగ్ కేసు గా పరిగణిస్తూ పకడ్బందీగా దర్యాప్తు చేసేందుకు రంగం సిద్ధం చేసినట్లు సమాచారం. కోట్ల రూపాయల వ్యాపారం చేసిన స్టార్ హెూల్డర్లు ఈ డబ్బు ను పక్కదారి పట్టించారన్న స మాచార వివరాలను కూడా సే కరించినట్లు సమాచారం. ఈ డీ రంగంలోకి దిగగానే నిందితు లందరిని అదుపులోకి తీసుకొని వారి ఆస్తులను సైతం జప్తు చేసే అవకాశాలున్నట్లు చెబుతున్నా రు.

**పెద్ద మొత్తంలో పెట్టుబడి పెట్టించిన స్టార్ హెూల్డర్లు**

యూ బిట్కాయిన్ దంధా లో రూ 10 లక్షల నుంచి 12 లక్షల పెట్టుబడి పెట్టించిన వారికి వన్ స్టార్ గుర్తింపు లభిస్తుంది. రూ 25 లక్షలు పెట్టుబడి పెట్టించిన వారికి టు స్టార్, రూ 50 లక్షలు పెట్టించిన వారికి త్రీ స్టార్, రూ 75 లక్షలు పెట్టించిన వారికి ఫోర్త్ స్టార్, రూ కోటి వరకు పె ట్టిస్తే ఫైవ్ స్టార్, రేటింగ్ లను ఇ స్తుంది. ఈ రేటింగ్ ఆధారంగా యాప్ లోని వారి అకౌంట్ లో కమిషన్ రూపంలో పెద్ద మొత్తం జమ అవుతున్నట్లు సమాచా రం. కాగా జిల్లాలో కొందరు ప్ర భుత్వ టీచర్ల తో పాటు అటవీ శాఖ ఉద్యోగులు, పోలీస్ సి బ్బంది, రియల్ ఎస్టేట్ వ్యాపా రం చేసే వారితో పాటు కొందరు వివిధ దిన పత్రిక లో పనిచేస్తు న్న పాత్రికేయులు దాదాపు 50 నుంచి 100 మంది వరకు ఈ స్టార్ రేటింగ్ లు పొందినట్లు తెలుస్తోంది. వీరంతా తమకు న్న పరిచయాలను అడ్డం పెట్టు కొని వేలాది మందిని సభ్యులు గా చేర్పించి వారి నుంచి కమీష న్ తీసుకున్నారని సమాచారం. రూ రెండు లక్షలు పెట్టుబడి పె ట్టించిన వారికి ప్రతి నెల 15,0 00 కమీషన్ గా జమ వుతున్న ట్లు సమాచారం. అయితే ఈ లావా దేవీలన్నీ బ్యాంక్ అకౌంట్ లో కాకుండా యాప్ కు సంబం ధించిన ఎకౌంట్ లో జమ అవు తుందడం అనుమానాలకు తావిస్తోంది. దేశ రాజధాని ఢిల్లీ కేంద్రంగా ఈ నెట్ వర్క్ సాగిస్తు న్నట్లు పలువురు అభిప్రాయ పడుతున్నారు. ఈ దందా సూ త్రధారులు నకిలీ బిట్ కాయిన్ పేరిట ఈ ప్రత్యేక యాప్ ను రూపొందించి దీని ద్వారా మొ త్తం దందా సాగించినట్లు పోలీ సుల విచారణలో వెల్లడైంది. ఈ బిట్ కాయిన్ దందా పెట్టు బడులు పెట్టే వారికి ఈ యాప్ ద్వారానే యూజర్ ఐడి పాస్వర్డ్ కేటా యించి వీటి ద్వారానే పె ట్టుబడులు పెట్టించినట్లు సమా చారం. ఇందులో పలువురు చి రు వ్యాపారులు, కొందరు పాత్రి కేయులు కూడా సభ్యులు గా చే రిపెట్టుబడులు పెట్టి మోస పో యినట్లు తెలుస్తోంది. వీటన్ని టిపై క్లుప్తంగా ఈ డి కి ఫిర్యా దులు అందినట్లు సమాచారం. ఈడి వీటన్నిటిపై పోలీసు రిపో ర్ట్ అందగానే విచారణ చేపట్టి నిందితులను అరెస్టు చేసే అవ కాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. మరిన్ని వివరాలు రాబట్టేందు కు ఈ బిట్ కాయిన్ దందాకు సూత్రధారులుగా వ్యవహరించి న కొందరిని తమ కస్టడిలోకి తీ సుకునే అవకాశాలు ఉన్నట్లు స మాచారం.

## ఎన్కౌంటర్‌పై మావోయిస్ట్ పార్టీ కీలక ప్రకటన

ఛత్తీస్‌గఢ్.. ఎన్కౌంటర్ పోరాటంలో 14 మంది మావోలు మృతి చెందారని.. కాల్పుల్లో గాయపడ్డ మిగతా 17 మందిని భద్రతా బలగాలు పట్టుకుని కాల్చి



చంపాయని మావోయిస్ట్ పార్టీ ఆరోపించింది.

ఇటీవల అబూజ్మడ్‌లో జరిగిన ఎన్కౌంటర్‌పై తాజాగా మావోయిస్ట్ పార్టీ పత్రికా ప్రకటన విడుదల చేసింది. ఎన్కౌంటర్ జరిగిన 9 రోజుల తర్వాత మావోయిస్టు పార్టీ నుంచి ఖండన వచ్చింది. బస్తర్ మాజీ డివిజనల్ కమిటీ మృతి చెందిన మావోయిస్టులకి నివాళు లర్పించినట్లు పేర్కొంది. విప్లవకారులు, ప్రజానీకం తమ నెరవేరని కలలను సాకారం చేసుకునేందుకు దృఢ సంకల్పంతో పని చేయాలని తూర్పు బస్తర్ డివిజనల్ కమిటీ విజ్ఞప్తి చేసింది.ఇదిలా ఉండగా.. ఎన్‌కౌంటర్‌పై పార్టీ పలు ఆరోపణలు చేస్తూ పలు వివరాలు పేర్కొంది. "ఎన్‌కౌంటర్ జరిగిన రోజు ఉదయం 6 గంటలకు అన్ని వైపుల నుంచి భద్రతా బలగాలు చుట్టుముట్టాయి. అప్పుడే అన్నం తింటూ ఉండగా దాడికి పాల్పడ్డారు. ఒకే రోజు ఆరు సార్లు ఎదురు కాల్పులు జరిపారు. ఉదయం 6:30 నుంచి 11 గంటల వరకు కాల్పులు జరిగాయి.

గ్రామం చుట్టూ భద్రతా బలగాలు మోహరించాయి. శిబిరాన్ని ఖాళీ చేసేందుకు ప్రయత్నం చేస్తూనే శత్రువులు ప్రతిఘటిస్తూ వెళుతుండగా మరో వైపు నుంచి అటువైపు అక్కడ కూడా కాల్పులు మొదలయ్యాయి. ధైర్యంగా ఎదురు కాల్పులు ప్రారంభించాం. భద్రతా బలగాల విచక్షణారహితంగా జరిపిన కాల్పుల్లో 8 మంది సహచరులు చనిపోగా 12 మంది సహచరులు గాయపడ్డారు. 15 నిమిషాల ప్రతిఘటన తర్వాత మళ్లీ గాయపడిన సహచరులతో కలిసి వెళ్లాం. నాల్గవసారి మళ్లీ కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో మరో నలుగురు సహచరులు గాయపడ్డారు. అక్కడి నుంచి 30 నిమిషాల దూరం వెళ్లిన తర్వాత శత్రువులు ఎల్ ఫార్మేషన్‌లో కూర్చుని కాల్పులు జరిపారు. ఇక్కడి నుంచి రెండు జట్లు విడిపోయాయి. ఉదయం 11:30 గంటలకు ప్రారంభమైన కాల్పులు రాత్రి 9 గంటల వరకు అడపాదడపా 11 సార్లు కొనసాగాయి. అన్ని కాల్పుల్లో మా సహచరులు 14 మంది మృతి చెందారు. గాయపడిన 17 మంది మావోయిస్టులను పట్టుకుని 5వ తేదీ ఉదయం 8 గంటలకు భద్రతా బలగాలు కాల్చి చంపారు. అమరవీరులందరినీ స్మరించుకుంటూ ప్రతి గ్రామంలో సంస్మరణ సభలు నిర్వహించాం." అని బస్తర్ డివిజనల్ కమిటీ కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్ట్) విడుదల చేసిన పత్రికా ప్రకటనలో పేర్కొంది.

## సర్వీస్ గన్‌తో కాల్చుకుని కానిస్టేబుల్ ఆత్మహత్య..

మహబూబాబాద కలెక్టరెట్ లోని స్ట్రాంగ్ రూం వద్ద విధులు నిర్వహిస్తున్న జీ శ్రీనివాస్ సర్వీస్ గన్‌తో కాల్చుకొని ఆత్మహత్య చేసుకున్నారు. ఆత్మహత్య గల కారణాలు తెలియాల్సి ఉంది. సంఘటనా స్థలానికి చేరుకున్న మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ పరిశీలిస్తున్నారు. వివరాలు ఆరా తీస్తున్నారు. ఎందుకు బలవన్మరణానికి పాల్పడ్డరనే కోణంలో పోలీసులు దర్యాప్తు కొనసాగుతోంది. విధుల్లో ఉన్నప్పుడే ఉండగానే ఈ ఘటన చోటుచేసుకుంది.ఈ విషయం తెలిసిన కుటుంబీకులు కన్నీరుమున్నీరుగా విలపించారు.



Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967